ఆంధ్రసచిత్రవార
పత్రిక

19-2-65





కొత్తపల్లి సవితాదేవి

అనాదిగా జరుగుతున్న అన్యాయం ఇదితే!
అదేమిటా ఆడదంటే మగవాడికి అలుసుతే!
కాలం మారిందన్నారు సంఘం మారిందన్నారు
మారలేదు మారలేదు మగవారి మనసులు - తేమనసులతేని చేతలు



ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన తొలి తెలుగు సాంఘిక చిత్రం
అంతా కొత్తవారతే నటించిన సంచలన చిత్రం
బాబూ మూవీస్ వారు సగర్వంగా సమర్పించు

తేనె మనసులు


దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు నిర్మాత సి.సుందరం రచన ఆత్రేయ సంగీతం మహాదేవన్
స్టూడియో శ్రీ సారథీ ★ శ్రీ ఫిలిమ్స్ విడుదల

TMVKR

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన

సం॥



మాధవీ ప్రొడక్షన్స్
పాండవ వనవాసము
దర్శకత్వం: K. కామేశ్వరరావు B.A., * నిర్మాత: A.S.R. ఆంజనేయులు
Roopkala

ఉత్తరాలు

కథలు

"దీపావళి వచ్చింది—తిమిరావళి విచ్చింది" కథలో రచయితగారు వైరాగ్య మనస్తత్వాలను చాల చక్కగా చిత్రించారు. కథలో చిన్మయానందుని పాత్ర మానవాతీతుల అంతరంగ రీతుల సహజత్వమునకు ఒక చక్కని ఉదాహరణ.

కథాంతంలో మాత్రం రచయిత చిన్న పొరపాటు చేసినట్లు కనబడుతూంది. మాతాజీలు పేలినట్లు వ్రాశారు. ప్రేలుడు రసాయనములతో మాతాజీలు ఇంకను తయారగుటలేదు.

రాజనాల సత్యనారాయణమూర్తి (జలుమూరు)

* * *

"పాతం చెప్పిన పతం" కథ మనిషిత ప్రౌఢయు "సరోజ" పాత్రను అవధులు దాటకుండా లౌక్యంగా రచించిన ద్విభాష్యం వారికి మా ధన్యవాదములు. వారి భవిష్య జీవితంలో దీనిని మించిన లౌక్యంగల కథలను రచించగలరని ఆశిస్తున్నాము.

కేకా శేషు (భీమవరం)

* * *

"పసిమనసులు" కథకాదు.

కఠిన కర్కశ పాషాణాన్ని కూడా ప్రాద్రవింపచేసే ఆర్ద్రతా రాగాలాపనతో కరగించి ఆనంద ప్రవాహం ఏర్పరచగల మధుర భావన.

శ్రీనివాస్ (విశాఖ)

వ్యాసాలు

'మహానగరంలో శారదవి' నన్ను బాగా ఆకర్షించింది.

తన ఆశయం, ఆదర్శాల పేరిట తన తల్లిదండ్రులు, బంధువుల ప్రేమలకు దూరమై నగరంలో ఒంటరి జీవితాన్ని గడుపుతూ, చివరకు తింటానికి తిండిలేక, ఇంటికి వెళ్ళటానికి అభిమానం అడ్డువచ్చినపుడు, తన ఆదర్శాలను పక్కకునెట్టి కేవలం పొట్ట నింపుకోడానికోసం వడువృత్తి నారంభించి, పూర్తిగా పతనమై చివరకు పశ్చాత్తాప పడేవారికి ఈ కథ చక్కటి గుణపాఠం చెప్తుంటదేమో!

రచయిత్రి బోల్డన్ అభినందనీయురాలు.

బులుసు సత్యనారాయణ (శివపురం)

విజయవాడనుంచి ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రకటించిన ఆంధ్ర పత్రిక దిన పత్రిక విజయవాడనుండి ప్రచురితమవుతున్నది అని చదివి చాల సంతోషించినాను. కాని చిన్న సందేహం. వారపత్రిక మామూలుగా మద్రాసునుండి అని నేను, కాదు విజయవాడనుండి అని మా స్నేహితురాలు ఐదు రూపాయల పందెం వేసుకున్నాము. తప్పక మా సందేహం రుస్తారని ఆశిస్తాను.

రమ (గుడ్లవల్లేరు)

మీరే గెలిచారు!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 19—2—'65

క్రోధినామ సం॥ మాఘ మాస బ॥ చవితి

సంపుటము · 57 సంచిక 25

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28 60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20.

విడిప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై.
6 మాసాల చందా 7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1



కేంద్రంనుంచి ఉత్తరాలు హిందీలో వస్తే, మనం మరికొన్ని చెత్తబుట్టలు కొవాల్సిందే!

మనలో మాట

'ఓడిపోయాను' చాలా పెద్ద కథే అయినా ఒక సంచిక లోనే పూర్తిగా వేసేశాము. శ్రీమతి యద్దనపూడి సులోచనా రాణి 'ఐలవ్‌యూ' కథ కూడా లోగడ ఒకే సంచికలో ముగించి వేశాము...

* *

స్థలాభావం వల్ల 'విచిత్ర కథలు' పైవారానికి వాయిదా వెయ్యవలసివచ్చింది...

* * *

ఇటీవల మద్రాసులో జరిగిన 'ఫిలిం ఫెస్టివల్'కి సంబంధించిన రెండు వ్యాసాలు ఈ సంచికలో వేస్తున్నాము వాటిలో ఒకటి 10 చిత్రాల సమీక్ష; రెండవది ఒక విచిత్ర సంఘటన వర్ణన...

* * *

ఈ సంచిక ముగుస్తున్న సమయానికి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ ఘోరహత్యా వార్తలు మాకు అందాయి. ఈ దారుణమయిన సంఘటన వివరాలు కొన్ని పైవారం ప్రచురించటానికి ప్రయత్నిస్తాము...

* * *

'హిందీభాషా వివాదం' గురించి ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులు 'అణ్వాస్త్రాల సమస్య' గురించి పట్టించుకున్నట్లుగా పట్టించుకోవటం లేదనే అనుమానం మాకు కలుగుతోంది! ఇది చాలా ముఖ్యమయిన విషయం కాబట్టి, పాఠకులని ఈ చర్చలో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాము...

విషయానుక్రమణిక

ముఖచిత్రం: సరోజాదేవి (ఫోటో పి. వి. యస్. శర్మ)

మధ్యపేజీలలో: 'సుమంగళి'లో నాగేశ్వరరావు

కథ :

ఓడిపోయాను — 12


సీరియల్ కథలు :

సంపెంగలూ సన్నజాజులూ — 22

అపస్వరం — 40

శీర్షికలు : వ్యాసాలు: సినిమా.

ఉత్తరాలు — 4, ఊవెన్ కార్ట్యూన్—6, మ్యాడ్‌కీర్తిరేఖ — 7, ఫిలిం ఫెస్టివల్ — 9, వనితాలోకం — 20, వారఫలం — 30, వైజ్ఞానికగాధాశతి — 39, పే్ర[illegible] వాగ్[illegible]—45, చిత్రలహరి—49, అవీ ఇవీ [illegible]—55.



లే! ఈ చేతి గుడ్డతో కళ్ళు తుడుచుకో
హిందీయేతర రాష్ట్రాలు
తండ్రి నాది. పాలు ఆయనకా?
పరిశ్రమ
ప్రైవేటు రంగం
పన్నులు
మాసన్ కొత్త చేతి కర్రను సంపాదించాడు
డాంగే
యస్ యస్ పి మైనస్ పి యస్ పి
OOMMEN

న్యూ ఢిల్లీ లేఖ

ఢిల్లీలో కోతుల బెడద!

ఢిల్లీలో రామలీల ఉత్సవాలు జోరుగానే ఉన్నాయి. రక్షణమంత్రి శ్రీ చవన్ వానర సైన్యాధిపతితో రామలీలా మైదానంలో మంతనాలు జరిపారని కొన్ని పత్రికలు ప్రకటించాయి. వాటి ఫలితమేనేమో న్యూఢిల్లీ నగరంలోని కొంత భాగం కోతుల వశమైపోయింది. న్యూఢిల్లీ పరిసరాలలో 1921 తర్వాత కోతులు జనసమ్మర్దంగల ప్రదేశాన్నాక్రమించడం యిదే మొదటిసారి. వాటి బెడద ఎలా ఉందంటే, అవి యిళ్ళల్లోకి జొరబడి అందిన వాటిని ఆరగించటం ప్రారంభించాయి.

దీన్నంతటినీ చూస్తుంటే కీర్తిశేషులైన బాబూ రాజేంద్రప్రసాద్‌గారు కొంత కారణమనిపిస్తుంది. ఆయన రాష్ట్రపతిగా రాకముందు 'విక్టరీహౌస్'లో కోతులను కాల్చిపారేస్తుండేవారు. హిందూ సాంప్రదాయ రక్షకుడైన రాజేంద్రప్రసాద్‌గారు గోవధనే కాకుండా వానర వధని కూడా నిషేధించారు. ప్రస్తుత విపత్కర స్థితికి అదే కారణం. అవి తమ జాతిని వృద్ధిచేసుకొని వూరిమీద పడ్డాయి. ఒకవిధంగా ఆలోచిస్తే 'గ్రోమోర్ ఫుడ్' నినాదం యిదే ననిపిస్తుంది.

* * *

రిపబ్లిక్ దినోత్సవం ఈఏడు చాలా ఆశించని పరిస్థితుల్ని కల్పించింది. బలం ఉపయోగించి కల్లోలాన్ని అణచడం అనేది అలెగ్జాండర్ ఇండియాపై దండెత్తినప్పటినుంచి మొదలైంది. అది మళ్లీ 1962 లో చైనా దురాక్రమణతో తల ఎత్తింది.

ఈ విధంగా ప్రతిసంవత్సరం ప్రజలసొమ్ము ఎందుకిలా దుర్వినియోగ మవుతున్నదో అర్థంకాదు. ఇండియా తనసైనికశక్తిని ప్రదర్శించటానికా? అలా అయితే విమాన బలాలు, నౌకాబలాలూ సగం నిరుపయోగంగానే ఉన్నయి! నౌకాబలానికి సబ్‌మెరీన్లసలు లేనే లేవు కదా!

ఈ సంవత్సరం ప్రత్యేక తేమిటంటే 'పెరేడ్' కొంత హిందూ సాంప్రదాయంలో జరిగింది. ధోవతులు కట్టుకున్న వారి పెరేడ్ ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తున్నట్లే కాక ఫాసిస్ట్రడస్ ప్రదర్శన ని గుర్తుకు తెచ్చింది.

హిందీ కావాలంటున్న వారూ, జనసంఘంవారు అంతా మళ్లీ వేద సాంప్రదాయాల్ని పాటించా లంటున్నారు. పాశ్చాత్య సంస్కృతిని యింగ్లీషు భాషతో బాటే పారద్రోలాలని వీరి ప్రయత్నం. అప్పుడు జండాలు, జండా వందనాలు, తుపాకి వందనాలు, అయిదు నిమిషాల నిశ్శబ్దం వీటికి తావులే దిక్కడ. చివరికి కుర్చీలూ, బల్లలూ తీసేసి వాటి స్థానే పెద్ద దిండ్లను వేసుకొని లోక్‌సభలో సభ్యులందరూ నేలపై కూర్చోవాలట. విదేశ రాజ్యాంగ విధానాలున్న ఈ రాజ్యాంగాన్నే మార్చి పూర్వం మున్సిపాలిటీలు రాకముందు భారతదేశంలో ఉన్న పరిపాలన పంచాయితీ విధానం ద్వారా సాధించాలని వీరి ఆశయం.

అధికారభాష హిందీ పరిస్థితి చూద్దామంటే యిదివర కెప్పుడూ, ఎక్కడా జరగని పరిస్థితులు సంభవించాయి. జనవరి 26 నుంచి అధికారభాష హిందీ అని ఆ నెల మొదటివారంలోనే కేంద్ర ప్రభుత్వ కార్యాలయా లన్నింటికీ తాఖీదులను పంపారు. అయితే హిందీ వచ్చిన ఉద్యోగులూ, హిందీ టైప్‌రైటర్లూ ఏ విభాగంలోనూ లేవు. గజెట్‌లో కొంతభాగం హిందీలో ముద్రించారు.

భాషాసమస్యకు అంతమెప్పుడు?

తమిళనాడు హిందీని గట్టిగా ప్రతిఘటించింది. ఈ కల్లోలం హిందీవాదు లందర్నీ కలత పరిచిందనే చెప్పాలి. ఇప్పుడు వాళ్ల కోపమంతా శ్రీ రాజగోపాలాచారి మీదనే ఉంది. కాని ఢిల్లీలో ప్రచురింపబడ్డ లేఖలూ స్టేట్‌మెంట్లూ చూస్తే ఆయనకి హిందీకి ఉన్న సంబంధం ఎటువంటిదో తెలుస్తుంది. శ్రీ కామరాజ్, శ్రీ అతుల్యఘోష్, మద్రాస్, మైసూరు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రులు హిందీని వ్యతిరేకించినప్పుడిది పరాకాష్ఠ నందుకుంది. దక్షిణాదివారికి కావల్సింది బలవంతంగా హిందీని వాళ్లపై రుద్దమనే వాగ్దానాలు కాదు. రాజ్యాంగాన్ని మారిస్తేగానీ వాళ్లకి శాంతి లభించదు.

ఎన్నో దేశాల్లో భాషకి సంబంధించిన ప్రశ్న వందల సంవత్సరాల నుంచి అవిచ్ఛిన్నంగా [illegible] ఉంది. చైనా, రష్యా, ఆఫ్రికాలోని కొన్ని స్వతంత్ర దేశాలు యింగ్లీషుని ఆశక్తికరంగా వాళ్ల దేశాల్లో నేర్చుకుంటున్నారు.

ముఖ్యంగా నలుగురూ అనుకునే దేమిటంటే హిందీ ప్రాంతాల్లోని నాయకులు వాళ్ల పిల్లల్ని ఇంగ్లీషు స్కూళ్ళలో, అందులోనూ అసలు హిందీ బోధించని వాటిలో చదివించడం. విమర్శ దృష్ట్యా కాకపోయినా మాటవరస కనుకుందాం. మన మాజీ ప్రధాని నెహ్రూగారి మనుమడు కేంబ్రిడ్జ్‌లో చదువుతున్నాడు. మాజీ రాష్ట్రపతిగారి పిల్లలు న్యూఢిల్లీలోని క్రిస్టియన్ ఇంగ్లీషు స్కూల్లో చదువుతున్నారు. సెయింట్ కొలంబియా స్కూలు వదిలేవేళకు చూస్తే తమ పిల్లల్నింటికి తీసుకు వెళ్ళానికొచ్చిన మంత్రుల కార్లు ఎన్నో కనిపిస్తాయి.

హిందీ స్కూళ్ళకి బలవంతంగా తమ పిల్లల్ని పంపేదెవరంటే-అధికారం చేతులోలేని వాళ్లు, ఇంగ్లీషు చదువులు తమ పిల్లలకి చెప్పించగల శక్తిలేని వాళ్ళూ. మంత్రివర్యులకీ, స్థితిమంతులకీ ఇంగ్లీషు చదువు ఆవశ్యకత బాగా తెలుసనిపిస్తుంది. ఈ

శ్రీ కామరాజ్ స్థానం ఏమిటి?

అవసరాన్ని బోయినేడు దుభాషిని వెంటతీసుకొని యునైటెడ్ స్టేట్స్ వెళ్లిన రాంమనోహర్ లోహియా బాగా గుర్తించారు.

ఆర్థిక దృష్ట్యా చూసినా హిందీ వచ్చినవాళ్లకి ఉద్యోగాలకి కరువులేదు. ఆ అవకాశాలు ఎండమావులేననిపిస్తున్నయ్ దక్షిణాత్యులకి. 'హిందీ నేర్చుకో లేదా బయటికి నడు' అన్న నినాదం వినిపిస్తున్న దిక్కడ.

ఢిల్లీ దినపత్రికలో ఉత్తరం ఒకటి ప్రచురింపబడింది. మద్రాసులో తొంభైతొమ్మిది శాతం విద్యార్థులు ఒక శాతం రౌడీలనుంచి రక్షణ కోరుతున్నారట. అది యిక్కడి కెందుకు పంపారో అర్థం కాలేదు. సరాసరి మద్రాస్ ముఖ్యమంత్రికే విన్నవించుకోవచ్చుగదా!

దేశ విభజన తర్వాత కూడా ఈ హిందీ ప్రాంతాల వారి కోరికల్ని నేషనల్ ముసల్మాన్లు సాగనీలేదు. కానీ వాళ్లు తమ పని మాత్రం మానలేదు. ప్రజని సమర్థిస్తున్నట్లు నటిస్తున్నారు, కానీ శ్రీ కామరాజ్ వాళ్ల ఆశల్ని త్రుంచివేశారు. పరిస్థితి ఎలా గుందో ఆయనకి తెలుసు. దేశ ఐక్యత, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండూ ప్రమాదమైన స్థితిలో ఉన్నాయి. శ్రీ కామరాజ్ దేశ ఐక్యతను కాపాడే నిమిత్తం మళ్లీ క్రిందకి దిగి వెళ్తారని ఆశించవచ్చు.

—శ్రీకృష్ణ ★




పంజాబ్ మాజీ ముఖ్య మంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ యీ నెల 6వ తేదీన హత్యకు గురి అయ్యారు.

యువకులు ఫిలిప్స్‌ను అభిలషిస్తారు

యువకులు ఫిలిప్స్‌ను అభిలషిస్తారు....చురుకైన ఆటగాళ్లు. విద్యార్థులు....చాలమంది స్నేహితులుగల విలాసవంతులు ....మంచి భవిష్యత్తును ఆశించే యశస్కాములు. ఒక్క మాటలో చెప్పాలంటే మీవంటి యువకులు....

ఫిలిప్స్ ఎందుకు? వాళ్ళే అంటారు మీతో. ఫిలిప్స్ దిట్టంగా వుంటుంది. (ఇది అసలైన టెంపర్ ఉక్కుతో తయారైంది). ఎంత వేడతొక్కినా తట్టుకోడానికి వీలుగా ఉంటుంది - ఇంకా ఫిలిప్స్ అందంగా ఉంటుంది. దీని స్నిగ్ధత. గంభీరత సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. విశిష్టకరమైన బైక్. మొత్తంమీద నేటి చురుకైన యువకులకు ప్రత్యేకంగా విధానింపబడినది.



మీరు **ఫిలిప్స్**ను అభిలషిస్తారు

టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53

(ప్రొప్రైటర్స్: ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఆఫ్ ఇండియా లి॥ మద్రాసు)

JWT/TIC/PH/2963A

విలేఖరులకు గుణపాఠం నేర్పిన ఫిలిం ఫెస్టివల్ !

ఫిలిం ఫెస్టివల్ సంరంభం సద్దు మణిగింది. ఢిల్లీలో ఆరంభమయి మద్రాసు, బొంబాయిల మీదుగా ప్రయాణమయిన యీ ఉత్సవాలు కిలకత్తాలో మంగళగీతం పాడాయి.

కొద్దో, గొప్పో విదేశీ ప్రాతినిధ్యంతో, చాలీ చాలని స్వదేశీ సహకారంతో, అవివేకపు ఏర్పాట్లతో యీ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు భారతదేశంలోని నాలుగు ప్రధాన కేంద్రాలలో జరిగాయి.

రోజులు గడిచేకొద్దీ, యీ ఉత్సవాలు ఎంతో హాస్యాస్పదంగా జరిగాయో అన్న అంశం మీద వివరాలిప్పుడే అందుతున్నాయి.

ఏమాట కామాటే చెప్పాలి ! ఏర్పాట్లు, నాలుగు కేంద్రాలలో సమానమైన అధ్వాన్నపు స్థితిలో ఉన్నాయట ! పక్షపాతం ఏమాత్రం లేదు. ఒకరు బాగా చేశారు. మరొకరు బాగా చేయలేదు అన్న తేడా రాకుండా అందరూ అదే రకపు అవివేకపు పద్ధతులను అవలంభించారు.

ఢిల్లీతో ప్రారంభిస్తే, అక్కడ ఉత్సవం జరిగిన వారం రోజులూ 'బ్లాక్‌మార్కెటీర్లు' స్వైర విహారం చేశారు. టిక్కెట్లు అన్నీ 'బ్లాక్' లో అమ్ముడయాయట.

విదేశాల నుంచి వచ్చిన పెద్దలకు ఇండియా చిత్రాలను చూసే అవకాశమే రానంత దుస్థితిలో అక్కడి ఏర్పాట్లు జరిగాయి. మనవారు కూడా విదేశీ చిత్రాలతోబాటు, మన దేశంలో తయారయిన రెండు, మూడు చిత్రాల కోసం ఎగబడటంతో పరిస్థితి తలక్రిందు లయింది.

వచ్చిన విదేశీ అతిథులకు దండలైనా వెయ్యాలని ఢిల్లీ సభకు తెలియకపోవటం విచిత్రం.

మద్రాసులో కొందరు విదేశీ అతిథులను ఒక్కొక్క గదిలో ఇద్దరేసి, ముగ్గురేసి లెక్కన ఉంచారట. ఢిల్లీలో జరిగిన పెద్ద సభకు లండన్ 'టైమ్స్' విలేఖరికి ఆహ్వానం లేదుట. పైగా ఆయన లండన్ నుంచి ప్రత్యేకంగా ఈ 'ఫెస్టివల్' కోసం వచ్చారట. మరో విలేఖరి ఆయనతో మాట్లాడుతూ "ఆహ్వానం లేకపోతే ఏం వ్రాస్తారు?" అని అడిగితే, ఆయన "ఇండియా ఇచ్చిన ఆతిథ్యం గురించి పెద్ద వ్యాసం వ్రాస్తా" నన్నారట. ఇదీ వరస !

ఇలాంటివే ఎన్నో లోపాలు జరిగాయి. మద్రాసులో కూడా పత్రికా విలేఖరులు కొందరు ఒక ప్రభుత్వ అధికారితో ఘర్షణ పడ్డారు. ఏడు రోజులపాటు ఏడు సినిమాలు చూడండని 'కోరుతూ' కేంద్రప్రభుత్వ సమాచారశాఖ, విలేఖరులకు ప్యాసులను ఇచ్చింది. ఫిలిం ఫెస్టివల్ సినిమాలను స్థానికంగా ఉన్న థియేటర్లు కొన్నిట్లో ప్రదర్శించారు. ఒక థియేటరుకు కొందరు వెళ్ళగానే, అక్కడి యజమాని ఖాళీ లేదన్నాడు. అంటే, ప్రభుత్వం యిచ్చిన 'ప్యాస్' ను గౌరవించదలచ లేదన్నాడు. ఇంతలో సమాచారశాఖ కార్యాలయంలో ఎవరి సమక్షంలో నైతే విలేఖరులకు ప్యాసులను ఇచ్చారో ఆ అధికారి బంధుమిత్ర (?) పరివారంతో రాగా, ఆయన్ను సాదరంగా పైకి తీసికెళ్ళటం జరిగింది.

'ఏం మహానుభావా?' ఏమిటిది అని ఆ అధికారిని కొందరు విలేఖరులు అడగ్గా "ఈ చిత్రాలను సమీక్షించవలసిన అవసరం. మీకేమున్నది ఏదో గౌరవం కోసం ప్యాసులు ఇచ్చాం" అన్నారు.

"ఆ అవసరం వుందో, లేదో మీరెవరు మాకు చెప్పటానికి ? అందంతా ఎడిటర్ల బాధ్యత" అన్న ఒక విలేఖరి ప్రశ్నకు 'లైట్ వాకౌట్ యు లైక్' అంటూ ఆ అధికారి పైకి వెళ్ళిపోయాడు. ఇలా జరుగుతూంటాయి, ప్రభుత్వం రంగంలో వ్యవహారాలు!

దేశమంతా ఇలాంటి వాతావరణమే అలుముకొని ఉన్నది కాబోలు, మొత్తం మీద చరిత్ర సృష్టించవలసిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం మనవాళ్ల ప్రతిష్ఠకు కళంకాన్ని, తెచ్చి పెటుతూ, మనవాళ్ల అసమర్థతను చక్కగా నిరూపించాయి.

(మన విలేఖరి) ★



సింహళ చిత్రం 'గాంపెరలియా'లో నాయిక నందా.

పదుగురు మెచ్చిన పది చిత్రాల సమీక్ష

నిరంజన్ సైకతే (ఇండియా)

తపన్‌సిన్హా దర్శకత్వాన తయారయి ఇండియా తరఫున పోటీలో పాల్గొన్న భారతీయ చిత్రం. ఇది పశ్చిమ బెంగాల్‌కు చెందినది.

ఒకానొక సృజనాత్మకమైన రచయిత ఈ కథలో ముఖ్యుడు. లోకమంతా తిరగటం, పలువురు లోకులను చూచి, పరిశీలించటం అతని నిత్య కార్యక్రమం. ఒకటికి నాలుగు ప్రదేశాలు తిరుగుతూ, జీవితం మీద అతను రకరకాల పరిశోధనలు సాగిస్తూ ఉంటాడు. నలుగురు వితంతువులు అతనికి కన్పిస్తారు. ఈ నలుగురి జీవితం శాశ్వతంగా దుఃఖమయం అయేందుకు నిర్దేశింపబడినప్పటికీ, వీరు ఆనందాన్ని అనుభవిస్తూ ఉంటారు. రేణు అనే మరో కన్య, జీవితాన్ని అనుభవించవలసిన స్త్రీ, అష్ట కష్టాలమధ్య నలిగిపోతూ ఉంటుంది. అదే వీరి వ్యత్యాసం. రేణు అంతకు పూర్వం ఒకరిని ప్రేమించి ఉంటుంది. రచయిత ఎలాగో ఆమెకు ధైర్యం చెపుతూఉండగా పూర్వ ప్రేమికుడు రావటం, రేణు రచయితను వదిలి వెళ్ళటం కాకతాళీయంగా జరిగిపోతాయి.

మానవ మనస్తత్వాలను, విభిన్న పరిస్థితులను విశదపరచటమే ఈ చిత్రంయొక్క ఉద్దేశ్యం. జీవిత సత్యాలు ఏమిటో ఇందులో ప్రతి అడుగడుగునా కానవస్తాయి. సన్నివేశాల చిత్రీకరణ కూడా రమ్యంగా ఉంది.

గమనార్హమైన మరో అంశం. ఈ చిత్రంలో వితంతువుల పాత్రలు పోషించిన నలుగురు బెంగాలీ స్త్రీలకు ఫిలిం ఫెస్టివల్ బహుమతులు వచ్చాయి.

కాంకరర్స్ ఆఫ్ ది గోల్డెన్ సిటీ (టర్కీ)

టర్కీలో ఆధునిక జీవనాన్ని విశదీకరించే ఆకర్షణీయమైన చిత్రం ఇది : సినిమా పేరు చూడగానే ఇదేదో యుద్ధాలకు, దండయాత్రలకు సంబంధించినదని అనిపించినా, చిత్రం చూచాక అలాంటి లక్షణాలేవీ లేవని ఘంటాపథంగా చెప్పవచ్చును. అధికారాలను కైవసం చేసుకోవాలనే ఆశతో ధనిక నగరమైన ఇస్తాన్‌బుల్‌కు వచ్చినవారిని గురించిన కథ. మరో రకంగా ఆలోచిస్తే, ఈ చిత్రం ద్వారా 'వలస' సమస్యలు చర్చకు వచ్చాయి.

నగరానికి ఎంతో ఆశతో వచ్చిన ఒక కుటుంబంలోని ముగ్గురు కుమారులు మూడు విభిన్న స్వరూపాలు, వేరువేరైన కార్యకలాపాలను యీ చిత్రం చర్చించి, చివరకు చక్కని ముగింపు, వివరణాత్మకమైన సందేశంతో అంతమవుతుంది.

ఇది 'టర్కీ' దేశపు నిర్మాణం.

దిషాడో అండ్ దిసీ (అమెరికా)

బ్రెజిల్ మార్గాన యీ చిత్రం అవతరించింది. అసలు దీని స్థానంలో "అయిలెండ్ ఆఫ్ ది బ్లూ డాల్ఫిన్స్" రాగలదని అందరూ ఆశించారు. కాని దీనికి సాయి చాలనందున యీ కొత్త చిత్రాన్ని పోటీకి ఎన్నిక చేశారు.

అంతా బ్రెజిల్ వాతావరణమే యీ చిత్రంలో కనిపిస్తుంది. ఎక్కడో మారుమూలన ఉన్న చేపల దీవి తీరాన చిత్రీకరించబడిన రంగుల దృశ్యాలెన్నో చూడ ముచ్చటగా, కనుల పండువుగా ఉన్నాయి. నేపథ్య సంగీతం ఒక ప్రత్యేకత.

అందమైన వో అబ్బాయి, వో సముద్ర సుందరిని పెళ్లి చేసుకోవటం, ఇద్దరూ కొంతకాలం సుఖంగా జీవయాత్ర చేయటం, ఇంతలోనే ఐహికమైన కొన్ని కారణాలతో శాశ్వతమైన ఎడబాటు కలగటమే యీ కథ సారాంశం. ఆస్కార్‌వైల్డ్ రచన దీనికి మూలాధారం. ముగింపు కొంత అసందర్భంగానే ఉన్నది.

'బంగారు నెమలి' పొందిన

సైక్లోన్ (క్యూబా)

ఇది సంక్షిప్త చిత్రం. క్యూబా దేశం నుంచి వచ్చిన యీ చిత్రం డాక్యుమెంటరీలలో ఉత్తమ బహుమతి పొందింది. రాష్ట్రపతి 'బంగారు నెమలి' దీనికే లభించింది. ('గంపరాలియా' కు ఫీచర్ చిత్రాలలో ఉత్తమ బహుమతి లభించింది.)

నిజమైన తుఫాను (సైక్లోన్)ను ఈ చిత్రంలో ప్రవేశపెట్టారు. ఉధృతంగా ఉండి, పరవళ్ళు త్రొక్కుతున్న తుఫానును చిత్రీకరించటం ధైర్య సాహసాలతో కూడిన పని.

'వాస్తవికతను' కూడగట్టుకొంటూ, తుఫానుకు బలి అయిపోయిన మనుష్యుల శవాలను, మరి కొన్ని జుగుప్సాకరమైన దృశ్యాలను ఇందులో చూపారు.

ఇంతటి ఉప్పెనకు బలి అయిపోయిన వారిపట్ల ప్రభుత్వం చూపే సానుభూతి, వైద్య సహాయం, విమానంద్వారా ఆహార సరఫరా తదితర దృశ్యాలను కూడా ఇందులో చూపారు.

సంగీతం కూడా సమయోచితంగా ఉంది. కథ కంటె ఇందులో సన్నివేశాలే ప్రధానమైనవి. మొత్తానికి చిత్రం చిన్నదే అయినా, చూపెట్టిన భయంకర దృశ్యాలు, తదితర సంఘటనలు, మాత్రం సామాన్యుల్ని కదిలించివేస్తాయి.

డోంట్ క్రై పీటర్ (యుగోస్లావియా)

యుద్ధ సన్నివేశాలను ప్రధానంగా చిత్రించిన చిత్రం ఇది.


భయంకరంగా ఉండే యుద్ధాలను, పోరాటాలను రమ్యంగాను, సహజంగా ఒకవైపు చిత్రిస్తూ మరొకవైపు సునిశితమైన హాస్యాన్ని తగు పాళ్లలో ప్రవేశపెట్టటమే యీ చిత్రంలోని గొప్పతనం.

రంగులు లేకపోయినా ఫోటోగ్రఫీ రమ్యంగా ఉంది. ఎన్నో వ్యయప్రయాసలకు వోర్చి యీ చిత్రాన్ని నిర్మించిఉంటారనటంలో సందేహం లేదు. సాంకేతిక విలువలు బావున్నాయి. కథ మామూలు కథే.

'కుడ్ ఐ బట్ లివ్' (జపాన్)

భయంకరమైన పోలియో వ్యాధిని నిర్మూలించే

55 వ పేజీ చూడండి



కార్టూనిస్టు సత్యమూర్తికి (చదువుల రావు), చి. సౌ. జోగేశ్వరితో కాకినాడలో ఇటీవలనే వైభవంగా వివాహం జరిగింది.

విడి పోయాను!

యద్దనపూడి
సులోచనారాణి



శీతాకాలం సాయంత్రం అందంగా ఆహ్లాదంగా వుంది. నీలాకాశంలో తెల్లటిమబ్బులు దూది పింజల్లా తేలిపోతున్నాయి. యెండలో చురుకుదనం లేదు. మిలమిలా మెరుస్తున్న నీరెండలో చెట్లు, మనుష్యులు, బస్సులు, ఒకటేమిటి ప్రపంచం యావత్తూ అదోరకమైన వెలుగుతో తళతళలాడింది. అలా తళతళలాడుతున్నట్టున్న బంగారపు యెండలో సికింద్రాబాద్ స్టేషన్ ఆకాశంలోకి లేచి నిలబడ్డట్టుగా వున్నతంగా, హుందాగావుంది. ఎత్తుగా విశాలంగా నిలబడివున్న ఆభవనంలో పై అంతస్తు కిటికీ దగ్గర ఒకతను నిలబడివున్నాడు. అతని వయసులో కన్పిస్తున్న యవ్వనంతోపాటు, శరీరంలో పరిపూర్ణమైన ఆరోగ్యంగూడా నిండుగా తొణికిసలాడింది. దాదాపు ఆరడుగులపొడుగుతో, చామనచాయరంగులో, సమున్నతంగా వున్న శరీరాకృతితో అతను నిలబడే తీరులోనే ఒక ప్రత్యేకత వుంది. ప్రక్కపాపిడి తీసుకుని సిటగా పైకి దువ్వుకున్నజుట్టు, ఆ దువ్వుకోవటంలో కన్పిస్తున్న కొత్త పద్ధతి చూపరులందరి దృష్టిని తనవైపు లాక్కుంటోంది. అతను వేసుకున్న తెల్లటి మల్లెపువ్వులాటి బట్టలు మొహంలో కన్పిస్తున్న నిష్కల్మషమైన హృదయానికి ప్రతిబింబంలా వున్నాయి. మొహం ఆకృతిని ముఖ్యంగా కొద్దిగా మోటుగావున్న ఆ పెదవులని చూస్తూంటే మనిషి తనకు కలిగిన అభిప్రాయాన్ని ఓ పట్టాన మార్చుకోడన్నట్లుంది. ఒకసారి యే వ్యక్తిపైనా దృష్టిని సారిస్తేచాలు దానిసంగతి ఆసాంతం ఆకళింపు చేసుకోగలవు అనేట్టున్న కళ్ళు క్రింద స్టేషన్లో వచ్చేపోయే బస్సులనీ, హడావుడిగా తిరుగుతున్న మనుష్యుల మధ్య యెవరికోసమో ఆత్రంగా వెతుక్కుంటున్నాయి. బస్సులు వస్తూ వున్నాయి. జనం ఎక్కుతున్నారు. దిగుతున్నారు. అతను ఆశించినవ్యక్తి మాటుకు వచ్చిన జాడ కన్పించటంలేదు. అప్పటికి ఐదోసారి టైమ్‌చూసుకున్న అతను ఒకసారి కళ్లెత్తి పైన అనంతంగా కన్పిస్తున్న నీలాకాశంవైపు చూసాడు. తెల్లటి మబ్బులు గుంపులు గుంపులుగా కదిలిపోతున్నాయి. క్షణంసేపు వాటిని పరీక్షగా చూసి నిట్టూర్పు విడిచిన అతను మళ్లీ అంతలోనే కళ్ళు క్రిందికి వాల్చాడు. సిటీనుంచి నంబర్ 7 డబుల్ డెక్కర్ మహా కాయాన్ని ఊపుకుంటూ లోపలికివస్తోంది. ఆశ, నిరాశ మిశ్రితమైన దృక్కులతో దానివైపు పరీక్షగాచూసాడు. యెదురు చూస్తున్న వ్యక్తి చూచాయగా కన్పించినట్లయింది. హఠాత్తుగా అతని కళ్ళు మరింత తీక్షణత్వం తెచ్చిపెట్టుకుని చురుగ్గాచూసాయి. మరుక్షణంలో వాటిల్లో అపూర్వమైనకాంతి వచ్చింది.

ఆకాంతికి కారణం—

క్రిందలోపలికివచ్చి అప్పుడేఆగినడబుల్‌డెక్కర్‌లో నుంచి మెల్లగా దిగుతున్న రకరకాల మనుష్యుల మధ్య, వాళ్లని తోసుకుంటూ ఓఅమ్మాయి దిగింది. ఆ అమ్మాయిని చూస్తుంటే వయసు 20,23 మధ్య వున్నట్టుంది. శరీరం సన్నగా తీగలావుంది. వయసు పెట్టిన మెరుపుతో మిసమిసలాడుతున్న శరీరకాంతిని పైనుంచి పడుతున్న నీరెండ మరింత కాంతివంతంగా చేసిచూపుతోంది. మొహంని [illegible] జుట్టు వదులుగా వేసుకున్న పొడుగాటి జడలో ఒకటి రెండు ముంగురులు గాలికి చెదిరి నుదుటి మీదపడి నాట్యం చేస్తున్నాయి. వాటిని విసుగ్గా ఎడంచేత్తో పైకి తోసుకుంటోంది. అందంగా కన్పిస్తున్న ఆ కోలమొహంలో కొన తేలిన ముక్కు పట్టుదలని చూపిస్తుంటే గులాబి రేకుల్లా మున్నితంగావున్న పెదవులు నవ్వటానికి సిద్ధంగా ఉన్నట్టున్నాయి. ఒకసారి ఎవరైనాసరే ఆ నల్లటి సోగ కళ్లలోకి చూస్తే చాలు. జీవితాంతం వాటిని మర్చిపోదామన్నా మర్చిపోలేరు. ఆ కళ్లలో సౌందర్యం అలాటిది.

బస్సు దిగిన ఆ అమ్మాయి ఎటూ చూడకుండా తలవంచుకుని సరాసరి భవనంవైపు నడిచింది. చకచకా మెట్లెక్కింది. గబగబా అంతస్థులుదాటి పైన అతను నిలబడివున్న గదిలోకి వచ్చింది.

"సుజా" కళ్లనిండా ఆప్యాయత నింపుకుని రెండు చేతులు ఆత్రంగా జాచా డతను.

"రాజా" ఒక్కసారి గట్టిగా వూపిరి పీల్చుకుని చుట్టూ ఎవరైనా ఉన్నారేమోనని కళ్లతో వెతికింది. అదృష్టవశాత్తు ఆ చుట్టు ప్రక్కల కను చూపు మేరలో లేరు.

"సుజాత హఠాత్తుగా ఆగి ఒకడుగు వెనక్కువేసి "మొదట ఇది చెప్పు" అంది.

"యేది?"

"నువ్వు మామయ్యతో పోట్లాడి వుద్యోగం వదిలేసి యింట్లోంచి వెళ్లిపోయిన మాటనిజమేనా?"

అతని చేతులు క్రిందకు వాలిపోయినాయి.

"నీకెలా తెలిసింది?" అన్నాడు.

"ప్రపంచంలో వున్న ఘోరమైన విషయాల్లో యిదొకటి. అయినవాళ్ల విషయాలు ఆప్తులకు ఆలస్యంగా తెలుస్తాయి. నువ్వు చెప్పకపోతే తెలియదనేకదూ నీవుద్దేశ్యం? విన్నవుదయం నాన్న పిలిచిచెప్పారు. నిజంచెప్పు. అవునా? కాదా?"

"నిజమే సుజాతా!"

"యెందుకు మానెయ్యాల్సి వచ్చింది?"

"ఒకవిధంగా చూస్తే కారణం చాలా చిన్నది"

"యెంత చిన్నదైనా అదసలు నిప్పురవ్వ అయితేనేగా అంటుకునేది?"

"విషయంయేమిటో చెప్తే నేను నిర్ణయించుకోగలను."

రాజా కోపంగా భుజాలెగరేసాడు. "లేవు ఆస్ట్రేలియా నుంచి యిండియాకి రాబోతున్న క్రికెట్ జట్టుతో టెస్ట్‌మాచెస్ ఆడటానికి నేను ఇండియన్ టీమ్‌కి కెప్టెన్‌గా సెలెక్ట్ అయాను. అదిమామయ్యకి ఇష్టంలేదు."

"యిదిపాతపాటేగా! ఆయన వద్దంటం. నువ్వు వెళ్లటం. యిదివరకు జోనమాచెస్ కోసం యెన్ని సార్లు యిలా జరగలేదు?"

"ఈ సారి వేరు సుజాతా! నేను మొట్టమొదటి సారిగా దేశానికి ప్రతినిధిగా నిల్చి ఆడబోతున్న మాచ్. కెప్టెన్‌గా సెలెక్ట్ అవటం అంటే మాటలుగాదు."

"సరే! అందుకని— ?"

"అది మామయ్యకిష్టంలేదు. నేను మానేసి ప్రాక్టీస్ కోసం బోలెడంత టైమ్ వృథా చేస్తానని అనవసరంగా కంపెనీకి నష్టం అని ఆయన వుద్దేశ్యం. అక్కడికీ ఓపిగ్గా యెంత నచ్చచెప్పాలని చూశాను [illegible] వింటేగా! వద్దు. వద్దు. ఒకటే మాట—"

"వద్దనటంలో ఆయన తప్పేముంది?— [illegible] కంపెనీకి లాభాలు వస్తే [illegible]?—"

"అయితే? అందుకని—మాచే వదులు కోవాలా? కంపెనీ యెప్పుడూ వుంటుంది. డబ్బెప్పుడైనా సంపాయించుకోవచ్చు. కాని జీవితంలో నాకిలాటి అవకాశం మళ్లీ వస్తుందా? అయినా మనిషికి డబ్బేనా ప్రధానం? యింకేమీ అవసరం లేదూ? యింత వయసు వచ్చింతర్వాత నాకేదికావాలో నేను నిర్ణయించుకోలేనా! అయనిష్టం వచ్చినట్టు ఆడటానికి నేనేం బొమ్మనా?—"

"చిన్నప్పుడే తల్లితండ్రి పోతే కంటి రెప్పలా సాకిపెంచి పెద్దచేసిన ఆయనకి ఆమాత్రం అధికారం లేదనా నీవుద్దేశ్యం?"

"ఉంది. కాదనను.కాని ఆ అధికారం నావ్యక్తిత్వాన్ని చంపేస్తానంటే యెలా? అక్కడికీ యీ వొక్కసారి యెలాగైనా ఒప్పుకోమని బతిమాలాడాను. అసలు ఆయన్ని అడక్కుండా ఒప్పేసుకోవటం నా నేరంట"

"లేడీ టైపిస్ట్ సంగతి యేమిటిమరి?" సూటిగ అతని కళ్లలో చూస్తూ అడిగింది సుజాత.

"అదా!" రాజా మొహం ఎర్రబడింది. "అది— అది—నువ్వు అపార్థం చేసుకోకు సుజాతా ఆ అమ్మాయికి ఇంట్లో చాలా ఇబ్బందిగా ఉందంటే, తండ్రికి పక్షవాతం వచ్చింది. మందులకే దానికి చాలా అవుతోంది అంటే నేను ప్రతినెలా నా జీతంలో నుంచి ఓ యాభై రూపాయలు ఆ అమ్మాయికి ఇస్తూ వచ్చాను. అది మామయ్యకి తెలిసి కోప్పడ్డాడు. ఆ అమ్మాయిని పిలిచి తిట్టి అసలు ఉద్యోగంలోనుంచే తీసేసాడు."

"అందుకని నువ్వు వెంటనే మీ క్రికెట్ బోర్డు ఛైర్మన్ దగ్గర స్టెనోగా ఇప్పించావు. అంతేనా?"

అతని మొహం ఈసారి మరింత ఎర్రబడింది.

"సుజా" అన్నాడు.


"ఆ అమ్మాయిమీద నీ కింత ఆపేక్ష ఎందుకు కలిగిందో నేను తెలుసుకోవచ్చా?"

"సుజా భగవంతుడి సాక్షిగా నిజం చెప్తున్నాను. ఆమె పరిస్థితులు చూసి జాలి తప్ప నాకింకే భావమూలేదు. మగాడు ఆడదానికి సాయం చేస్తే అపురూపమని పిచ్చి అనేక వికృతార్థాలు తీసే దేశంలో మనం ఉన్నమాట నిజమే. కాని"

"మనసులో మరే ఉద్దేశ్యం లేకుండా అయాచితంగా ఆడదానికి మగవాడు ఈ దేశంలో సాయం చెయ్యడు అన్న సంగతి నాకు తెలుసు. ఆ మాట నువ్వు నన్ను మభ్యపరచగలవా?—"

"నామీద నీకు నమ్మకం లేకపోతే అది కేవలం నా దౌర్భాగ్యం అనుకుంటాను. నిజంగా చెప్పు నామీద నమ్మకంలేదూ నీకు?" అన్నా డతను తీవ్రంగా.

అతని కళ్లలో కన్పిస్తున్న తీవ్రతకి కొద్దిగా చలించిన సుజాత రెప్పవాల్చకుండా అతనివైపు చూస్తూ అంది. "కాబట్టే ఈ విషయాలు నామంచి దాచావని కోపం వచ్చినా పట్టించుకోలేదు. పట్టించు[illegible] కాబట్టే నాన్నగారు తెలిస్తే వూరు


భావోదయం



కోలని తెలిసి గూడా నన్నిలా రహస్యంగా కలుసుకోవ టానికి వచ్చాను. పోనీ. అదంతాసరి. నువ్వేలా గైనా మీ మామయ్య దగ్గర మళ్లీ చేరకూడదూ! ఎంతయినా తండ్రిలా పెంచిన మనిషి":

"అదే—ఆయన ధీమా! చిటికి మాటికి ప్రతి చిన్న విషయానికి దాన్నే ఆయుధంగా తీసుకుని విసురుతానంటాడు నామీద. మళ్లీ చేరటానికి నాకేమీ అభ్యంతరంలేదు. కాని—కాని—ఆయన పెట్టిన షరతు నీకు తెలియదు."

"తెలుసు. అందులో తప్పేముంది? జరిగిన దానికి క్షమార్పణ కోరుకుని ఇంకెప్పుడూ అలా చెయ్యనని వ్రాసియిమ్మన్నాడు అంతేగ?—"

"అంతేగా!" రెట్టించినట్టు అని, "అంతేగా అని తేలికగా తీసిపారేస్తున్నావు నువ్వు. అందులో నాకు నా వ్యక్తిత్వమె కన్పిస్తోంది. వ్రాసి ఇవ్వటా నికి నేనేం పసిపిల్లాడినా! అసలు నా మాట మీద నమ్మకంలేనివాళ్లకి వ్రాతలమీద ఎలా వస్తుంది. అయినా—ఇప్పుడు ఇంత దూరం వచ్చాక క్షమా ర్పణ కోరుకోటం అనేది అసలు అసంభవం."

"మీ మామయ్యతో పోట్లాడితే ఫలితం ఏమిటో తెలుసా?" నిశ్చలంగాచూస్తూ అడి గింది.

"ఎందుకు తెలియదు? ఇకనుంచి నా చేతికి ఒక్క చిల్లికాని రాదు. కట్టు బట్టలతో ఉండ టానికి, తింటానికి వెదుక్కుంటూ నేను బజార్లో నిలబడాలి. కాని—నేనేం కుంటివాడిని గుడ్డివాడినికాదుగా! నా కోసం నేను ఆమాత్రం సంపాయించుకోలేని అసమర్థుణ్ణి అనుకుంటున్నావా నువ్వు." రాజా భుజా లెగరేసాడు.

"అంతేనా?— అంతకంటే ఇంకేం నష్టపోవా నువ్వు?"

"ఇంకేం నష్టపోతాను!" ఆశ్చర్యంగా అడి గాడు.

"ఇంకేం నష్టపోతావు!" సుజాత అనుకరిస్తూ వెక్కిరించింది.

"సుజా"

"మీ మామయ్య వచ్చి జరిగిందంతా నాన్నకి చెప్తాడని తెలుసా? అదీ తెలియదా?"

"చెప్తే?—" అర్థం గానట్టు చూసాడు.

సుజాత నుదురు కొట్టుకుని "ఖర్మ! ఆమాత్రం అర్థం చేసుకోలేవూ? మా నాన్న చస్తే ఈ పెళ్లికి ఒప్పుకోరు" అంది.

"మన పెళ్లికి దీనికి ఏం సంబంధం ఉంది?"

"ఎందుకులేదూ?" ప్రపంచంలో ఎవరైనా చూస్తూ చూస్తూ కూతుర్ని ఉద్యోగం సద్యోగం లేని మనిషి కివ్వగలడా! అందులో మా నాన్న—"

"నే నెప్పటికీ ఉద్యోగం లేకుండా ఇలాగే వుండిపోతానా?"

"అదంతా అనవసరం. మా నాన్నకి అసలే నువ్వు క్రికెట్ ప్లేయర్‌వని మొదలే ఇష్టం లేదు. చెప్పలేదూ? మా అత్తయ్య మొగుడు క్రికెట్ ఆటలో నడుం విరక్కొట్టుకుని బ్రతి కున్నంతకాలం మంచంలో గడిపాడని—"

"అబ్బ సుజా ఆ సంగతి నువ్వు మీ నాన్న కలిసి ఇప్పటికి కనీసం ఓ వందసార్లయినా చెప్పి ఉంటారు" విసుగ్గా విసుక్కున్నాడు రాజా. •

ఓడిపోయాను!

"ఇప్పుడెందుకు చెబుతున్నావో వినవే? దీనికి తోడు నువ్వు మీ మామయ్యతో పోట్లాడి ఇంట్లోంచి వెళ్లిపోయావని నాన్నకి తెలిసింది. ఈ సందు చూసుకుని నాన్న నా కింకెవరితోనో ముడి పెట్టేస్తారు. నన్నసలు నీ మాట గూడా ఎత్తనివ్వరు."

సుజాతకి దుఃఖం ముంచుకొచ్చింది.

"నన్నేం చెయ్యమంటావో చెప్పు" దీనంగా అడిగాడు.

"నువ్వు తక్షణం వెళ్లి మీ మామయ్యని క్షమార్పణ కోరుకో!

"అది నా వల్లగాదు సుజా. వూరికే క్షమా ర్పణ గూడా కాదు. అసలు జన్మలో క్రికెట్ జోలికి పోనని వ్రాసి ఇవ్వాలిట. అంతకంటె నా ప్రాణం తీసిఇమ్మంటే నాకు తేలిక అన్పి స్తుంది" పాంట్ జేబుల్లో చేతులు పెట్టుకుని కిటికీవైపు తిరుగుతూ అన్నాడు.

"నా మాట విను." లాలిస్తున్నట్టుగా దగ్గ రగా వచ్చి భుదంమీద చేయివేస్తూ "ముందు పెళ్లి అయిపోనీ. ఆ తర్వాత నీ ఇష్టం. నీ మాట నే నెప్పు డైనా కాదన్నానా?" అంది మృదువుగా.

"వద్దు సుజా వద్దు. పెద్దవాళ్లని మోసం చెయ్యటం నా కిష్టంలేదు."

"అయితే ఆట వది లేసుకో"

"చెప్పలేదూ నావల్లకాదని—" బాధగా అన్నాడు రాజా. సుజాత ఒకడుగు వెనక్కివేస్తూ "అయితే నాకీ మాట చెప్పు. నీకు నేను ముఖ్యమా? ఆట ముఖ్యమా?"

"రెండూ" సుజాతవైపు తిరుగుతూ అన్నాడు.

"అంతేకాని నాకోసం దాన్ని వదులుకోలేవు కదూ!"

"ఆటమూలంగా నిన్ను కూడా వదులుకోలేను" తడుముకోకుండా వచ్చింది జవాబు.

సుజాత రెప్పవాల్చకుండా చూస్తూ నిలబడి పోయింది.

రాజా ఒకడుగు ముందుకువేసి సుజాత చేతిని అందుకోబోతూ, "పోనీ—మీ నాన్నకి చెప్పి ఒప్పు కోపోతే ఇంట్లోంచి వచ్చెయ్యి. రేపే రిజిష్టర్ మారేజ్ చేసేసుకుందాం" అన్నాడు. సుజాత రాజా కందకుండా వెయ్యి వెనక్కి లాక్కుంటూ, "అంత పని నేను చెయ్యగలననేనా నీ వుద్దేశ్యం?" అంది.

"ఎందుకు చెయ్యలేవు?"

"ఎలా చేస్తాను! ఎలా చెయ్యగలను! ఆలో చించడం వరకే నేర్చుకుంది మా తరం. ఆలోచించిన దల్లా ఆచరణలో పెట్టే ధైర్యం రావాలంటే మరో మూడు తరాలు ముందుకు పోవాలి."

"అందుకని—"

"అయినా పెద్దవాళ్లని కాదని మన మెలా బ్రతుకుతాం! ఆ సాహసం నాకు లేదు. నన్ను నువ్వు పిరికిదాన్నవని హేళన చేసినాసరే! నా క్కావా ల్సిందల్లా. తెలిసిందల్లా—నువ్వు కావాలి అనుకో వటం. అంతే—చెప్పు. నేను కావాలా? వద్దా?"

అతనికి కోపం వచ్చింది "సుజా" అన్నాడు దిగ్గరగా.


"హుష్ ఎవరైనా వింటారు" సుజాత చుట్టూ చూసింది.

"నన్నర్థం చేసుకో సుజా"

"అయితే మాచ్ వదులుకోలేవన్నమాటేగా?"

"ఊహూ!" అడ్డంగా తల తిప్పాడు. ఆ మాట చెప్పటానికి ఒంట్లోవున్న శక్తినంతా కూడదీసు

"నాలుగు చినుకులు పడ్డట్టుందే!"



ఓడిపోయాను!

[illegible] రాజా కాకపోతే [illegible]

"అంటే— అంటే— నీ ఉద్దేశం చెప్పు సూటిగా"

సుజాత మొహం కోపంతో ఎర్రబడింది.

"కాదు మూర్ఖా కాదు. కావాలి. ఎప్పటికీ కావాలి. ఈ జన్మకేకాదు. వేయి జన్మ లెత్తితే— ఆ వేయి జన్మాలు నువ్వు కావాలి."

"అంతేగాని ఇప్పుడు నువ్వేం చెయ్యలేవు అంతేనా! నా కోసం మాట నిలవలేవు. కనీసం అభ్యంతరం కూడా అడగలేవు. ఇక నీ మనసులో నాకు దేనికి ప్రత్యేకత ఉన్నట్టు?"

"అబ్బా! నన్ను బంధిస్తున్నావు" రాజా కళ్లు మూసుకున్నాడు.

"నువ్వంత బాధ పడక్కర్లేదులే! నే వెళ్తున్నా"

"సుజా!" రాజా ఆదుర్దాగా కళ్ళు తెరిచాడు.

"నే వెళ్తున్నా"

"నా మాట విను"

"నా కీ ఒక్కమాట నువ్వు వింటే జీవితాంతం నీ మాటలన్నీ నేను వింటాను."

అతను మాట్లాడలేదు.

"పిరికిగడా! ఛీ!" సుజాత వెళ్లబోతూ ఒక్కక్షణం ఆగి రోషంతోనూ, కోపంతోనూ మెరుస్తున్న కళ్లతో "నీ అసలు స్వరూపం నా కిప్పుడు తెలిసింది. నువ్వింత స్వార్థపరుడవని తెలిస్తే కనీసం ఊహించనైనా ఊహించ గలిగి ఉంటే నీ నీడ కూడా తొక్కేదాన్ని గాదు."

"సుజా" అతను ఒకడుగు ముందుకు వేశాడు.

"ఆ పేరుతో పిలవకు. ఈ క్షణంనుంచి సుజాత నీకు చచ్చిపోయింది. అయినా నీ కిప్పుడు కావాల్సింది సుజాత కాదుగా! గొప్పగా ఆడాడు అనే పొగడ్తలు. పేపర్లలో ఫొటోలు, పెద్దవాళ్లతో పార్టీలు— ఫారెన్ వెళ్లేందుకు అవకాశాలు. నీకు కావాల్సింది పేరు ప్రతిష్ఠలు ముఖ్యంగా— వాటి మధ్య సుజాత మానసం ముక్కలైతే నీకెందుకు? తన్నే నీకెందుకు. అవును. నిజమే. సుజాతని చేసుకుంటే నీకేం ఒరుగుతుంది?" అని క్షణం సేపు ఊపిరి పీల్చుకుని "కాని— కాని— నీ కెందు లోనూ కలిసిరాదు. నా కన్నీళ్లు నీకు శాపం గాక పోతే—"

"సుజా!" రాజా వారిస్తున్నట్టు అరిచాడు.

సుజాత ఆగలేదు. అంటూనేవుంది. "ఇప్పుడు డబ్బు చూసుకుని నన్ను గడ్డిపరక విలువ లేకుండా తీసేస్తున్నావో దేనికోసం నువ్వు అలల అలల మీద ఊగుతున్నావో అవి నీకు ఎండమావులు కాకపోతే—"

రాజా గుప్పిట్లు కోపం అణుచుకుంటున్నట్టు బిగుసుకున్నాయి.

"నువ్వంతగా ఎదురు చూస్తున్న ఆ మహాలక్ష్మితో ఓడిపోకపోతే—" వాక్యం పూర్తి కాలేదు.

"షటప్!" సుజాత చెంప ఛెళ్లుమంది. రాజా కళ్ళు నిప్పులు కురుస్తున్నాయి. "ఎంత ధైర్యం నీకు?— నా ముందే [illegible] నువ్వు—" రాజా ఆగిపోయాడు. క్షణంసేపు ఇద్దరిమధ్య భయంకరమైన నిశ్శబ్దం ఏర్పడింది. ఒకళ్లని ఒకళ్లు తీవ్రంగా చూసుకున్నారు. చూస్తుండగానే సుజాత కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి. చెదిరి పోయి, నీళ్ళు నిండిన [illegible] ఆ కళ్ళు చూస్తుండగానే రాజా కోపం మంచులా కరిగి పోయింది. మైకం విడిపోయింది. అప్పటికి తెలిసింది తానెంత హీనమైన పని చేశాడో! వెంటనే రెండు చేతులూ చాచి 'సుజా' అంటూ బలంగా దగ్గరకు లాక్కోబోయాడు. కాని అప్పటికే సుజాత మెరుపులా అతని చేతుల కందకుండా తప్పించుకుని గిరుక్కున వెనక్కు తిరిగి రివ్వున పారిపోయింది. వెనకనుంచి ఆర్తనాదంగా 'సుజా' అన్న అతని పిలుపు గాలిలో కలిసిపోయింది. స్థాణువులా నిల బడిపోయాడు. ఏంచేశాడు తను! ఏమైంది తనకి! ఇలా ఎందుకైంది. సుజాత గిరుక్కున తిరిగి వెళ్ళిపోవటంతో చేతిలో జేబురుమాలు జారి క్రింద పడిపోయింది. రాజా వెంటనే వంగి దాన్ని చేతి లోకి తీసుకుని, అక్కడినుంచి కదిలి గబగబా క్రిందకు వచ్చాడు.

అతను వస్తుండగానే నంబరు 7 బస్సు రావటం అందులో సుజాత ఎక్కేయ్యటం జరిగిపోయింది. అతను దగ్గరగా వచ్చేసరికి బస్సు కదిలి వెళ్ళి పోయింది. 'సుజా' అన్న పిలుపు అతని పెదవుల

వ్యాపారి: మీకు మళ్లీ జీతాలు పెరిగాయని విన్నాను నిజమేనాండీ!

పెద్దమనిషి: దానికి రెండింతలు నువ్విదివరకే రేట్లు పెంచేశావుగా! మళ్లీ యిప్పుడెందుకా గొడవ!

రామలింగేశ్వరరావు (మద్రాసు)

మధ్య ఆగిపోయింది. చాచిన చేతిలో జేబురుమాలు అలాగే మిగిలిపోయింది. వెళ్ళిపోతున్న బస్సులో సుజాత రాజాని చూస్తూనే గిరుక్కున మొహం తిప్పేసుకోవటం, చీర కొంగుతో కళ్ళు తుడుచు కోవటం కన్పించిన దృశ్యం పదునైన రంపంలా మారి అతని హృదయాన్ని నిర్దాక్షిణ్యంగా చీల్చి సాగింది. స్నిగ్ధమైన దానిని, అతి ప్రియమైన దాన్నేదో హత్య చేసినట్టుగా బాధ పడుతూ చిత్తరువులా నిలబడిపోయాడ.

* * *

సుజాత యింటికి వచ్చేసరికి తండ్రి హాల్లోనే ఎదురైనాడు.

"ఎక్కడికెళ్ళావమ్మా?"

"రేణు దగ్గరకి నాన్నగారూ!"

తనంటే ఏమాత్రం విలువలేని మనిషికోసం తండ్రితో అబద్ధం ఆడటం ఎంత హీనం!

"రేణు యింతకుముందే మనింటిదగ్గర్నుంచి వెళ్లింది. నీకోసం వచ్చి చూసిచూసి వెళ్లింది"

సుజాత పెదవి కొరుక్కుని తడబడుతూ "అలాగా!" అంది. మళ్లీ వెంటనే తేరుకుంటూ "బాగుంది. నేనేమో అక్కడ తనకోసం అంతా [illegible] అలాగా [illegible] కూర్చు న్నాను." అంది నవ్వు తెచ్చిపెట్టుకుంటూ.

"అమ్మాయీ! బావ బొంబాయినుంచి వస్తున్నా నని టెలిగ్రాం వచ్చిందమ్మా."

లోపలికి వెళ్లబోతున్న సుజాత ఆగిపోయింది. "ఎప్పుడు ?"

"ఇంతక్రితమే—యిదుగో—పోస్ట్—నేనే ఇంకా రమ్మని రాద్దామనుకుంటున్నాను." అంటూ టెలి గ్రాం కూతురుచేతి కిచ్చి వెనక్కి జారగిలబడుతూ "ఏమిటోనమ్మా! నిన్నో అయ్యచేతిలో పెట్టేస్తే—నాకు నిశ్చింత!" అన్నారు.

సుజాత మౌనంగా టెలిగ్రాం అందుకుంది.

"బావ ఎలాగూ వస్తాడు గాబట్టి— యిదేదో ఓసారి కదిపి తేల్చేయాలి. వారి కిష్టమైతే అభ్యంతరమేంలేదు—" మెల్లగా అన్నారాయన.

ఆయన ఊహించుకున్నట్టు సుజాత రివ్వున వెనక్కు తిరగలేదు. నవ్వి దగ్గరగా రాలేదు. "నా పెళ్లి అయిపోయి నే వెళ్లిపోతే, తమ్ముడిని, మిమ్మల్ని చూసే దెవరు నాన్నగారూ! నా కిప్పుడేం తొందర ?" అనలేదు. ఏదీ విన్నట్టు మెల్లగా లోపలికి వెళ్లిపోయింది. ఏదో అయింది. ఇంత నిదానమేం! ఇంత మార్పేం! కళ్లజోడు తీసి తుడుచు కుంటూ కూతురు వెళ్లినవైపే చూస్తూ కూర్చుండిపోయా రాయన.

గదిలోకి రాగానే చేతిలో టెలిగ్రాం టేబుల్ మీద గిరాటేసి ప్రక్కమీద కప్పలా కూలిపోయింది. చాలాసేపటినుంచి నిగ్రహించుకుంటున్న ఏడుపు ఒక్కసారి కట్టలు తెంచుకుంది. రాజాకి తనంటే ఇంత నిర్లక్ష్యం అని కలలో గూడా అనుకోలేదు. అయినా తనేమంది ? ఆట పూర్తిగా మానుకో మన లేదుగా! ఆమాత్రం అర్థం చేసుకోలేనంత మూర్ఖు రాలా! అంటే - అంటే—అసలు అతని దృష్టిలో తనకి ఏమాత్రం విలువలేదు. అంతేగా! ఈ బావ గూడా యిప్పుడే రావాలి! ఖర్మ గాకపోతే—ఇదేదో పరీక్షలా ఉంది.

పోన్లే! రానీ—మంచిదే! మంచి సమయానికే వస్తున్నాడు. రాజాకి ఈర్ష్య కలిగించవచ్చు. నువ్వే గాదు నిన్ను గూడా నేను నిర్లక్ష్యంగా చూడగలను అని నిరూపించవచ్చు. కసిగా అనుకుంది.

సుజాతకి జేబు రుమాలు పారేసుకు వచ్చిన విష యమూ గుర్తుకు వచ్చింది. అతని దగ్గర ఏం పారేసుకు వచ్చింది తను ? మనసా ? సంతోషమా ! లేక అదృష్టమా ? ఏదైనా ఫర్వాలేదు. బావ సాయంతో మళ్లీ పొందవచ్చు. ఓటమి ఒప్పుకోని సుజాత మనసు కసితో ఎదురుతిరిగింది.

* * *

బొంబాయినుంచి వస్తున్న బావగారిని రిసీవ్ చేసుకోవటానికి హడావుడిగా తయారవుతోంది సుజాత. ఇంతలో వాసు పరుగెత్తుకొచ్చి 'అక్కా! ఫోన్ వచ్చింది నీకు' అని ఎంత స్పీడ్‌గా వచ్చాడో అంత స్పీడ్‌గా వెళ్లిపోయాడు. ఎవరు అని అడిగే అవకాశమే ఇవ్వలేదు వాడు. జుట్టుని మెలితిప్పి పైకి ముడేసుకుని కుడివైపు చెంప ప్రక్కగా పెద్ద గులాబిని పిన్నుతో గుచ్చుకోబోతున్న సుజాత ఆగి నవ్వు అలాగే పట్టుకుని ఫోన్ దగ్గరికి వచ్చింది.

"హలో !!"

"హల్లో ! సుజా !" అవతలనుంచి ఆత్రంగా వినిపించింది కంఠం.

సుజా అన్న పిలుపుని అంత అందంగా పిలవ గలిగిన మనిషి ఒక్కడే !

"సుజా ! నేను రాజాని—"

"తెలుసు. ఏం కావాలి ?"

"నీతో మాట్లాడాలి—"

ఫోన్ వైరీ సాగదీస్తూ నిలబడిపోయింది. అతను మాట్లాడుతున్నాడని కలిగిన ఆనందాన్ని— అవమానం, రోషం జంటగా మీదపడి చంపేసాయి.

"సుజా ! ఎక్కడైనా సరే ! ఒక్క పది నిముషాలు—" ప్రాధేయపడుతున్నట్టు అడుగుతున్నాడు రాజా.

"ఏమ్మా ! ఇంకా కాలేదూ ? టైమైపోతోంది హాల్లోంచి తండ్రి కేక వినిపించింది.

"ప్లీజ్. సుజా !—"

"మీ మామయ్యని క్షమార్పణ కోరుకోటానికి సిద్ధపడ్డట్టేనా ?—"

"సుజా !" అతను ఆగిపోయాడు ఆ స్వరాన్ని బట్టే దాని కతడు సిద్ధంగా లేడని స్పష్టంగా తెలుస్తోంది.

ఇద్దరిమధ్యా నిశ్శబ్దం ఏర్పడింది.

"సరే ! నాకు వీలుకాదు— అయినా మనిద్దరి మధ్యా మాట్లాడాల్సింది మాటుకు యింకేముంది?"

"సుజా !"

"మా బావ బొంబాయినుంచి వస్తున్నాడు. నేను రిసీవ్ చేసుకోటానికి వెడ్తున్నాను నీకే మాత్రం బుద్ధున్నా అత నెందుకు వస్తున్నాడో గ్రహించగలుగుతావు"

సుజాత టపీమని రిసీవర్ పెట్టేసింది కాని ! అలాగే కానాలి ! ఇందులో ఒనొక్కత్తే కాదు. అతను గూడా బాధపడితీరాలి. ఇప్పుడుగాదు. రేపు ఆటలో వోడిపోతే, అప్పుడు మనశ్శాంతి ఆట కోసం తనని వదిలేసుకుని జీవితంలో గూడా ఓడి పోవాలి అప్పుడు తనకి తృప్తి రోషంతో ఎరుపెం వెలిదిరిగిబోతున్న సుజాత రోజాకు కనీసం ఎదుపెగ్గలయినా రజా ఆటలో వోడిపోవాలని, లేకపోతే ఆటకి ఆటంకం రావాలని కోరుకుంటోంది ఇద్దరు దగ్గరకి తిరిగి వచ్చినప్పుడు పువ్వుకోసం చూసుకుంటే లేదు రాజా మాట్లాడుతున్న కోపంలో అందమైన పువ్వుని కాస్త నలిపి నాశనం చేసింది సుజాత కెందుకో యిది మంచి శృహోట్టంతరంగా కన్పించలేదు

బొంబాయినుంచి వచ్చిన ప్లేనులో నుంచి దిగి వస్తున్న మాధవరావుని చూసి సుజాత విళ్ళ కారిపోయింది. ఎవరితను ! బావే ! రెండు సంవత్సరాల క్రితం తెల్లగా పోమాదిరి పొడుగ్గాతో, దానికి తగిన లావుతో, నాజూకుగా ఉండే బావేనా ఈ మాధవ్! అతనికి యితనికి అసలు పోలికే లేదు. మనిషి మరింత తెలుపయాడు. పొడుక్కి మించిన లావు ఉండడంవల్ల గుండ్రంగా, అద్దంగా కన్పిస్తున్నాడు. మనిషినీ చూస్తుంటే తెల్లగా పండిన జాంపండు గుర్తుకొస్తోంది.

"హల్లో ! సుజా ! నువ్వే ! ఎంత మారి పోయావు !" అన్నాడు నవ్వుతూ.

నవ్వుతుంటే ఒళ్ళంతా కుదిపినట్టు కదులుతోంది.

"నువ్వు గూడా" అంది సుజాత ! భగవాన్ ! ఈ మనిషితోనా జీవితాంతం గడపాల్సింది ! ఎలా భరించడం ! పోన్లే. అందంగా ఉన్న రాజా ఏం ఉద్ధరించాడు. మనిషిలో శరీరం కంటే మనసుని గుర్తించటం మంచిదేమో ! అందులో ముఖ్యంగా ఆడపిల్లలకి.

"నీకోసం 'ఏం తెచ్చావో' చెప్పుకో—" పూరిస్తున్నట్టు అన్నాడు మాధవ్.

"ఏమిటది ?"

"చెప్పుకో !"

"చెప్పాలా ?" పరధ్యానంగా అడిగింది. రాజా యీపాటికి ఏం చేస్తుండచ్చు !

"కాదు"

"పోసీ- చీరె—"

"ఉహూ"

"పుస్తకాలా ?" వోడిపోవటం యిష్టంలేక వూహించటానికి ప్రయత్నిస్తూ అంది.

"వూహూ. కాదు."

"మరింకేమిటి ?" విసుగ్గా అడిగింది.

"వోడిపోయావా ?"

సుజాత వోడిపోయా నన్నట్టు తలూపింది.

"స్వీట్సు"

"స్వీట్సా ?"

"అవును బాంబేహల్వా అని బొంబాయిలో బాగా పేరున్న షాపులే ! నీకోసం ప్రత్యేకంగా, తాజాగా ఆర్డర్ చేయించి తీసుకొచ్చాను"

సుజాతకి నవ్వాలో ఏడవాలో తెలియలేదు. "స్వీట్స్ మాకు దొరక్కపోతే గదా !" అంది నిరాశగా.

"అంత మంచివి దొరకవని తిన్న తర్వాత నువ్వే ఒప్పుకుంటావు"


సుజాత మాట్లాడలేదు. అదే రాజా అయితే ? రాజాకి తనకి ఎన్ని విషయాల్లో కలిసిపోయింది ! ఇంత ఆత్మీయుతని రాజా ఎలా తుంచిపారేయ గలిగాడు లేదు. లేదు. తృంచిపారేస్తే మళ్లీ ఫోనెందుకు చేస్తాడు ! ఎంతయినా తనంత నిర్లక్ష్యంగా మాట్లాడకుండా ఉండాల్సింది. సుజాత కళ్లలో నీళ్లు తిరిగాయి. జరిగినదానికి అతను పశ్చాత్తాపపడుతున్నాడని ప్రత్యేకించి అతను స్వయంగా చెప్పాలా— తనామాత్రం అర్థం చేసుకోలేదూ ! కాని— కాని— అంత నిర్లక్ష్యంగా మగవాడిని చేసుకుని ఏ ఆడదైనా సుఖపడగలదా !

మాధవ్ సమక్షంలో రాజాని మర్చిపోవాలి అనుకున్న సుజాతకి అది అసంభవం కాగా, పైనుంచి ప్రతిక్షణం మాధవ్ మాటలకి, రూపానికి, చేతలకి రాజాని ప్రక్కన నిలబెట్టి మనసు నిశితంగా చూస్తుంటే రాజానే గెలుస్తున్నాడు. మాధవ్‌కి తిండిమీదున్న ధ్యాస దేనిమీదా లేదని వచ్చిన రెండు రోజుల్లోనే అర్థమైపోయింది. 'బావా ! కొంచం తినటం తగ్గించుకోరాదూ ! ఒళ్ళు మరీ పెరిగిపోతుందేమో' అంటే, "పోటూ ! నే నేమన్నా సినిమాల్లో వేషం వేయబోతున్నానా ! నా ఒళ్ళు నేను మోయలేనంత బాధ వచ్చినప్పుడు అప్పుడు చూస్తాను' అనేవాడు. బాధ పడుతూ అయినా శరీరం మోస్తాడు గాని తినటం మాని బాధపడడు అనుకుంది. మాధవ్‌కి రాజాకి శరీరాకృతిలో ఎంత వ్యత్యాసం.

మధ్యాహ్నం కొత్తనల్ల టాపీ పెంటుపడ్డప్పుడు భయంతో మాధవ్ పరుగెత్తుంటే ఎంత భయంకరంగా ఉంది ! అదే రాజా అయితే ! రాజా ఎప్పుడు ఆడుతుంటాడు కాబట్టి సునాయాసంగా పరుగెత్తగలడు. అలా ప్రతిదానికి సుజాత శక్తి అంతా కూడదీసుకుని మాధవ్‌ని గురించి ఆలోచించాలని ప్రయత్నిస్తే మనసు ఎదురుతిరిగి రాజా దగ్గరికి పారిపోయేది. రాజాని మరిచిపోవాలంటే ఏం చెయ్యాలి ! స్వెట్టర్ అల్లుకుంటూ కూర్చుని ఆలోచిస్తున్న సుజాత దగ్గరకు 'సుజా !' అంటూ మాధవ్ లోపలికి వచ్చాడు.

అతనికి ఒక చేతినిండా స్వీట్ పాకెట్స్ రెండో చేతిలో యాపిల్స్ ద్రాక్ష బుట్ట ఉంది.

"అబ్బ ! బావా ! నన్నా పేరుతో పిలవకు" అంది విసుగ్గా.



ఓడిపోయాను!

[illegible] ... కాలా ఉంది. [illegible] ఎలా [illegible]
తెలుసా ?"

"తెలియదు. [illegible] చెప్పు [illegible]
ఇదివరకు ఒక స్నేహితుడు [illegible]
కాదు. అల [illegible]

"చచ్చిపోయావా ! [illegible]

[illegible] ..." ప్రియంగా అన్నాడు.

"అబ్బబ్బ ! [illegible]
[illegible] స్వయంగా [illegible]."
[illegible] అంది.

"స్వయంగా [illegible] ?"

[illegible] కొత్త [illegible]
సునగా ఆలోచించి వెంటనే చిటికె వేస్తూ.

"ఆ ! కరక్ట్. బావుంది అంటు నా కిస్తుం
టానండీ అని పిలుస్తాను" అన్నాడు.

"సరే—" ఏమాలోచిస్తావా తిండిమైపు తిప్పే
ఈ మనిషిని మార్చటం ఎలా !"

"సాయంత్రం పబ్లిక్ గార్డెన్‌కి పోదాం బావా!"

అంద ప్రసంగం మారుస్తూ.

"ఓ. కె." అన్నాడు మాధవ్.

"చూడు! నీ బట్టల్లో మంచివి చూసి నే సెలెక్టు చేస్తాను. సరేనా!"

"మా అమ్మ నీకు ఉత్తరం రాసిందేమిటి?" అన్నాడు ముఖం అదోమాదిరిగా పెట్టి.

"లేదే? ఎందుకని—" ఆశ్చర్యంగా అడిగింది.

"నేనెప్పుడు యేబట్ట వేసుకోవాలో తనే సెలెక్టు చేస్తుంది. నాకేం తెలియదని మా అమ్మ ఉద్దేశ్యం. అందుకని—"

ఖర్మ! మనసులోనే నెత్తి బాదుకుంది సుజాత ఈ పెద్ద మనిషితో నా జీవితాంతం కష్ట సుఖాలను పంచుకునేది.

ఇంతలో వాసు 'అక్కా! సావిత్రమ్మగారు ఏమిటో పంపించారే' అంటూ లోపలికి వచ్చాడు. వానువెంట వచ్చిన నౌకరు ఓ పళ్లెం సుజాత ముందు పెట్టాడు.

"ఆరికోడలుగా రొచ్చారంట! సారె" చెప్పి రంగడు వెళ్ళిపోయారు.

"ఏమిటవి? స్వీట్సులాగా ఉన్నాయ్" మాధవ్ పళ్లెంమీద కప్పిన పూలగుడ్డ తీసి చూసాడు.

"బావ" సుజాత వారించే లోపలే,

"అబ్బో! చలిమిడి! ఎంత బాగుంటుందో తెలుసా—"మాధవ్ పళ్లెంలో ఉన్నది తీసుకుని ఉండలుగాచేస మింగసాగాడు.

సుజాత పెద్ద పెద్ద కళ్లతో అతడివైపు చూస్తూ రాయిలా బిగుసుకుపోయింది.

* * *

సాయంత్రం మాధవ్‌ని మల్లెపువ్వులాంటి బట్టలు వేయించి పబ్లిక్ గార్డెనకి తీసుకెళ్లింది. మంచి బట్టలేకసుకుంటే, మాట్లాడకుండా ఉంటే దూరంనుంచి చూస్తే, మాధవ్ విగ్రహం బాగానే ఉంటుందని సుజాతకి తెలుసు. మాధవ్‌ని కావాలని అలా తీసుకెళ్లటంలో అసలు ఉద్దేశ్యం అక్కడెక్కడ ఉన్నా రాజా కన్పిస్తాడేమోనని! తనంటే ఏమాత్రం లెక్కలేదని, అసలు మర్చిపోయిందని రాజాకి గుర్తు చేసి అతనిలో ఈర్ష్యని రగిలించాలని సుజాత మనస్సులో మారుమూల చిన్న కోర్కె. సాయంత్రం పూట అలా షికారుగా ఆ ప్రాంతాలకి రాజా రావటమనే ఆశ మాధవ్‌ని వెంటబెట్టుకుని తీసుకెళ్లేలా పురికొల్పింది.

ఇద్దరూవచ్చి కూర్చున్న కొద్ది సేపటికే మాధవ్ దూరంగా కన్పిస్తున్న కేఫ్‌ని చూస్తూ "వెళ్ళి ఓ కప్పు కాఫీ తాగివద్దామా!" అన్నాడు.

"ఇంత క్రితమేగా టిఫిన్ తిని కాఫీ తాగి వచ్చాం" అంది సుజాత ట్రాన్సిస్టర్ తిప్పుతూ.

"ఇంత క్రితమెక్కడ! మనం తీసుకున్నది నాలుగ్గంటలకి. ఇప్పుడు ఆరు కావస్తోంది" మాధవ్ ఆశ్చర్యంగా అన్నాడు.

"నీకొకావాలంటే వెళ్ళి తాగిరా! నేను రాను" కోపంగా అంది.

"బావ దీ! నీకు ఒంటిగా తిండంటే గిట్టదు. ఏదో శ్నాక్‌కి కాస్త అన్నం కొనుకుతావు అంతే— వగాస్తున్నగా నేను అప్పి! లాభంలేదు. నువ్వు కాస్త రావు కావాలి."

'పోనీ నువ్వు నన్నబడకూడదూ!"

"ఇంతకంటే సన్నంఉంటే ఏం బాగుంటుంది!"

"మాధవ్ లేచి కేఫ్‌వైపు వెళ్ళిపోయాడు. సుజాత ముఖంలో కలిసిన్న భావం ఒకటి తొంగి చూసింది. ఇలాటి వాళ్లని పెళ్లి చేసుకునేకంటే అసలు ఆ జన్మాంతం కన్యగా ఉండిపోవటం వేయి రెట్లు సుఖం. ఒళ్లో పెట్టుకున్న ట్రాన్సిస్టర్ వింటున్న సుజాత చూపులు దూరంగా అక్కడక్కడా తిరుగుతున్న మనుష్యుల్ని పరీక్షగా చూస్తున్నాయి. రాజా ఏం చేస్తుంటాడీ పాటికి! క్షణం తీరిక దొరికితే చాలు మనసు ఇది ఆలోచిస్తుంది. మళ్లీ అతను జ్ఞాపకం వస్తేనే మండిపడుతుంది. దూరంగా తిరుగాడుతున్న ఆ భార్యా భర్తల్లో అత నెవరో వెనకనుంచి చూస్తే రాజాలాగానే ఉన్నాడు. ఇద్దరూ ఏదో మాట్లాడుకుంటూ ప్రక్క ప్రక్కన నడుచుకుంటూ వెడుతున్నారు. మెల్లిగా చీకట్లు వ్యాపిస్తున్నాయి. గూళ్లకి చేరే పక్షుల కలకలం ఎక్కువైంది. దూరంగా నడుస్తున్న వాళ్లిద్దరూ అటునుంచి తిరిగి ఇటే వస్తున్నారు. అతనెవరో రాజాలానే ఉన్నాడు. తమాషా! ఈ ప్రపంచంలో మనిషిని పోలిన మనుష్యు లెంతమంది. అతన్ని దగ్గరగా చూడాలని సుజాత లేచి నిలబడింది. అతను గూడా పరీక్షగా ఇటే చూస్తున్నట్లని పించిన సుజాత సిగ్గుపడి వంగి ట్రాన్సిస్టర్ అందుకుంది. తను రాజాని తప్ప పరాయి మగవాళ్ళని పరీక్షగా చూడటం ఇదే మొదటిసారి. అతను గబగబా సుజాతవైపు అడుగులు వేసాడు.

"సుజా!" అన్న అతను రాజా పోలిన మనిషి గాదు స్వయంగా రాజానే! హటాత్తుగా అతనే కన్పించటంతో ఏం మాట్లాడాలో తోచలేదు.

"ఎవరు?" కొద్దిగా వెనకబడిన ఆ అమ్మాయి రాజాని చేరుకుంటూ అదుర్దాగా అడిగింది.

క్షణంసేపు సుజాత చూపులు రాజాని, ఆ అమ్మాయిని మార్చి మార్చి చూసాయి.

"సుజా! నేనుచెప్పలేదూ! మామయ్య తీసేసాడని లేడీ స్పెషలిస్ట్—" రాజా వాక్యం పూర్తిగాపోలేదు. సుజాత గిరుక్కున తిరిగి వెళ్ళి కారులో కూర్చుని స్టార్ట్ చేసింది. కారు ముందుకు వచ్చేస్తుంటే అరసెకనుసేపు కళ్లు తిప్పి వాళ్లవైపు చూసింది. రాజా నిలబడిపోయి ఉన్నాడు. ఆ అమ్మాయి ఏదో అడుగుతోంది. సుజాత హృదయం ఈర్ష్యతో భగ్గుమంది. ఏ ఆయుధం తీసుకుని రాజాని బాధ పెట్టాలనుకుందో అదే అనుకోకుండా ఎదురుతిరిగి తన మనసులో గుచ్చుకుంది. ఎంత దురదృష్టం

ఇంటికి వచ్చింతర్వాతగాని మాధవ్‌ని కేఫ్‌లో వదిలేసి వచ్చినట్టు గుర్తు రాలేదు సుజాతకి.

* * *

అనుకున్న రోజొచ్చింది. మొదటి ఆట మద్రాసులో మొదలైంది.

"విజయం యెవరికైనా ఒకటే! సరదాకోసం ఆడుతున్నాం అంతే. విజయం మాకు దొరికితే గర్విస్తాం. మీకు దొరికితే మిత్రులుగ సంతోషిస్తాం." అన్నాడు ఆస్ట్రేలియన్ కెప్టెన్.

"చూసావా ఆమాటల ధోరణి గెలుపెలాగూ మాదే! అన్నట్టుంది" అన్నారెవరో.

"ఎంత గర్వం!" ఇంకెవరో అన్నారు.

"అది గర్వంకాదు. స్వశక్తిమీద నమ్మకం. ధీమా! అంది" ఒకళ్లు బలపరిచారు.

"పిల్ల మొహం పసివెళ్లేం ఆడ్తారు వాళ్లతో. వాళ్ల కెంత ప్రాక్టీసు!"

"మన వాళ్లెంత! పులితో పిల్లి తలబడ్డట్టు! ఇంకొతను జ్యోతిష్యం చెప్పాడు

"చూద్దాంగా! ఈసారి మన టీములో ఉద్దండు లున్నారు" ఒకతను ఆశ కన్పరిచాడు.

ప్రతిచోట తమ కనుగుణ్యంగాపడే టాస్ యీరోజు వ్యతిరేకంగా పడటంతో ఆస్ట్రేలియన్ కెప్టెన్ ఉలిక్కిపడ్డాడు.

33 వ పేజీ చూడండి



'అదికాదు, ప్రతికుర్రాడూ దానినోట్సు అడుగుతాడు! అందులో వున్న స్పెషాల్టీ ఏమిటో చూద్దామని... నువ్వివ్వ లేవని కాదు!

వివాహము - స్వేచ్ఛ

మయూరాక్షి


చదువులేక, కట్నాలు పోసే తాహతు లేక, యుక్త వయస్సువచ్చి ఇంట్లో కూర్చొనే యువతులకు వివాహం ఒక పెద్దసమస్య. ఆ అమ్మాయికి విద్య వుండదు. తండ్రికి కట్నాలు ఇచ్చే శక్తి వుండదు. మరి అలాంటప్పుడు ఆ అమ్మాయికి వివాహం ఎలా జరుగుతుంది. అబ్బాయికి కులగోత్రాల్లో, రూపగుణాల్లో ఏమచ్చ ఉండదు. ఇవన్నీ వున్న వరుడు ఎలా వస్తాడూ? పోని కులగోత్రాలు, రూపంలేని వాడికిచ్చి చేద్దామంటే ఎవరికి మనసొప్పుతుంది? కనుకనే వివాహం ఒక సమస్యైపోయింది. ఒక విషయం. అమ్మాయి తనకు నచ్చినవాడినే వివాహం చేసికుంటానన్నప్పుడు ఒప్పుకోవడం మంచిది. కట్నాల బాధ వుండదు. ఒకవేళ ఏవైనా పొడుదుడుకులు వచ్చినా ఈపెద్దల్ని తిట్టిపోయరుగదా! ఒకరినొకరు అర్థం చేసికొన్న తరువాతనే వివాహం చేసికుంటారు కాబట్టి ఆ వివాహం కొంతవరకు జయప్రదం అయ్యే అవకాశం వుంది. సంప్రదాయం చూచి, జాతకాలు చూసి, అగ్నిసాక్షిగా, బాజాభజంత్రీలతో వివాహం చేసికున్న దంపతులు అందరూ అనురాగంలో వోలలాడుతున్నారా? ఎంతమంది పెద్దల్ని తిట్టడంలేదు! వివాహానికి దంపతుల మధ్య కావలసినది అనురాగం. ప్రతిపనికీ మంచిచెడ్డలు రెండూ వుంటాయి కాబట్టి ప్రేమించి పెళ్లి చేసికొన్న వారి మధ్య అనురాగం వుండదనడం పొరబాటు.

"ప్రేమించి కాని కులం వాడిని చేసికొని ఆపైన నానాబాధలు పడడం ఎందుకూ? కొన్నాళ్ళయ్యేప్పటికి ప్రేమ వివాహాలు అధ్వాన్నం అవుతున్నాయి" అని ఘంటాపథంగా ఈపెద్దలు చెప్పడం వింటామే కానీ పెళ్లి విషయంలో అమ్మాయికి స్వాతంత్ర్యం ఇచ్చినవారు అరుదు. కొందరు పిల్లలకు చదువు చెప్పించకుండా ఇంట్లో అట్టిపెట్టి వారికి స్వేచ్ఛ లేకుండా చేసి సంబంధాల కోసం వెతుకుతుంటారు. కొంచెం నాగరికులమనుకొన్న వాళ్లు పిల్లలకు మగవాళ్లతోపాటు చదువు చెప్పించి ఆతరువాత సంబంధాలు వెతుకుతారు.

పెళ్లిసంబంధం అంటే ఇంట్లో పిల్లదగ్గర్నుంచి, ముసలమ్మ వరకూ నచ్చాలి. వరుడు అందగాడు, ధనవంతుడుకావాలి. సత్సంప్రదాయం కావాలి. పెద్ద ఉద్యోగం చేస్తుండాలి. పోనీ ఈ సద్గుణాలన్నీ వున్న వరుడు దొరుకుతాడే అనుకోండి. అతగాడుఇరవైవేలుకక్కమంటాడు. దాంతో ఈచదువులుచెప్పించటం వచ్చింది. చిన్నప్పుడే పెళ్లి చేసేస్తే పోయేది అని పిల్ల మీద విసుక్కుంటారు. ఉద్యోగం చేసే మొగాడికి రకరకాల వ్యక్తులు కలిసినట్లే ఉద్యోగం చేసే స్త్రీకి రకరకాల వ్యక్తులు తారసపడుతుంటారు. స్వతంత్రంగా ఉద్యోగం చేసుకుంటున్న స్త్రీ తనకు నచ్చిన వాణ్ణి చేసుకుంటానంటుందే చూడండి. అంతటితో కొంపమునిగిందన్నమాటే. ఇంకమరి ఈపెళ్లికిఒప్పుకోకూడదు అనుకుంటారేకానీ, ఎదుటివాడి బాగోగులు నిదానంగా తెలిసికొని ఆలోచించే మనస్సు ఈపెద్దలకు వుండదు. ఇక మనవాళ్లు బాల్యవివాహాలు మానేసి కొంతవరకు చదువు చెప్పించి పాశ్చాత్యుల ననుకరిస్తున్నారు. అందుకనే ఆడపిల్లలకు చెప్పించే బి యస్‌సి బి.కాం.లు వృథా అవుతున్నాయి. ఆ డిగ్రీలు పెళ్లిచూపులప్పుడు చెప్పుకోవడానికి పనికి వస్తాయే కానీ వానిలో వున్న గౌరవం, హాయి, స్వతంత్రం వీరు గుర్తించరు. చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్లలకిచ్చే స్వతంత్రపు హద్దులు చూస్తుంటే నవ్వొస్తుంటుంది.

బాలబాలికలకు చదువు చెప్పించాలి. ఆవిద్య చెప్పించడంలో తల్లిదండ్రుల వుద్దేశం పిల్లలు అల్లరి చేయకుండా బడికి తోలడంగాదు. ప్రతి బాలుడూ బాలిక తనకుతానే నిలబడే స్వాతంత్ర్యంనేర్చుకుంటారు. స్కూలుఫైనలుతో చదువునాపి అంతటితో వూరూరా సంబంధాల కోసం బయలు దేరకూడదు. ఆస్కూలుఫైనలు పిల్ల స్వతంత్రంగా బతికేట్టు చూడాలి. ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆమె తనకు వచ్చినవాణ్ణి వివాహం చేసికోనివ్వాలి. ఒకవేళ తల్లిదండ్రులకిష్టంలేకపోతే ఆమంచిచెడ్డలు ఆఅమ్మాయికే వదిలెయ్యాలి. కాని నానాగోల చేయకూడదు. అన్నిటినీ మించి పాతిక, ముప్ఫై ఏళ్లు వచ్చిన స్త్రీ వివాహం కాక ఉద్యోగం చేసుకుంటుంటే అది ఒక పెద్ద విడ్డూరంగానూ, ప్రకృతివిరుద్ధంగానూ, చూడకూడదు. స్త్రీ విద్య, వివాహం గురించి పాశ్చాత్యుల దృక్పథం ఇది.

ఇది మనదేశంలో ప్రవేశ పెడితే ఎంతో బాగుంటుంది. చదువుకున్న కొద్ది మంది స్త్రీలు, ఉద్యోగాలు చెయ్యకుండా ఇంట్లో కూర్చుంటే వారి కోసం వేలకువేలు కట్నాలు గుమ్మరించాలి. అందుచేతనే వివాహంసమస్యైపోయింది. మనంపూర్తిగా పాశ్చాత్యులను అనుసరించలేకపోతున్నాము. పోనీ అని మన పాత పద్ధతులను నమ్మలేకుండా ఉన్నాం. ఈ రెండిటిలో ఏదో ఒకటి జరిగినపుడే వివాహ సమస్య పరిష్కరించబడుతుంది. ★



వంటలు

బ్రెడ్ హల్వా

బ్రెడ్.
1 కప్పు చక్కెర.
½ శేరు పాలు.
నెయ్యి లేక డాల్డా.

కొద్దిగా ఏలకులు, లవంగాలు, లవంగపట్ట, జీడిపప్పు, కిస్‌మిస్, బాదం.

చేసే విధం :—బ్రెడ్‌ను ¼ వెడల్పు వస్లయిసెస్ కోసుకోవాలి. తర్వాత వీటిని నలుచదరంగా, ముక్కోణాకారంగా, లేక దీర్ఘ చతురస్రాకారంగా మనకు కావలసిన షేపులో కోసి వీటిని రెండు మూడు రోజులు ఎండలో ఎండబెట్టాలి. ఇవి బాగా ఎండితే నెల రోజులైనా చెడిపోకుండా నిలవ ఉండగలవు.

బాణలిలో నెయ్యి వేసి కాగాక జీడిపప్పు, కిస్‌మిస్, బాదంపప్పు వీటిని వేసి గోధుమవర్ణంలో వేయించి విడిగా తీసి ఉంచుకోవాలి. ఎండబెట్టిన రొట్టె ముక్కలను కొద్దికొద్దిగా వేస్తూ బాగా వేగాక పళ్లెంలోకి తీసి ఉంచుకోవాలి. అలా అన్నిటిని వేయించుకున్నాక మిగిలిన డాల్డాను ఒక గిన్నెలోకివంచేసుకోవాలి. కుంపటిమీద వేరే స్టీలుగిన్నె ఉంచి అందులో రెండు స్పూన్ల నెయ్యి వేసి యాలకగింజలు, లవంగాలు, లవంగపట్ట వేసి వేయించి శేరు పాలను అందులో పోసెయ్యాలి. పాలు పొంగేప్పుడు వేయించి ఉంచుకున్న రొట్టెముక్కలను వేసి కప్పు చక్కెర అందులో పోసి బాగా ఉడకనివ్వాలి. కుంపటి సెగ ఎక్కువ ఉండకూడదు. జీడిపప్పు, బాదం, కిస్‌మిస్ వీటిని వేసి గిన్నెను దింపి కుదించాలి. కొద్దిసేపటికి పాలు విరిగిపోయి, విరిగిన నీళ్లు, చక్కెర కలిసి పాకంవలె ఏర్పడుతుంది. కలియబెట్టేప్పుడు ముఖ్యంగా

రెండు మూడుసార్లు గిన్నెను దించి ప్రక్కలు కుదిలించి మళ్లీ సెగను పెడుతుండాలి. పాకం చిక్కబడి వాక దించి మధ్యాహ్న మప్పుడు దీన్ని అతిధులకు సర్వ్ చేయొచ్చు. బ్రెడ్ ముక్కలకు కోవా అంటుకుని తినేందుకు రుచిగా ఉంటుంది.

గోధుమరవ్వతో కేసరి :

ఒక పావుశేరు గోధుమ రవ్వ తీసుకొని ఎర్రగా వేయించుకోవాలి. వేగిన రవ్వలో రెండు పావుల నీళ్లుపోసి బాగా ఉడకనివ్వాలి. రవ్వ ఉడికేటప్పుడే పావుశేరు పంచదారపోసి కలియబెట్టాలి. చిటికెడు మిఠాయి రంగును ఒక చెంచా పాలలో రంగరించి ఉడికే కేసరిలో పొయ్యాలి. కేసరి బాగా ఉడికి గట్టిపడ్డ తరువాత దించేముందు ఏలకులు వేయించిన జీడిపప్పువేసి కలియబెట్టాలి. ఒక వెడల్పు పళ్లేనికి నెయ్యి రాసి ఈ కేసరిని అందులో కుమ్మరించి చేత్తో సమంగా పరచాలి. మనకు కావలసిన ఆకారములో బిళ్ళలో కోయాలి. చేసిచూస్తారుకదూ!

బూరెలు :

గోధుమపిండిలో తగినంత పంచదారవేసి బజ్జీల పిండి మాదిరి కలుపుకోవాలి. నెయ్యి లేక డాల్డాలో పిండిని బజ్జీల మాదిరి వెయ్యాలి. కాని బజ్జీలకు మల్లె పలుచగాకాక, ఎక్కువపిండి తీసుకొని మందముగా వెయ్యాలి. ఎర్రగా కాలిన పిమ్మట బాణలీ నుండి తియ్యాలి. ఇవి మెత్తగాను, రుచిగాను ఉంటవి. చిన్న పిల్లలకు చాలా ఇష్టమైన పిండి వంట.

బి. పద్మావతి (నెల్లూరు)

వనితా వాణి

అపార్థాలు - అనర్థాలూ

అపార్థము అనర్థానికే దారి తీస్తుంది. భార్యా భర్తలు ఒకరి నొకరు అపార్థము చేసికోవటము ఉపాధ్యాయులు విద్యార్థులను అపార్థము చేసికోవటము, అబ్బాయిలు అమ్మాయిలనపార్థము చేసికోవటము ఈ 20 వ శతాబ్దములో మరింత అధికమవుతోంది.

భర్త కొంచెము ఆలస్యముగా వస్తేచాలు. అపుడే భార్య అతని ఆలస్యానికి లేనిపోని అపార్థాలను తీస్తుంది. అతడు ఎవరితోనో మాట్లాడుతున్నాడనో, మరెవరిపైనో ప్రేమ చూపిస్తున్నాడనో అనుకోవడము కుమిలి పోవడము, దానితో సంసారము దుఃఖసాగరము కావడము ఇలాగ ఈ అపార్థాలతో ఇల్లు గుల్లయిపోవటము, మనశ్శాంతి లేకపోవటము జరుగుతోంది.

ఒక అమ్మాయి, అబ్బాయితో మాటాడిందంటే ఇక ఆ అమ్మాయి శీలము మంచిదికాదనే అర్థము ఆ అమ్మాయిని గురించి చిలువలు పలువలుగా చెప్పుకోవటం. అట్లాచేస్తే ఎవరికి నష్టము? ఆ అమ్మాయికే కదూ! భవిష్యత్తులో ఆ అమ్మాయికి వివాహము జరుగుతుందా? వచ్చినవాళ్ళు ఆ అమ్మా ఇక ఆ అమ్మాయి గతి అధోగతే.

ఈ విషయాలు మనము నిత్యమూ చూస్తున్నవే. అలా అనుకునే అమ్మ లక్కలను నమ్మటం ధర్మమంటారా? అమ్మాయి అబ్బాయితో మాట్లాడటం అధర్మమంటారా?

మా ఫ్రెండ్ ఒకామె యుండేది. భర్త ఆలస్యముగా వచ్చాడంటేచాలు. ఇక వాటిల్లోకి ప్రారంభిస్తుంది. ఎక్కడి కెళ్ళారు? ఎవరితో మాట్లాడారు? దేని ఇంటికి వెళ్ళారూ?.....అయన అసలే పాపం...... చాలా మెతక స్వభావుడు. ఈమె మాటలతో అతనికి మనఃశ్శాంతి యుండేదికాదు. ఇలాంటి మాటలతో వేగలేక ఓరాత్రి అధికముగా స్లీపింగ్ పిల్స్ వేసికొని శాశ్వతముగా లోకము వదిలేశాడు. ఈ సంఘటన చూచిన తరువాత ఇది వ్రాయాలనిపించింది.

మాతాలా! భర్తపైన ఎంత అనురాగముంటే మాత్రము అంత లోతు అపార్థాలు తీస్తే వ్వరు స్వభావులేమవుతున్నారో ఆలోచించండి. ఇలాంటి అపార్థాలకు తావివ్వకండి.

సుఖా

* * *

'అపార్థాలు—అనర్థాలు' అను వ్యాసము చాలా బాగుంది. ముఖ్యముగా పోట్లాటలు భార్యా భర్తల మధ్య ఎక్కువగా వస్తుంటాయి. కొంతమంది మగవాళ్లకు (భర్తలకు) తమ భార్యలను ఇంటి వాళ్లాడినా గూడ అపార్థాలు తీస్తారు. అటువంటి వారితో ఏమి చెసినా కష్టముగానే ఉంటుంది.

పి. సుబ్బలక్ష్మి (కె. వి. వర్మ)

* * *


29—1—65 సంచికలో శ్రీమతి చిత్రాంగదా రావు వ్రాసిన "అపార్థాలు—అనర్థాలు" పతివాడి వ్యాసమంతా చాలా సమంజసముగా ఉంది. వారు అన్నట్టు కారణాలు చిన్నవైనా, వివరిక ఎలాంటి పరిమాణానికి చేరుతాయో చాలా బాగా వివరించారు. వాటి అనర్థాలు చెప్పి అలాంటివారికి ఆత్మపరీక్ష చేసుకొనే అవకాశాన్ని కల్పించారు. గాని ఒక్కొక్కప్పుడు ఇద్దరిమధ్య ఉన్న అపార్థాలు కూడ అంతటితో ముగిపోడము చాలా కష్టం.

కుమారి హైమవతి (భువనేశ్వర్)

'రెండుసమస్యలు'

వ్యాసమును పూర్తిగా చదివితిని. తదుపరి ఒక సందేహము కల్గినది. అదియే తన ఆమె యదార్థమును దాపరికం లేక బైట పెట్టినందుకు చాలా సంతోషము.కాని 5వ పేరాలో నిస్సంకోచంగా "రిపోర్టు ఇవ్వాలి" అని వ్రాసిరి. ఆ రిపోర్టు ఇవ్వడంలో, రిపోర్టును తీసుకొనే అధికారి యొద్దకు పోవునప్పుడు ఫీజ్యాది ఎంతముల్లెతో (డబ్బు గల పర్సు) పోవలసినది తెలియజేయుట మరిచిరి కాబోలు!

మహానాడు పద్మావతమ్మ (పామిడి) ★





సంపెంగాలూ సన్నజాజులూ

అవసరాల రామకృష్ణారావు

జరిగిన కథ

మంజుల వివాహకారణంగా, ఆర్థిక అవసరాల దృష్ట్యా కొడుకుని కట్నం తీసుకొని పెళ్ళి చేసుకోమంటాడు తండ్రి; మొదట నిరాకరించినా చెల్లెలి పైగల ప్రేమతో తర్వాత సరే నంటాడు. కూతురి పెళ్ళి చూడాలని కుతూహల పడ్డ తండ్రి మరో అర్నెల్లకి తీరని కోరికతోనే కన్ను మూస్తాడు. తర్వాత మంజుల వివాహ మవుతుంది. ఆరేళ్ళు గడిచాయి. మంజు యీలోగా బియ్యే పట్టాతోబాటు నాలుగేళ్ళ మధురిమను కూడా పొందింది. అన్నయ్య వదినా పై దంపతు లిద్దరూ ఎమ్మే చదవటానికి పూనుకుంటారు. భర్తతో కాశీవెళ్ళి పరీక్షలు బాగా రాశానన్న తృప్తితో తిరిగివస్తూ అన్నయ్య సంసారం ఆందోళనకరంగా ఉండటం గమనిస్తుంది. భర్త పరీక్ష పాస్ కాలేకపోయినందుకు బాధపడుతుంది మంజు. వాళ్ళ సంసారంలో అపార్థాలు చెలరేగి వెళ్ళి పర్చుకుంటాయి. ఎం. ఏ. ఫైనల్‌కి వెళ్ళాలని ఉబలాటపడుతున్న మంజుకు ఆశాభంగం కలిగేలా ప్రవర్తిస్తాడామె భర్త. చివరికెలాగైతేనేం ఎమ్మే పాసైనా ఉద్యోగం చెయ్యనవే షరతుపై భర్తని ఒప్పిస్తుంది. కలతలతో కుంటుపడ్డ నారాయణ నిర్మలల సంసారాన్ని ఒకదారికి తెస్తుంది మంజు.

9

ఆయన స్నేహితుడి చెల్లెలు మధుర చాలా అందమైనదీ, చురుకైనదీ. చిన్నప్పుడు 'మధురా నగరిలో' అన్న డ్యాన్సు చాలా బాగా చేసేదిట. అందుకని ఆ అమ్మాయికా పేరు శాశ్వతమై పోయిందిట. రాగానే మా పాపని ముద్దెట్టుకుని 'ఈ పాప పేరు మధురిమా? బలే! ఇన్నాళ్ళకు నాకు ఒక పోటీ దొరికినందుకు ఎంతో సంతోషంగానైనా ఉంది.' వచ్చిన ఒకటి రెండు గంటల్లోనే మేము ఎన్నో సంవత్సరాలనుంచీ ఎరిగున్న వాళ్ళలా అయిపోయాం. ఏ మాట అనాలో ఏమాట అనకూడదో కూడా తెలియని వెర్రిపిల్లలా కనిపించింది మధుర. ఏడాదై ఏదో స్కూల్లో వర్కు చేస్తోందిట. ఎంతసేపయినా విసుగన్నది లేకుండా అలా మాటాడేస్తూనే ఉంటుందది. అలా మాటాడుతున్నప్పుడు బుర్ర తిప్పుతూ ఉంటుంది. దానితో పక్కని ఆమె కూడా ఉన్న ఆ పెద్ద జడ అటూ ఇటూ వూగుతూంటే చూడ్డానికి బలే తమాషాగా ఉంటుంది. అన్నిటినీమించి ఆమె కళ్ళతోటే మాటాడుతుందా అనిపిస్తుంది. 'ఇలాంటి పొడవైన మనిషి కూడా ఉండడం, అదెంత కాలం?' అనుకున్నాను. ఆ [illegible] శ్వరి కూడా రావడంతో మర్నాడు మెయిల్ ప్రయాణం స్థిరపరుచుకున్నాం.

మమ్మల్ని సాగనంపడానికి స్టేషనుకి ఆయనా నారాయణా, గోపాలం, కామేశ్వరీ, మధురిమా యిందరూ వచ్చేరు.

'హీరాలో మానాన్నగారికి తెలిసిన ఒకాయనకి రాశారు. ఆయన తప్పకుండా స్టేషనుకి వస్తాడు. మనకేంఫరవాలేదు' అంది మధుర.

'ఏం మధూ అత్తమ అల్లరి పెట్టవ్ కదూ?' అన్నాను నేను.

'మరేం ఫరవాలేదు నీఅమ్మాయి నీఛార్జి పుచ్చుకుంటుందిలే నీకన్న ఒక ఆకు ఎక్కువ చదివేరకమే' అంది కామేశ్వరీ నాకేదో దెబ్బకొట్టాలని.

'అలాగే ఉండాలి. మధురిమ కాలం నాటికి ఫారెన్ వెళ్ళి చదువుకురావడంకూడా సర్వ సాధారణమై పోతుంది. అందరం మెట్రిక్ తోటే ఆపుచెయ్యగలమా మరి?' అంది మధుర. కామేశ్వరి మెట్రిక్ దాకానే చదువుకొందని ఆమెకు తెలీదు. 'ఇదిగో యిందుకే నేను రానన్నది. మీ ఆవిడ ఎలాంటి మాటిపోటి మాటలనిపిస్తూందో చూసేవుట్రా తమ్ముడూ? చదుకోనివాళ్ళంటే ఆవిడకు పురుగుతో సమానం' అంది ఆయనేం మాటడక పోతే యిటు తిరిగి 'చదువుకుని మీరు ఉద్ధరించిందేమిటి? లెద్దూ?' అంది నేను వారిస్తున్నా వినకుండా మధుర జవాబు చెప్పింది.

'చదువుకున్నందువల్ల ఏంలాభం ఉన్నాలేక పోయినా సవ్యంగా మాట్లాడ్డమేనా వస్తుంది' కామేశ్వరి మొహం మరింత చిన్న బోయింది. ఆమె ఆలోచించుకుని జవాబు చెప్పేలోగా రైలు కదిలింది. ఏమిటో జరిగిన తతంగమంతా అశుభంగా తోచింది నాకు. ఆయనతో ఎన్నో చెబుదామనుకున్నాను. టైమే లేకపోయింది. వీళ్ళందరిలో వీలే లేకపోయింది.

రైలు స్టేషను దాటేక ఆమెతో అన్నాను.

'అలా తొందరపడి ఒకరి మనసు నొప్పిస్తే మనకు కలిసి వచ్చే దేమిటి మధురా?'

'నేనన్న మాటలో తప్పేముంది? అయినా ఆవిడ మాత్రం అలా మాట్లాడ్డం ఏం బాగుంది? మనం తమతో పోటీ కొస్తున్నామని మొగాళ్ళు దుఃఖపడితే అర్థముంది. మనలో మనమే ఓర్వలేక పోతేయెలా?' ఆమె భావావేశంతో గట్టిగా మాటాడుతూంటే నాకు ఆశ్చర్యం వేసింది.

'ఇలాంటిదానివి ఉద్యోగం ఎలా చేస్తున్నావమ్మా?' అన్నాను.

'ఏం మన మంచి మనకుంటే ఎవళ్ళేం చేస్తారు? ఇంతకీ ఎవళ్ళేమన్నా మనం లెక్కచేసే దేమిటి గనక?' ఆమె విశ్వాసాన్ని మెచ్చుకోవలసిందేగాని యింతటి విశృంఖలత్వం ఆడవాళ్ళకు అవసరమా అనిపించింది.

నిజానికి స్టేషనుకి రమ్మని రాయడం సరైన మర్యాద కాదు. వీలైతే దారిలో దిగి ఒకపూట ఉండి వెళ్ళడం మంచిదేమో గాని వచ్చేటప్పుడల్లా స్టేషనుకి రమ్మంటే వాళ్ళకి వేళలు కుదరక యిబ్బంది పడవచ్చు. వచ్చినవాళ్ళు ఉత్తి చేతులతో ఎలాగా రారు. అది పుచ్చుకోడం మనకి కష్టం కలిగించవచ్చు. అయినా యిష్టమైన వాళ్ళని అటూ యిటూ కొంచెం కష్టమైనా చూడాలని ఉంటుంది. అన్నయ్యని రమ్మని రాశాను, వదిన్ని చూసి ఆరునెల లైంది. ఆఖరికి ఆమెనైనా పంపమని రాశాను. వదిన ఒక్కర్తే వచ్చింది. నా కిష్టమని మినపరొట్టె కూడా తెచ్చింది. 'ఉత్తి చేతుల్తో రావుగదా ?'

'మరొకర్తి మరొకర్తి అయితే ఏం చేద్దునో! సాక్షాత్తూ ఆడపడుచువి. ఏమయినా తేడా వస్తే మా అన్న నన్ను బతకనిస్తారా ?'

'వాడేడీ ?'

'ఇవాళ వాళ్ళ ఆఫీసు ఇన్‌స్పెక్షను అవుతోంది.

'పోనీ మా అల్లుడుగాడో ?'

'అలక పానుపుమీద ఉన్నాడు మూడు చక్రాల సైకిలు కొనిస్తానని నువ్ దగా చేశావ్‌గా !

అదే స్వరం అవే కబుర్లు. మనిషి మాత్రం కొంచెం చిక్కినట్టు కనిపించింది.

'చిన్నారికోసం బెంగెట్టుకున్నావా వదినా ? చిక్కిపోయి బాగా సన్నపడినట్టున్నావ్.'

'నీ కళ్ళకు నే నెప్పుడూ అలాగే కనిపిస్తాను. నీ అభిమానం అలాంటిది. నా లావు తగ్గడం ఈ జన్మలో జరిగేపని కాదు. సరి. దానికేం—మా కోడలు బాగా చదువుకుంటోందా ? ఏం, బియ్యే చదువనా, ఎమ్మే చదువనా' 'మా అమ్మాయికి పరీక్షలు గనక యిక్కడ ఉంచేస్తున్నాను' అని రాస్తావ్?'

'అబ్బ. ఈ పరీక్షల చదువుతో బుర్ర వేడెక్కిపోతోంది వదినా .... ఎప్పుడైపోతాయా అనిపిస్తోంది. వస్తూ యిక్కడే దిగిపోతాను. నువ్వు వెళ్ళమన్నదాకా పోను.''

'అలాగే, నువ్వు తినే తవ్వెడు బియ్యపు అన్నానికీ మేం తట్టుకోవద్దూ ?' రైలు కదిలింది.

'మొత్తమ్మీద గడుసుదానివి. ఎందుకలా ఉన్నావంటే చెప్పలేదుకదూ ?'

'నీకంటే గడుసు ఘటాన్నంటావా ?'

రైలు కదులుతూంటే మధుర వచ్చి ఎక్కింది. చేతిలో మల్లెపూలు, ద్రాక్షపళ్ళు స్వీట్సు. నేను కిటికీలోంచి చూశాను. నలుగురు ఆడవాళ్ళూ, యిద్దరు మొగాళ్ళూ 'టా టా' చెబుతున్నారు.

'క్షమించండి. మిమ్మల్ని వాళ్ళకి పరిచయమే చెయ్యలేదు. నిజం చెప్పాలంటే మీమాటే మరచిపోయాం. వాళ్ళందరూ బియ్యేలో నా క్లాసుమేట్సు'

అంది నా తల్లో పూలచెండు పెడుతూ.

'నేను మాత్రం ? మా వదిన వచ్చిన ధోరణిలో నువ్వెక్కడున్నావో కూడా చూడలేదు. ఇదిగో యీ మినపరొట్టె కొంచెం రుచి చూడు.'

'ఆ పొట్లంలోది మినపరొట్టా ? చెప్పరే కారు ? నాకు చాలా యిష్టం ఏదేదీ ?' గబగబా పొట్లాం విప్పి మూడొంతలు తనే తినేసింది. అంత చనువుగా తినేస్తుంటే నాకు చాలా ముచ్చటేసింది.

'కాడ్‌బెరీస్ చాకలెట్సంటే నా కిష్టమని మా 'మనో' తెచ్చింది. మీరొకటి రుచి చూడండి.'

నే నందుకుని నోట్లో వేసుకున్నాను. తరువాత సంచీలోంచి చక్కెరకేళీ అరటిపళ్ళు తీసింది. నాకూ యిచ్చి తనూ తింది. ఇన్ని మంచినీళ్ళు తాగి 'అమ్మయ్య' అంది గుండె రాసుకుంటూ.

'అదేమిటి మధురా ?' అన్నాను.

'రాత్రి ప్రయాణం. కడుపునిండా తినేశాను. మందైనా తెచ్చుకోలేదు. నిజంగా నాకు బుద్ధిలేదు. నాన్నగా రన్నది నిజమే' అంది. ఆమెకు కొద్దిగా ఆస్తమా ఉందిట. ఆ రాత్రి నిద్ర పట్టడం కష్టమట. మొత్తానికి నాకు మంచి సాయమే దొరికినట్టుంది ! ఇంకాస్సేపటికి ఆ అమ్మాయి దగ్గడం ప్రారంభించింది. అలా దగ్గుతూంటే కాశీలో ఇంకా చలి ఉంటుందని ఆయన సంచీలో పడేసిన 'కాఫ్ సిరప్' జ్ఞాపకానికి వచ్చింది. అది రెండు చెమ్చాలు యిచ్చాను. అది తాగి నెమ్మదిగా నా తొడమీద బుర్రపెట్టి పడుకుంది. కాస్సేపటికి ఆ అమ్మాయి దగ్గు నెమ్మదించింది. ఇంకో పది నిముషాల్లో నిద్రపోయింది కూడా.

'అబ్బ రాత్రి ఎంత బాగా నిద్ర పట్టిందండీ' అంది బారెడు పొద్దెక్కాక లేచి. నా రెండు చేతులూ పట్టుకుంది.

'మీరే లేకపోతే ఆ రాత్రి నే నేమైపోదునో ! ఎంత మంచివారండీ మీరు ! మీ రుణం ఎలా తీర్చుకోను.'

'అంత సులువుగా తీరదు ఈ రుణం. ఈ డాక్టరు ఫీజు చాలా ఎక్కువ.'

'ఏమిటేమిటీ ?' అంది నవ్వుతూ.

'మీ అన్నయ్య నిన్ను నాకు అప్పజెప్పేరు. మళ్ళీ తిరిగి వారికి అప్పజెప్పేదాకా నేను చెప్పినట్టు వినడమే !'

'ఏమో అనుకున్నాను, బలేవారండీ మీరూ !'

'ఇంకా ముందు ముందు మరీ ఘాటయిన దోసు ఇస్తాను జాగర్తగా ఉండు.'

'అలా అయితే గొలుసులాగి యిక్కణ్ణుంచే పారిపోతాను బాబూ ! చదువూ వద్దు, చట్టుబండలూ వద్దు.' ఈ అత్తగారితనం నేను వోర్చలేనండోయ్.

'నిజమే, నువ్వు చదువుకోడానికి వచ్చిన దానిలా నా కెక్కడా కనిపించడంలేదు.'

ఇలాంటి కబుర్లతో ఏమాత్రం ప్రయాణం చేసినట్టే అనిపించలేదు మాకు. కాశీ స్టేషనులో సామాను దింపించి లెక్క చూసుకుంటున్నాం. మధుర అంటోంది ఎవరితోనో,

'ఏమండీ, వచ్చారా మీరు, వస్తారో రారో అనుకున్నాను !'

నేను తలెత్తి చూశాను. తెల్లగా, పొడుగ్గా ఉన్న ఒకతను 'నమస్కారమండీ' అన్నాడు. నేను ప్రతి నమస్కారం చేశాను. ఈయన కేశవరావుగారని, యిక్కడ యూనివర్సిటీలో రిసెర్చి చేస్తున్నారు. నాకు ఇంటర్మీడియెట్‌లో క్లాసుమేటు ఈవిడ మంజులగారని ....' నన్ను పరిచయం చేసింది.

'ఈవిడ లేకపోతే నే నెంత యిబ్బంది పడుదునో. నాకు హిందీ రాదు. చెప్పకేం, ఇంగ్లీషూ అంత సరిగ్గా రాదూ'

'మళ్ళీ కలుస్తానుగా' అని అతడు వెళ్ళిపోయాడు. దారిలో టాంగా నడుస్తూంటే మధుర 'అయ్యో, రైల్లో నా ఫ్లాస్కు మరచిపోయానండీ' అంది హఠాత్తుగా.

'ఇంట్లో మందు మరచిపోయావు. రైల్లో ఫ్లాస్కు మరచిపోయావు. వెళ్ళేలోగా అంతకన్న ముఖ్యమైనదేమీ యిక్కడే పారేసుకోవుగా !' అన్నాను నవ్వుతూ.

వాకబు చెయ్యగా క్రిందటేడు మేము దిగిన తాతగారింట్లో తగినంత ముందుగా రాయకపోవడం చేత ఖాళీలు లేవని తెలిసింది. అదిగాక ఆయన కూడా లేకుండా నాకు అటువైపు వెళ్ళడానికి మనస్కరించలేదు. కేదార్‌ఘాట్‌లో మరొక యింట్లో ఆ పది రోజులకీ ఇరవై అయిదు యిచ్చేటట్టు మాట్లాడుకుని దిగేం. వాళ్ళూ తెలుగు



[illegible] ఉస్మానియా యూనివర్సిటీలో [illegible] వాళ్ళు కూడా అక్కడే చేసేవాళ్ళం. మాతోపాటు పరీక్షలకని చదువుకోడానికి వచ్చినవారు మరో ముగ్గురు మొగవాళ్ళు మాకు ఎదురు గదిలో ఉండేవారు. సాయంకాలం అయేసరికి అందరం పైన డాబా మీదకు వెళ్ళిపోయేవాళ్ళం.

'మర్నాడు పొద్దుట తెల్లారేసరికల్లా కేశవరావు ప్రత్యక్షం.

'మేం యిక్కడున్నామని మీ కెలా తెలిసింది?' అని అడిగింది మధుర.

'వెలుగురేఖని ఆధారంగా తీసుకుని వచ్చేశాను' అన్నాడతడు.

మధుర కిలకిల నవ్వింది.

'అంతగా వెలిగిపోతున్నానటండీ ?'

'అనుమానమా ?' మళ్ళీ యిద్దరూ నవ్వేరు.

'యూనివర్సిటీ చూద్దురుగాని, రాకూడదూ ?'

'ఓ, అంతకంటేనా, ఎవరేనా పిలుస్తారా అని చూస్తున్నాం. పదండి మంజులా' అని మధుర నన్ను బలవంతం చేసింది.

'ముందు కూడు నేనవన్నీ చూసినదానమ్మా. అయినా పరీక్షలు ముందు పెట్టుకుని విలువైన కాలం యిలా పాడుచేసుకుంటారా ?'

ఆమె నా మాట వినే ధోరణిలో లేదు. మరింత ట్రిమ్‌గా ముస్తాబై అతనితో బయలుదేరింది. ఆ వెళ్ళడం వెళ్ళడం మళ్ళీ మధ్యాహ్నం మూడు గంటలకిగాని రాలేదు.

'కేశవరావు చాలా మంచివాడు ఏమో అనుకున్నాను. ఎన్ని చూపించాడో, ఎన్ని సంగతులు చెప్పేడో అల్లా చెప్పలేం" అంది మెడా జెడా ఎడా పెడా తిప్పుతూ.

'చెప్పకు. వినడానికి ఇక్కడెవరికీ టైమూ, ఓపికా రెండూ లేవు. తెలియని వూళ్ళోకి ఒక్కర్తివీ వెళ్ళేవేగదా.'

'అదేమిటండీ, కేశవ కూడా ఉన్నాడుగా, అతడు నన్ను అయిదు నిముషాలు వదుల్తేగా, నాకేం బాధ ?'

'ఉంటే ? భోజనానికేనా రావాలనీ, అలా చెప్పి వెళ్ళకపోడం పొరపాటనీ కూడా నీకు తోచలేదన్న మాట ?'

మధుర గుడ్ల నీరు గ్రక్కుకుంది. అంతట్లో నవ్వు, అంతట్లో ఏడుపు మొత్తానికి విచిత్రమైన మనిషి.

'ఆడదాని బ్రతుకంత అధ్వాన్నపు బ్రతుకు లేదు. మీరూ ఇలా అంటారనుకోలేదు'

'అవన్నీ తరువాత ఆలోచిద్దాంగాని, వచ్చిందగ్గర్నుంచి నువ్వు ఒక్కమారూ పుస్తకాన్ని ముట్టుకున్న పాపాన పోలేదు మనం ఇక్కడికెందుకొచ్చామో ఆ విషయం మాత్రం మరచిపోకు. ఇంకా నీకు చెప్పలేకపోనుగాని నీవల్ల నా టైం అనవసరంగా పాడవుతోంది. చదువు, చదువు'. మధుర అయిష్టంగా పుస్తకం తీసింది.

నావి ఫైనలు పరీక్షలు గనుక మధ్యాహ్నం రెండింటినుండి అయిదింటివరకు జరిగేవి ఆ అమ్మాయిది ప్రీవియస్ కనుక పొద్దుట ఏడు నుండి పది వరకు జరిగేవి. ఈవిధంగా బాగా తేడా ఉండడంవల్ల ఆమెను నేను రాత్రిపూట తప్ప కలుసుకోడానికి అట్టే వీలులేక పోయేది. ఇంచుమించు రాత్రి తెల్లవార్లూ మే మిద్దరమే కాక మిగిలిన ముగ్గురు ప్రీవియస్‌కి వచ్చిన తెలుగు విద్యార్థులూ కలసి చదివేవాళ్ళం. మాకు రాత్రివేళ 'టాయ్' అదీ కావలసి వచ్చినప్పుడు వారిలో మురళీకృష్ణమూర్తి అనే ఆయన తెచ్చి యిచ్చేవాడు.

సంపెంగలూ సన్నజాజులూ

పరీక్షకూ పరీక్షకూ మధ్య ఆ ఏడు ఒక్కొక్క రోజూ, రెండేసి రోజులూ శలవు లొచ్చాయి. ఏ శలవునాడూ మధుర పగలల్లా ఇంటిపట్టున ఉండేదికాదు. హాస్టలులో తెలిసిన తెలుగువాళ్ళు కనబడ్డారనీ, వాళ్ళతో ఎస్సేలు డిస్కస్ చేసుకోడానికి వెడుతున్నాననీ చెప్పేది. తరచు ఆవిణ్ణి తీసికెళ్ళడానికి కేశవరావు వచ్చేవాడు. నా చదువు ధ్యాసలో పడి నేనీ రాకపోకల్ని అంత తీవ్రంగా పరిశీలించలేదనే చెప్పాలి. అదిగాక ఆమె చదివి ఉద్యోగం చేసుకుంటున్నదాయె. ఏమయినా వాళ్ళ చనువూ, స్నేహమూ నాకు కొంత ఆందోళనకరంగానే ఉండేది. ఒక శలవునాడు ఉదయపువేళ నేను గదిలో కూచుని 'స్క్రెడ్ ఉడ్' చదువుతున్నాను. మధుర అప్పటికే వెళ్ళిపోయింది.

ఎల్లయ్య : ఏరా మరీ అంత నీరసంగా ఉన్నావ్? డాక్టర్ని చూడక పోయావా!

పుల్లయ్య : డాక్టర్ని చూస్తూనే ఉన్నా నెలరోజుల్నించీ కానీ ఆయన ఈ రోజే బిల్లు చేతికిచ్చాడు.

జి. యల్. కాంతారావ్ (గుంటూరు)

'ఏమండీ, మీతో వచ్చినావిడ మీ చెల్లెలా ?'

తలెత్తి చూశాను. మురళీకృష్ణమూర్తి. దూరముగా వాకిమీద కూచున్నాడు.

'మిమ్మల్ని డిస్టర్బ్ చేస్తున్నానేమో వెళ్తాను' అని వెళ్ళిపోబోయాడు. అప్పటికే చదువుతున్నది అర్థంకాక నాకు చిక్కగా ఉంది. పుస్తకం ముడిచేశాను.

'కూచోండి, అయినవరకూ పేపర్లెలా రాశారు?'

'ఫరవాలేదు ప్యాసవుతాను. నే నిందాక అడిగిందానికి జవాబు చెప్పేరేకారు. ఆవిడ మీ చెల్లెలా ?'

'అవును' అన్నాను ఇంకేమనాలో తోచక.

'అంటే ? మీరు నాకెలా అక్కగారో అలాగా ?' ఆశ్చర్యపోతూ అతనివైపు చూశాను. మొత్తానికి ఘటికుడే.

'ఆమె నాకు చెల్లెలు కాదని మీకు అనుమానం ఎందుకొచ్చింది ?'

'నిజంగా చెల్లెలయితే విచ్చలవిడిగా ఆమె నలా వదిలెయ్యరుగా !'

నాకు చాలా కోపమొచ్చింది వీడి కెందుకు మధ్య?

'ఇలా మాట్లాడ్డం మీ కనవసరం అనుకుంటాను. ఇక మీరు ....'

'వెడతాను' అంటూ ఆగి మళ్ళీ అన్నాడు.

'మిమ్మల్ని కూడా నేను తప్పుగా [illegible] కున్నానన్నమాట. క్షమించండి.'

'ఆగండి. మీరు చెప్పదల్చుకున్న దేదో పూర్తిగా చెప్పి మరీ వెళ్ళండి.'

'నేనే తొందరపడ్డానేమో .... కూచోండి' అతడు కూచున్నాడు.

'మీతో యిలా మాట్లాడే అవకాశం కోసం రెండు మూడు రోజుల్నుంచి చూస్తున్నాను. అందుకనే వాళ్ళిద్దరూ విశ్వనాథ్ గర్ల్సుకి వెళ్ళడం చూసి యిలా వచ్చాను. ఆ అమ్మాయి మంచికోసం మీలాగే సంబంధం లేకపోయినా గిలగిల కొట్టుకునే మరో ప్రాణి ఉందన్నమాట మరచిపోకండి.'

'మధుర గురించి మీ కెందు కంత ప్రత్యేక శ్రద్ధ ?'

'మీ ప్రశ్నకు అంత తేలికగా జవాబు చెప్పలేను. ముఖ్యంగా యిక్కడికి వచ్చిన ఒకటి, రెండు రోజుల్లోనే సభ్యతతో కూడిన మీ ప్రవర్తన నేను మీ తోడబుట్టిన వాడిననే తీయని భావన కలిగించింది. ఇంతవరకు వచ్చాక జరిగిందంతా చెప్పకుండా ఉండలేను'

కృష్ణమూర్తి మాటలు నాలో అనేక ఆలోచనలు రేకెత్తించాయి. అతడు చెప్పుకుపోతున్నాడు.

* * *

'మా చెల్లెలు ప్రభ చాలా చక్కగా ఉండేదండీ. ఈ మధురగారు ఇదో రకం అందం అది యింకా బాగుండేది అనుకుంటాను. రకరకాల అలంకరణలు చేసుకున్న కొద్దీ దాని సౌందర్యం ఇనుమడించేది. అమ్మ ఉంటే దాన్ని బాగుచేసేదేమో గాని నాన్న మాత్రం చేజేతులా నాశనం చేశారు పదిమార్లు దాన్ని మొహం ఎదురుగుండానే పొగిడి ఆమె ఆలోచనలూ, ఆశలూ ఆకాశాన్ని అంటేలా చేశారు. 'ఏమేవ్ ప్రభా, నీకోసం ఐ. ఏ. ఎస్. దిగొస్తాడా, పి. హెచ్ డి ఎగిరొస్తాడా ?' అనేవారు నాన్నగారు. 'పో నాన్నా నేను పెళ్ళి చేసుకోను' అనేది. ఇది ఏ అమ్మాయి అయినా అనే మాటే. కాని అమాటే శాశ్వతమూ, నిజమూ అయిపోతుందని కలలో కూడా అనుకోలేదు !'

'ఏం, ఏమయింది ?'

'అది వూహించలేనంత కష్టమైంది ఏమీ కాదు దిక్కులేని కొందరు చెడు తిరుగుళ్ళు తిరిగి పాడైపోవడం ఎక్కడైనా ఉంది దాని సంరక్షణలో ఇద్దరం ఉండి కూడా బొత్తిగా పనికిమాలినవాళ్ళం అయిపోయాం. సరే, అట్టే టైం వేస్టు చెయ్యకుండా జరిగింది చెబుతా వినండి. నేను బియ్యే ఫైనలియర్‌లో ఉన్నప్పుడు ప్రభ ఫస్టియరులో ఉండేది చదువు తప్పించి మిగిలిన అన్ని కార్యక్రమాలూ తనవే ముఖ్యంగా ఫైన్ ఆర్ట్స్ ఎసోసియేషన్ లేడీ రిప్రెజెంటిటివ్‌గా ఎన్నిక అయినప్పుడు అదొక మహారాణీ పదవిగా ఆమె విర్రవీగి పోయింది. ఆ ఏడు ఆంధ్రాభ్యుదయ వారాలలో తలపెట్టిన కన్యాశుల్కం నాటకంలో ఆమె మధురవాణి వేషం వెయ్యడానికి ఒప్పుకున్నదని తెలిసినప్పుడు నేను పడిన బాధ చెప్పనక్కరలేదు. అందులో మన కాలేజీలు ఎంత బాగా నడుస్తున్నాయో మీకు చెప్పనక్కర్లేదు. లెక్చెరర్లని చెప్పనివ్వరు, లేడీ స్టూడెంట్స్‌ని బతకనివ్వరు. తలవంచుకుని వెనుకకు రావడమే యిలాంటి చోట

ప్పాను. కాలేజీలో చదువుకుంటున్న, వయస్సులో ఉన్న అబ్బాయిలూ అమ్మాయిలూ సరాసరి స్టేజీ ఎక్కి 'అడిగిన దానికి చెప్పి...' అని 'లెయ్' మని గెంతడం సహజత్వానికి సహస్రయోజనాల దూరంలో ఉండే సినిమాలకు, నవలలకూ మాత్రమే పరిమితం. వద్దని నేనెంత చెప్పిచూసినా వినక పోతే నాన్నతో చెప్ప

సిరి పెంగలూ సన్న జాజులూ

బోయాను. నా కంటే ముందే అది నాన్నతో చెప్పాకుంది.

'చూశావా నాన్నా వీడి ఏడుపూ? ఎంతసేపూ పుస్తకంలోనే పడి కొట్టుకు పోడం అందరికీ చాత గాదుగా! ఇంతకీ నాటకంలో వేషం వేస్తే వచ్చిన నష్టమేమిటీ అంటా? రంగస్థలం ఎక్కిన వారంతా రంగసానులేనా?'

'ఒకళ్ల సంగతి మనకెందుకు తల్లీ! మన సంప్రదాయం మనది. రేప్పొద్దున ఏమైనా తేడా పాడా లొస్తే యిక నీకు పెళ్లవడమంటూ ఉంటుందా?'

అని చెప్పలేక పోయారు నాన్న. ప్రేమ గుడ్డిదయితే అభిమానం అంధకారం కదా! కానినాన్నగారికి నాకూ ఆ విషయం అర్థం చేసుకోవటంలో సహస్రాంతం ఉంది. తోటి సోదరీమణులకి సోదరవిద్యార్థులు ఎంత గౌరవం యిస్తారో నాకు తెలిసినంత వరకూ ఆయన కెలా తెలుస్తుంది? ఇంకో యిన్ని దుష్ఫలితాలు జరిగినా 'సహవిద్య' కు వ్యతిరేకంగా ఏలాన ప్రయత్నాలు జరగవు. తల్లిదండ్రులలో వినుకుట్టరు. కానియ్యండి, లక్షలకొద్దీ బలి అయినప్పుడు తప్ప జనంలో జాగృతి కలగక పోడం సర్వ సాధారణం.

చెప్పేదేమిటంటే ఆఖరికి ఆనాటకం పోలీసుల సహాయంతో పూర్తి చెయ్యవలసివచ్చింది. దొంగ తుమ్ములు, కుక్కకూతలతోసహా తోటి విద్యార్థుల్ని ప్రభ గురించి చేసే అతి నీచమైన విమర్శలు వినలేక నాటకం సగంలో యింటి కొచ్చేశాను. ఆ తరువాత వచ్చిన పొగడ్తలు తలతీసేశాయనుకుంటాను. 'నిజంగా మీరు చివరి దాకా వేస్తారా, వెయ్యగలరా అనిపించింది నానా అల్లరీ చేసిన వెర్రివెధవలు వాళ్లే సిగ్గు పడి పోయి ఉంటారు. మీధైర్యం మెచ్చుకో దగ్గదండీ విద్యుత్ప్రభాదేవిగారూ!'


'మొదటి నాటకంలోనే మీరింత ప్రతిభ ప్రదర్శిస్తారని ఎవరూ కలలో అయినా అనుకోలేదు. పదేసేళ్ల బట్టి యాక్టు చేస్తున్న సినిమా తారల్ని మూశాంగాని...అబ్బే!'


'అంతగొడవలో ప్రాంప్టింగ్ అందక మీరేం అడ్డదిడ్డం చేస్తారో అని హడలి చచ్చాం. మీపోర్షన్ కాక నాటకం అంతామీకు కంఠతా వచ్చునని మాకేం తెలుసూ?'

'నాటకంమాటకేంగాని మీది చాలా ఫొటో జెనిక్ ఫేస్ అండీ. మీరు పైకి రావడం యిక్కడ కాదు. వెండితెర మీదే మిమ్మల్ని చూడాలి.' ఇలా వందలూ వేలూ ప్రశంసలు. ఈవిధంగానైనా దాన్ని వలకరించి తృప్తి చెందుదామని వేల లెక్కని వెర్రి కుంకలు ముందు కొస్తున్నారని నేనంటే ఆదేమం టుందో ఎవరైనా ఊహించవచ్చు. ఈ పొగడ్తల వల్ల అందరి కంటె ఎక్కువ నష్టపోయింది మానాన్నగారు. ఆయన గవర్నమెంటు ఉద్యోగి కాబట్టి ఆ సభకు అధ్యక్షతవహించిన కలెక్టరుగారు ప్రభను పొగడక తప్పలేదని ఆయన గ్రహించినట్టు కనపడదు. ఆనీడు దానికి అన్నిటిలోనూ కనీసపు మార్కులు వచ్చినప్పుడు ఇదింక చదవడం వల్ల నష్టమేగాని లాభం లేదని నేను చెబుదామని నాన్నగారి దగ్గరకు వెళ్లేను. నేను మాటాడకుండా నానోరుమూత పడేలా ఆయనే మొదలెట్టేరు. 'మాశాపుత్రా అబ్బాయి' మన ప్రభ మార్కులు! అవతల నాటకాల్లో మెప్పు సంపాదిస్తూ యివతల చదువులో కూడా ఈ మాత్రంగానైనా ఉందంటే మనకి గర్వకారణం. నిజంగా మనయింటికి ఎప్పటికయినా ఖ్యాతి తెచ్చేది, అదే.' అవును. మా యింటికీ, మావంశానికీ తీరని అపఖ్యాతి తెచ్చింది విద్యుత్ప్రభే. వివేకంలేని స్వేచ్ఛాస్వాతంత్ర్యాల వలన ఎంతవరకూ నష్టపోవాలో అంతా నష్టపోయింది. ఫ్రండ్సుతో ఎక్స్కర్షన్ కని మెడ్రాసు వెళ్లిన మా చెల్లెలు మళ్లీ రాలేదు!'

'ఏమైందీ?' అన్నాను నేను ఆత్రుతగా.

(సశేషం)





అక్కినేని నాగేశ్వరరావు

19-2-1965 శుక్రవారం మొదలు
25-2-1965 గురువారం వరకు.

మీ	మే	వృ	మి
	గు	రా	
ర బు శు	వారఫలం	మహేష్	
శ			
	కే		చం కు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం అంత బాగా ఉంటుందని ఆశించ డానికి అవకాశంలేదు. ఆదాయం మామూలుగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడుతాయి. భారీ ఎత్తున చేసే వ్యాపారాలు ప్రారంభించడానికి సమయంకాదు. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో మీరు కొత్తవారి పోటీని ఎదుర్కోవలసి ఉంటుంది ఉద్యోగంలో వారం ప్రారంభంలోనే చికాకులు కలిగి వారాంతా నికి సర్దుకొంటాయి. కోర్టు వ్యవహారాలు అను కూలంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సాటి వారితో మాట పట్టింపులు రావచ్చును. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి మృగ 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మామూలుగా జరిగిపోతాయి గాని యితరుల వ్యవహారాలో కొంచెం శ్రమ పొందవలసి వస్తుంది. వ్యాపారంలో కొన్ని అవకాశాలు ఆకర్షణీయంగా కనిపిస్తాయి గాని, ముఖ్యమైన వ్యవహారాలు ప్రారంభించడానికి ఇది సమయంకాదు. వృత్తిలో గౌరవం బాగా ఉంటుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో ఒడుదుడుకులు రావచ్చు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాలు బలహీనపడే సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ పనికి రాదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో యితరుల కారణంగా భేదాభిప్రాయాలు వస్తాయి. బంధు వర్గాల్లో గౌరవం లభిస్తుంది.

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు, 1, 2, 3 పా)

ఈ వారం వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు. మీరు స్వంతంగా చేసే వ్యాపారాల కంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిరీత్యా వారం ప్రారంభంలో చేసే ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంత వరకు లాభిస్తాయి. ఉద్యోగంలో ఈ వారాంతంలో సాటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన అనవసరమైన చికాకులకు గురి కాగలరు. స్థిరాస్తి వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉన్నా కొంచెం బల హీనత కన్పిస్తుంది. వారాంతంలో సంతోషకర మైన వార్తలను వింటారు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈ వారం అన్ని వ్యవహారాల్లోను జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వ్యాపారంలో కొన్ని చికాకులు వచ్చేటట్లు కన్పిస్తాయి గాని మీ సమయ స్ఫూర్తి వలన వాటిని అధిగమించగలరు. వృత్తిలో ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాలు కూడా వ్యతిరేకత ఏర్పడవచ్చును. మీకు సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు అందడం వలన వారం మధ్యలో మీ పరిస్థితి కొంచెం బాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో ప్రయోజనం గల బాధ్యతను వహించవలసి వస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. సంతానానికి కించిదనారోగ్యం చేయవచ్చును. సంఘ సేవికలకు మంచి సమయం.

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

వృత్తి వ్యాపారాల్లో ఫలితం సామాన్యంగా ఉన్నా చేతినిండా పని మాత్రం ఉంటుంది. వ్యాపారంలో మీరు అనుక్షణమూ కృషిచేస్తే తప్ప ఏ వ్యవహారం లోనూ ప్రయోజనాన్ని పొందలేరు. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిది కాదు. ఈ వారం మీరు జరిపే వ్యవహారాల వల్ల కొంత డబ్బు చిక్కుబడి పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. బంధువుల వ్యవహారాల్లో జోక్యం చేసుకొనవలసి వస్తుంది. వృత్తిలో ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం యిదివరకటి కంటే బాగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి.

కన్య :

(ఉత్తర 2, 3 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈ వారం చిత్రంగా ఉంటుంది. కొన్ని వ్యవహారాలు మీరు ఎంత ప్రయత్నించినా నెరవేరక పోవడం మరికొన్ని వ్యవహారాలు వాటంతట అవే నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. వృత్తి వ్యాపారాల్లో మీరు ఎంత మంచిగా ప్రవర్తించినా అది ఇతరులకు చెడుగానే కన్పిస్తుంది. ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం మంచిది కాదు. ఉద్యోగంలో కొంతమంది వ్యక్తులు పని గట్టుకుని మీమీద దుష్ప్రచారం చేయడంవలన మానసికాందోళన కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో మాత్రం అనుకూల పరిస్థితి ఏర్పడు తుంది. కొంచెం అనారోగ్యం చేయవచ్చును.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాలు అను కొన్నట్టుగా నెరవేరతాయి. బంధుమిత్రులను కల్సు కొంటారు.

> **ఈవారం ధరలు**
>
> అపరాల ధరలు కొంచెం తగ్గవచ్చును. బెల్లం ధర వారం ప్రారంభంలో తగ్గి వారాం తానికి పెరుగుతుంది. చింతపండు ధర పెరగ వచ్చును. నూనె, నువ్వుల ధరలు తగ్గే సూచ నలు ఉన్నాయి. వస్త్రాల ధరలుపెరుగుతాయి.

తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా)

ఈ వారం గత వారంకంటే అనుకూలంగా ఉన్నా విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవ కాశం లేదు. వ్యాపారంలో మీరు యిదివరకు ప్రారంభించిన వ్యవహారాలను యిప్పుడు పూర్తిచేయ గలరు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాల్లో అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో సాటి వారితో పోటీ తగ్గుముఖం పడుతుంది. ఉద్యోగంలో వారాంతంలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందక పోయినా మీ కార్యక్రమాలను అన్నింటినీ ఏదో ఒక విధంగా నెరవేర్చుకొన గలరు. సాహిత్య వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు రావచ్చును.

స్త్రీలకు—శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. పుణ్యకార్యాలు చేస్తారు. సాటివారితో మాట పట్టింపులు రావచ్చును.

వృశ్చికం :

(విశాఖ 4–వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వృత్తి వ్యాపారాల్లో క్షణం కూడా విశ్రాంతి లేకుండా కృషి చేయవలసి వస్తుంది. కాని తగిన ప్రతిఫలం లభించడంవలన ఈ వారం సంతృప్తి కరంగానే ఉంటుంది. వారం మధ్యలో మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా, కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించ వచ్చును. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు గాని వారి ప్రయత్నాలు ఫలించకపోవచ్చును. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. అలంకార వస్తువులు కొంటారు.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తి వ్యాపారాల్లో కేవలం అధికాదాయాన్నే కాకుండా సాటివారిలో మేటితనాన్ని కూడా పొందగలరు. వ్యాపారంలో మీరు యిదివరకు ఎంత ప్రయత్నం చేసినా నెరవేరని వ్యవహారాలు కూడా యిప్పుడు నెరవేరతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభించగల సూచనలు ఉన్నాయి. ఇటువంటి అమూల్యమైన సమయాన్ని అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని వ్యర్థం చేసికొనే ప్రమాదం ఉంది. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి,

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. బంధు వ్యవహారాల్లో అనుకూల వార్తలను వింటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ప్రపంచం దృష్టిలో ఈ వారం మీకు యోగవంతమైనదే కాని, మీకు మాత్రం అంత సంతృప్తికరంగా కన్పించదు. ఎప్పుడూ పదిమంది మీతో తిరగడం అందరూ మీ మాటకు ఓహో అనడం జరుగుతుంది కాని దానివల్ల మీకు ఫలితం ఏమీ ఉండదు. వృత్తి వ్యాపారాల్లో సామాన్య వ్యవహారాలకు కూడా విశేషమైన కృషి చేయవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు చాలవరకు తొలగిపోతాయి. ఉద్యోగంలో గౌరవంతోపాటు కార్యభారం కూడా పెరుగుతుంది. ఆరోగ్యం బాగానే ఉంటుంది. రాజకీయ నాయకులకు, కళాకారులకు మంచి సమయం,

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగానే ఉంటాయి. శుభమూలంగా వ్యయం జరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3పా)

వృత్తి వ్యాపారాల్లో మీరు ఘన విజయాల్ని ఏమీ సాధించలేకపోవచ్చును గాని నిరుత్సాహ పడవలసిన పరిస్థితి కూడా ఏర్పడదు—భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభించవచ్చును. వృత్తిలో కార్యక్రమాభివృద్ధిని సాధించగలరు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలన్న పూర్తిగా నెరవేరే వరకు నమ్మడానికి వీలులేదు. ఉద్యోగంలో మీకు అంతగా యిష్టంకాని వ్యక్తులతో సన్నిహితంగా వ్యవహరించవలసి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్త వచ్చును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

స్త్రీలకు—ఈ వారం గత వారం కంటే బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు. పుణ్య కార్యాలు చేస్తారు.

మీనం :

(పూ భా।ద, 4 పా, ఉ. భా. రేవతి.)

ఈ వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడడంవలన, తరువాత కొంత అభివృద్ధిని సాధించినప్పటికీ మొత్తంమీద ఈవారం అంత సంతృప్తికరంగా కన్పించదు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది. వృత్తిలో అవన్నమీది, అనుభవం మరొకరిది కాగల పరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగంలో మార్పులకోసం ప్రయత్నం చేయడం మంచిదికాదు. ఆర్థిక వ్యవహారాలు యిదివరకటి కంటే బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ మిత్రులే మిమ్మల్ని వ్యతిరేకించగల సూచనలు ఉన్నాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు కొద్ది మార్పులతో నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ★

జన్మదినఫలం

ఫిబ్రవరి-19

ఈ సంవత్సరం అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. మీరు ఎంత శ్రమపడినా ఒక దారికి తెచ్చిన వ్యవహారాల్లో కూడా ఫలితం చేతికి రాబోయేసరికి పరల చికాకులు వస్తాయి. మీ తాలూకు వస్తువులుగాని ముఖ్యమైన కాగితాలు కాని పోయే ప్రమాదం ఉంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో సాటివారితో పోటీ తీవ్రం కావడంవలన ఉన్నది నిలబెట్టుకొంటే చాలుననే పరిస్థితి ఏర్పడవచ్చును. ఉద్యోగంలో మీరు ఎంత మంచిగా ప్రవర్తించినా అది ఇతర్లకు చెడుగానే కన్పిస్తుంది. రావలసిన డబ్బు సవ్యయానికి అందక లాభం రావలసిన వ్యవహారాలన్న కూడా వదులుకోవలసి వస్తుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉన్నా మానసికాందోళనకు గురి కాగలరు. సంవత్సరాంతంలో కొంచెం మంచి పరిస్థితి ఏర్పడవచ్చును. విద్యార్థులు మొదటనుంచి శ్రద్ధగా చదవటం మంచిది.

ఫిబ్రవరి-20

వృత్తి వ్యాపారాల్లో కొన్ని అనవసరమైన వ్యయప్రయాసలకు గురి అయినా, తుదకు తగిన ప్రతిఫలాన్ని పొందడంవలన ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది వ్యాపారంలో దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే ఒప్పందాలు, ఏర్పాట్లు జరుగగల సూచనలు ఉన్నాయి. ఇతరుల వాగ్దానాలను నమ్మి నూతన వ్యవహారాలు ప్రారంభించడం వలన తరువాత పశ్చాత్తాప పడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో సాటివారి పోటీని ఎదుర్కొని విజయాన్ని సాధించగలరు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. రక్త సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాలు అంత బాగా ఉండవు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు. కళాకారులకు మంచి సమయం.

ఫిబ్రవరి-21

జీవితంలో ఇటువంటి సంవత్సరాలు చాలా అరుదుగా వస్తూ ఉంటాయి. కాబట్టి మీ భవిష్యత్తుకు సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు పరచడానికి అనువైన సమయం. వృత్తి వ్యాపారాల్లో మీరు విశేషమైన ప్రయత్నం చేయకుండానే అనుకూలమైన మార్పులు రావచ్చును. భారీయెత్తున చేసే వ్యాపారాల్లో మీకు ప్రముఖ వ్యక్తుల అండదండలు లభించడంవలన తగిన అభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో ఉన్నత స్థానం లభించడానికి అవసరమైన మార్పులు జరుగుతాయి. సాంఘిక వ్యవహారాలలో ఎవరితోను మాట పట్టింపులకు దిగడం మంచిదికాదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు అంత బాగా ఉండవు. విద్యార్థులకు కొంచెం శ్రమమీద జ్ఞానము రావచ్చును.

ఫిబ్రవరి-22

ఈ సంవత్సరం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. వృత్తి [illegible] ప్రారంభించిన ప్రతి వ్యవహా[illegible] జరుగుతున్నట్లే కన్పిస్తుంది. ప్రపంచం మిమ్మల్ని కార్యదక్షులుగా పొగడుతుంది కాని మీకు ఆర్థికంగా ప్రయోజనం ఏమీ ఉండకపోవచ్చును. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మీకు ఆశ చూపించి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో ప్రయోజనంలేని కార్యభారం పెరుగుతుంది. మీ మంచితనమే మీ అభివృద్ధికి ఆటంకం కావచ్చును. ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది. కాని సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

ఫిబ్రవరి-23

ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాలు అనుకూలంగానే ఉన్నా, కార్యసాధన కోసం మీరు కొంతమంది-

జన్మదిన ఫలం

అవాంఛనీయులైన వ్యక్తులకు సన్నిహితంగా ప్రవర్తించడంవలన మీ మిత్రులే మిమ్మల్ని అపార్థం చేసుకొనే ప్రమాదం ఉంది. వ్యాపారంలో క్రమాభివృద్ధిని సాధించగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు మీరు ఊహించినంత ప్రోత్సాహకరంగా ఉండవు. వృత్తిలో మీకు కలిగే సందేహాలవలన లాభం వచ్చే వ్యవహారాలను కూడా కొన్నింటిని వదిలివేయగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉంటుంది గాని విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశం లేదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాలు బలహీనపడే సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. కుటుంబ వ్యవహారాలు బాగానే ఉంటాయి. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

ఫిబ్రవరి-24

వృత్తి వ్యాపారాల్లో ఏ వ్యవహారమూ మీరు అనుకొన్నట్లుగా జరగకపోవచ్చును. కాని, జరిగినది మాత్రం మీకు వ్యతిరేకమైనది కాకపోవడం వలన ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభించకపోయినా యిప్పటి వ్యవహారాల్లోనే తగిన అభివృద్ధిని సాధించగల సూచనలు ఉన్నాయి. ముఖ్యమైన వ్యవహారాల్లో మీకు సమయానికి కొంతమంది ప్రముఖుల సహాయం లభిస్తుంది. వృత్తిలో దూర ప్రయాణాలు చేయవలసిన అవసరం ఏర్పడవచ్చును. ఉద్యోగంలో స్థానచలనం కలగవచ్చును. కాని మారబోయే స్థానం కూడా మీకు అనుకూలంగానే ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు. ఆరోగ్యం బాగానే ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

ఫిబ్రవరి-25

ఈ సంవత్సరం గడచిన సంవత్సరం కంటే బాగా ఉంటుంది. మీరు ఇదివరకు ఎంత ప్రయత్నం చేసినా నెరవేరని వ్యవహారాలు కూడా ఇప్పుడు సానుకూల పడగల సూచనలు ఉన్నాయి. కొంతమంది మిత్రుల వ్యవహారాల్లో జోక్యం చేసికొనక తప్పని పరిస్థితి ఏర్పడడం వలన ప్రయాసకు గురికావలసి వస్తుంది భాగస్వాములతో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా వాటివలన ఏ కార్యక్రమమూ ఆగిపోదు. సాహసముతో కూడిన వ్యవహారాలు అంత ప్రోత్సాహకరంగా ఉండకపోవచ్చును. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో నూతనోద్యమాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగాఉంటుంది. బంధువులవ్యవహారాల్లో మీరు శ్రమపడినా నిష్ఫారం రావచ్చును. శుభకార్యాల విషయంలో కొంత ఆలస్యంగా అనుకూలత లభిస్తుంది. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు. ★

“బాటింగ్ చూడు” అన్నాడు రాజా నిశ్చలంగా కొద్దిగా భుజాలెగరేసి.

ఆట మొదలైంది. మొదట వచ్చిన ప్లేయర్లు ఎక్కువ స్కోర్ చెయ్యకుండానే వెంటవెంటనే ఔట్ అయిపోయినారు.

“చూసావా! వేను చెప్పలా! ఎలా ఎగిరి పోతున్నారో వికెట్లు.” అన్నాడు పక్షపాతి.

“ఆగాగు. అసలైన వాళ్ళంతా ముందే ఉన్నారు. అడుగో కెప్టెన్ రాజా వస్తున్నాడు” అన్నాడు. ఆశావాది వీరసంగా నాలుగో బాట్స్‌మెన్‌గా రాజా వచ్చాడు. నిన్నగర గొట్టటం ఎంత సేపులే అన్నట్టు చూసారు ఎదుటివాళ్ళు

రాజావచ్చిన ప్రతి బాల్‌ని ఒడుగ్గా ఎదుర్కొంటున్నాడు. మెల్లిగా స్కోర్ పెరగటం మొదలు పెట్టింది. అవతలవాళ్ళు మొహాలు చూసుకున్నారు ఆస్ట్రేలియన్ కెప్టెన్ బౌలింగ్‌చేసే అతనికి కను గీటి సిగ్నల్ చేశాడు.

బౌలింగ్ చేసే అతను ఈసారి తెలివిగా ఎవరూ ఊహించని విధంగా బాల్ విసిరాడు. చూసే వాళ్ళు రాజా బౌల్డ్ అయ్యాడనే అనుకున్నారు. కాని ఏమాత్రం తొణకని రాజా దీనికోసమే సరిగ్గా ఎదురు చూస్తున్నట్టు చులాగ్గా కొట్టేసాడు బంతిని. బాల్‌వెళ్ళి బౌండరీలైన్ దాటిపడింది. అంపైర్ సిక్స్ రన్స్ డిక్లేర్ చేసేసాడు.

జనంలో ఒక్కసారి ఈలలు, కేకలు లేచి వాయి. చప్పట్లు మిన్నుముట్టాయి. బౌలింగ్ చేసే అతను ఎన్నిసార్లు బాల్ విసిరేపద్ధతిని మార్చినా లాభంలేకపోయింది. బౌలర్స్ మారుతున్నారు రాజా స్కోర్ పెరుగుతూనే ఉంది. రాజా రన్స్ తీసినప్పుడల్లా, స్కోర్ పెరిగినకొద్దీ జనంలో కోలాహలం ఎక్కువ సాగింది.

* * *

గదిలో కూర్చుని పూసల బాగ్ అల్లుకుంటున్న సుజాతకి హాల్లోంచి విన్పిస్తున్న రేడియో కామెంటరీ ఇష్టంలేకపోయినా వింటూనే ఉంది. రేడియో చుట్టూ వాసూ, పదిమంది స్నేహితులు పోగయి కూర్చుని ఉన్నారు ఉన్నట్టుండి రేడియోలో పెద్ద గోల, చప్పట్లు, వాటిమధ్య తారస్థాయిలో అరుస్తున్న కామెంటరీ, దాంతో ఒక్కసారి వాసూ, వాళ్ళంతా ఓ ఓ అంటు చప్పట్లుకొట్టి పెద్దగా అరవటం విన్పించింది.

“ఏమిట్రా అది ఏమైంది రాజా ఔట్ అయ్యాడా!” సుజాత హాల్లోకి పరుగెత్తుకొచ్చింది

“ఔట్ అయ్యాడా! ఛీ! అపశకునం” వాసు స్నేహితుడు వినలేనట్టు చెవులు మూసుకున్నాడు.

“అక్కా. అక్కా రాజా సెంచరీ చేసాడు” వాసు డాన్స్ చేస్తున్నాడు.

“నీ మొహం అప్పుడే ఏమైంది. ఆంధ్రుడి ఆ ంథ శూరత్వానికి అరవకుండా వినకపోయారంటే రేడియో కట్టేస్తాను జాగ్రత్త. .థ గోల నీరు.” సుజాత గదిలోకి తిరిగి వస్తుంటే వెనకనుంచి వాసు స్నేహితుడు రహస్యంగా “మీ అక్కకి క్రికెట్ అంటే ఇష్టంలేదా?” అన్నాడు.

“ఇష్టంలేదా! అసలు ఆ రాజా మా అక్కకి ప్రాణ స్నేహితుడు” వాసు సగర్వంగా చెప్పుకున్నాడు

గదిలోకి వచ్చి కూర్చున్న సుజాతకి ఏడుపొచ్చి

ఓడిపోయాను!

19 వ పేజీ తరువాయి

నంత పనైంది. కళ్ళముందు కన్పిస్తున్న ఆకుపచ్చ, పింక్, గులాబీ, ఎరుపురంగు పూసల పువ్వు రాజా ముఖం విజయగర్వంతో నవ్వుతూ తనని వెక్కిరించినట్టుంది. అప్పుడే ఏమైంది? ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆటగాళ్ళు ఆస్ట్రేలియన్స్. వాళ్ళ చేతుల్లో గెలవటం అంటే మాటలా? ఇండియన్స్ ఉత్సాహం యివ్వటానికి వాళ్ళలా తేలిగ్గా ఆడుతున్నారేమో!

మూడు రోజులు యిట్టే గడిచిపోయినాయి. ఎవరు నోటవిన్నా దీన్ని గురించే. ఏ పేపర్లో చూసినా ఈ గోలే. పైనుంచి సుజాతకి రాజాకి మధ్యగల ఆత్మీయతని గుర్తించిన కొందరు దగ్గరి స్నేహితులు కంగ్రాచ్యులేషన్స్ చెప్తూ ఫోన్‌కాల్స్. ఎటువైపు చూసినా రాజానే. సుజాతకి వెర్రెత్తిపోతోంది.

ఆఖరిరోజు అయిపోయింది. రాజావంతం నెగ్గించుకున్నాడు. గెలుపు ఇండియాకే లభించింది

రేడియో చుట్టూ మూగిన వాసు, స్నేహితులు ఆనందం పట్టలేక చేతులు కలుపుకుని గ్రూప్‌డాన్స్ మొదలు పెట్టారు. వాళ్ళ కేకలతో హాలంతా అదిరిపోతోంది.


సుజాత గబగబా లేచివచ్చి వాసు వీపుమీద ఒకటి చరిచి “బుద్ధిలేదూ! తల నొప్పితో చస్తుంటే ఏమిటీ గోల?” అని అరిచింది అనుకోకుండా కలిగిన ఈ అవమానానికి వాసూ చిత్తరపోయాడు. వాసు స్నేహితులు భయపడి దూరంగా పారిపోయి నిలబడ్డారు.

“చెబుతున్నా రేడియో పెట్టావంటే చేతులు విరక్కొడతా!” సుజాత రేడియో ప్లగ్ వూడపీకి తీసుకెళ్ళి తన గదిలో పెట్టుకుని తలుపులు భళ్ళున మూసుకుంది.

గెలుస్తాడు! గెలవనీ! గెలుస్తే కళ్ళింకా నెత్తికెక్కుతాయి - అనేకం లేనిపోని ఆశ పోసా ఖాతరు చేయులేదు. ఇప్పుడు దసలు కంటికి కన్పిస్తుందా! వూహల్లో నిలుస్తుందా— పట్టరాని కోసంతో ఒళ్ళు మండిపోతున్నా— మనసులో ఎక్కడో మూలగా ‘నిన్నే! గెలిచాడు. తనన్న మాటలు నిజంగాలేదు— అంతేచాలు’ అన్పించి తృప్తి కలగ సాగింది.

మాచ్ బొంబాయిలో మొదలైంది. మద్రాసులో దెబ్బతిన్న ఆస్ట్రేలియన్స్ ఒకళ్ళని ఒకళ్ళు జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకుని ఆడాలన్నట్టు హెచ్చరించుకున్నారు. వళ్ళు పట్టుదలచూపి అంతా ఈసారి ఇండియా వోడిపోక తప్పదు అనుకున్నారు. ఇండియన్ టీమ్, ఆస్ట్రేలియా టీమ్‌కి ఏమాత్రం తీసిపోవటంలేదు. రాజా మెరుపులా ఆడుతున్నాడు. అతని ఆప్యాయతతో కూడిన హెచ్చరికలు, ఆ ఆడే తీరు జట్టులో మిగతా వాళ్ళకి ధైర్యాన్ని కలిగించి ఉత్సాహాన్నిస్తున్నాయి. అందరూ ఇక్కడ కూడా గెలిచి తీరాలని పట్టుదలగా ఆడుతున్నారు.

బొంబాయిలో కూడా ఆట మొదలై మూడు రోజులు గడిచిపోయినాయి. రెండు దేశాల మధ్య పోటీ చాలా తీవ్రంగా ఉంది. ఏ ఇంట్లో చూసినా రేడియోలోంచి కామెంటరీ బిగ్గరగా ఫుల్ వాల్యూమ్‌లో విన్పిస్తోంది. సుజాత వద్దనుకుంటూనే రేడియో వింటోంది. వినకుండా ఉండలేకపోతోంది ఈ పేరు ప్రతిష్ఠలతో రాజా తనకి మరింత దూరమైపోయినట్టుగా ఉంది. కళ్ళముందు మాట మాటకీ ఆ రోజు తనని అర్థం చేసుకో అన్నట్టు వ్యథాపూరితమైన కళ్ళతో చూస్తున్న రాజా మొహమే కన్పిస్తోంది. ఆరోజు తన కెందుకంత ఆవేశం వచ్చింది. ఒకమాట అంటే దాని కిక తిరుగు లేదని రాజా వ్యక్తిత్వం గురించి తనెలా మర్చిపోయింది. సుజాత ఆలోచిస్తుండగానే ‘పోస్ట్!’ అంటూ పోస్ట్‌మాన్ ఉత్తరం గిరాటేసి వెళ్ళాడు సుజాత లేచివెళ్ళి ఉత్తరం తీసుకుని చూసింది. కవరుపైన ఆ దస్తూరి చూస్తుండగానే గుండెల



“అయ్యా, డాక్టర్ గారూ! వీరికి ఇంగిలీషువైద్యం, తెలుగు వైద్యం, రెండూ వద్దుట! హిందీవైద్యం కావాలిట! మీకాకు వచ్చునా? ...”

బ్రతిదిన తాడినారా ఇరత వందిదిలో ఈ గొంద్రి గోళంలో తనకి ఉత్తరం వ్రాయటానికి రజాకి తీరి కెక్కడ దొరికింది. ఉప్పొంగిన హృదయంతో సంతోషంతో వణుకుతున్న చేతుల్తో కవరు చించింది.

సుజా!

నేను కావాలని హైద్రాబాద్‌మీదనుంచి బొంబాయి వెడుతున్నాను. రేపు సాయంత్రం ఏరోడ్రామ్‌లో కొద్దిసేపు ప్లేన్ ఆగుతుంది. ఆ కొద్ది సేపటిలో నువ్వు కన్పించు. సుజా! ఆనాటి నీ మోహం నన్ను పిచ్చివాడిని చేస్తోంది. ప్లీజ్. తప్పకుండా వస్తావుగదూ!

పి, రజా.

పి. యస్. ఒకవేళ నువ్వు రాకపోయినట్టయితే నన్ను మన్నించలేదని ఎప్పటికీ మన్నించననే అనుకుంటాను.

సుజాత హృదయంమీద ఎవరో సుంచు సుద్ది పెట్టి నొక్కినట్టయింది. తారీఖు చూసింది. ఐదారు రోజులక్రింద అందవలసిన ఉత్తరం అది. పోస్టల్‌వాళ్ల ధర్మమా అని ఇప్పుడు అందింది. ఇలా ఎంతమంది రోజూ అపార్థాలకి గురి అవుతున్నారు! తనకే ఉత్తరం అందలేదంటే రాజా నమ్ముతాడా! సుజాతకి నీరసం వచ్చేసింది.

అఖరిరోజు ఉభయ దేశాలమధ్య స్కోరులో పెద్ది వ్యత్యాసంలేదు. ఆస్ట్రేలియన్స్ ప్రాణాలకి తెగించినట్టు ఆడుతున్నారు. ఇండియన్ టీమ్ గూడా అలాగే ఉంది. ఎవరు గెలుస్తారో చెప్పటం కష్టంగా ఉంది. క్షణాలు దొర్లుతున్నకొద్దీ ఎదురుగుండా కూర్చుని చూస్తున్నవాళ్లు పరోక్షంగా కూర్చుని వింటున్నవాళ్లు వూపిరి బిగబట్టుకుని ఎదురు చూస్తున్నారు.

సుజాత నరాలన్ని బిగబట్టుకుని రేడియోలో విన్పిస్తున్న కామెంటరీ వింటోంది. భగవాన్! ఈ ఆఖరిక్షణాల్లో రాజా—రాజా ఓడిపోగూడదు. గెలవాలి. గెలిచి తీరాలి. హిందూదేశానికి గర్వకారణం కావాలి.

వాసు, స్నేహితులు రెప్పవేయకుండా, వూపిరి పీలుస్తే ఆగి పోతుందేమో నన్నంత భయంగా కూర్చుని వింటూన్నారు.

ఉన్నట్టుండి పెద్దగోల— కేకలు— అరవులు కామెంటరీ విన్పించటం మానేసింది.

"యేమిట్రా యేమైంది? వాళ్లు గెలిచేసారా?" సుజాత తమ్ముడిని ఆదుర్దాగా అడిగింది.

"లేదు. లేదు. రాజా కాలు స్లిప్పయి పడ్డాట్ట!" వాసు రేడియోని కౌగలించుకుని వింటున్నాడు.

క్రమేపి రేడియోలో గోల తగ్గి కామెంటరీ విన్పించసాగింది. అంతవరకూ వుత్సాహంగా అరుస్తూ చెప్తున్న అతని స్వరం విషాదంగా మారిపోయింది. "రాజా బౌండరీదాటబోతున్న బాల్‌ని యెగిరి పట్టుకుని అవతల కెప్టెన్‌ని అవుట్ చేసాడు. కాని నేల జారి పడిపోయాడు. బలంగా దెబ్బలు తగిలాయి. క్రింద పడకముందు బాల్ ప్రక్కనున్న అతనికి మెరుపులా చురుగ్గా అందివ్వకపోతే కెప్టెన్ అవుట్ అయేవాడు కాదు. అవతల టీమ్‌లో అనర్హైన మనిషి ఔట్ అయాడు. రాజాకి బలంగా దెబ్బలు తగిలినట్టున్నాయి. చుట్టు అందరూ గుమిగూడారు.

ఓడిపోయాను!

డాక్టర్ పరుగెత్తు కొచ్చాడు. ఆడిటోరియమ్‌లో వున్న జనాన్ని రాజా దగ్గరకి వెళ్లనివ్వకుండా ఆపటానికి పోలీసులు చాలా కష్టపడుతున్నారు—" మళ్లీ కామెంటరీ ఆగిపోయింది. పెద్ద గోల. కేకలు— అంతా గొడవగా ఉంది.

కూర్చున్న చోటునుంచి హఠాత్తుగా లేచి నిలబడిన సుజాత మెల్లిగా మళ్లీ కుర్చీలో వాలి పోయింది. 'ఏమిటిది? ఆఖరి క్షణంలో ఎందుకిలా అయింది— దెబ్బలు తగిలాయా! భగవాన్!"

"రాజాని బైటకి తీసుకెళ్ళిపోయారు. ఇక మిగిలింది మనకి కొద్ది టైమ్. మనవాళ్లు జాగ్రత్తగా ఆడితే గెలిచే సూచన లున్నాయి" మళ్లీ విన్పిస్తోంది కామెంటరీ.

రేడియో వదిలి పెట్టేసి వాసు హఠాత్తుగా లేచివచ్చి గుప్పిళ్లు బిగించి అక్కగారిమీదపడి "నీ దిష్టి కొట్టింది. నీ ఏడుపే, నీ శనే— అందుకే— అందుకే— పడిపోయాడు" అని కొట్టటం ప్రారంభించాడు.

"నేనేం చేసాన్రా?" ఈ లోకంలోకివస్తూ అంది సుజాత.

భార్య : ఏమండీ మన పొరుగింటావిడ కట్టుకున్న చీర చాలా బాగుంది కదండీ!

భర్త : ఆవిడ భర్తకి అత్తగారిచ్చిన కట్నం కూడా చాలా బాగుందట!

శాంసన్ (సిమ్లా)

"ఏం చేయలేదూ? ఓడిపోతాడని వెధవ జ్యోతిష్యం చెప్పలేదూ?"

"అన్రా నామా! అను. నా మనసులో బాధ నీకేం తెలుస్తుంది?" కళ్ల నీళ్లతో అక్కడనుంచి లేచి వెళ్ళిపోయింది. గేమ్ డ్రా అయింది.

మర్నాడు పేపర్లనిండా పెద్ద పెద్ద అక్షరాలతో రాజాని గురించి పొగడ్తలు, అతని ఫొటోలు. రాజా కాలుకి తగిలిన గాయం అదృష్టవశాత్తు అంత బలమైనదికాదు. కాని నాలుగు రోజుల వరకూ బెడ్‌మీదనుంచి లేవలేదు. అప్పైన ప్లేన్‌లో హైద్రాబాద్‌వచ్చేస్తాడు. హైద్రాబాద హాస్పిటల్లో కనీసం ఒక 15, 20 రోజులైనా ఉండాలి.

సుజాత రాజా హైద్రాబాద్ వచ్చే రోజు కోసం క్షణం యుగాలా లెక్క పెడ్తోంది. చివరికి ఆ రోజు రానే వచ్చింది.

క్రికెట్‌బోర్డు ఆఫీసుకి ఫోన్ చేస్తే రాజా ఆరోగ్యం ఫర్వాలేదని కొద్దిరోజులు విశ్రాంతి తీసుకుంటే నయం అవుతుందని హాస్పిటల్లో చేర్చారని చెప్పారు.

* * *

సుజాత హాస్పిటల్ చేరుకునేసరికి "ఇప్పుడు చూడటానికి వీల్లేదు. విజిటింగ్ అవర్స్ సాయంత్రం" అన్నారు హాస్పిటల్ వాళ్లు. నిరాశ చెందిన సుజాత వెనక్కు తిరిగి ఇంటి కెళ్లటానికి ఇష్టపడలేదు. ఇంటికివెళ్లి మళ్లీ సాయంత్రం రావాలంటే వీలుపడక పోవచ్చు. తండ్రి ఇలాగని ఏమాత్రం పసిగట్టినా ఇంట్లోంచి అడుగు పెట్టనివ్వడు. అందుకని ఈ నాలుగైదు గంటలు ఇక్కడే ఎక్కడైనా గడిపెయ్యాలనుకుంది. హాస్పిటల్‌కి కొద్ది దూరంలోనే ఒక స్నేహితురాలుండాలి. సుజాత ఆ ఇల్లు వెతుక్కుంటూ వెళ్లేసరికి వాళ్లింట్లో లేరు. తలుపు తాళం వేసి వుంది. అక్కడినుంచి సరాసరి పబ్లిక్ గార్డెన్‌కి వచ్చేసి హెల్త్ మ్యూజియం చూస్తూ, అక్కడ ఇక్కడా తిరుగుతూ యెలాగో కాలం గడిపింది.

బస్సు దొరికి సుజాత మళ్లీ హాస్పిటల్ చేరుకునేసరికి రాజా గదిముందు హాల్లో పెద్ద క్యూ ఉంది.

"అలా కూర్చోండి. వరస ప్రకారం పిలుస్తాం" అంది ఓ లావుపాటి నర్సు. కొత్లేరు చాంతాడులా వున్న ఆ క్యూని చూసేసరికి సుజాతకి నీరసం వచ్చేసింది. అవును. తనకి శాస్తి జరగాల్సిందే! అసలు రాజాకి తనకి మధ్య ఈ దూరాన్ని సృష్టించుకుందెవరు! ఇక్కడ అనేక రకాలవాళ్లు ఆత్రంగా కూర్చుని ఒక్కసారి అతన్ని చూస్తేచాలని ఎదురు చూస్తున్నారు. తను లోపలికివెళ్తే రాజా అసలు మొహం చూస్తాడా? ఒకవేళ ఎవరో అనుకుని పొరపాటున చూసిన వెంటనే మొహం తిప్పేసుకుంటే? తనేం చేయాలి? వూరికేనే కళ్లలో నీళ్లు తిరుగుతాయి. అందులో రాజా నిర్లక్ష్యంగా చూస్తే— కఠినంగా మాట్లాడుతుంటే భరించటానికి ఎంత శక్తి కావాలి! పోన్లే— అంతనెంత అసహ్యంగానైనా మాట్లాడనీ! ఒక్కసారి చూసి 'ప్రపంచంలో నాకంటే నీ క్షేమం ఎక్కువ కోరే వాళ్లు ఎవరూ లేరని' చెప్పి వచ్చేస్తుంది.

పరధ్యానంగా ఆలోచిస్తున్న సుజాతకి లోపలి నుంచి ఖరీదైన నైలాన్ బట్టల్లో తెల్లగా మల్లె పువ్వులా, నాజూకుగా వున్న అమ్మాయి బైటకి రావటం కన్పించింది. అందరి కళ్లూ తనమీదనే ఉన్నాయని గ్రహించిన ఆ అమ్మాయి మరింత వయ్యారం ఒలకబోస్తూ నడిచి వెళ్లి పోయింది.

"ఎవరా అమ్మాయి?" ఎవరో కుతూహలంగా అడిగారు.

"ఆ అమ్మాయే తెలియదూ? అతని కాబోయే భార్య. మిల బలరామ్ చౌదరి గారి ఏకైక పుత్రిక.

"ఓహో! అలాగ! నాకు తెలియదు"

"ఈమధ్యనే పరిచయం అయింది ఇద్దరికీ. త్వరలోనే పెళ్లి లవబోతోందని విన్నాను"

కొరడాతో ఛళ్లున కొట్టినట్టు ఉలిక్కిపడింది. ఆ అమ్మాయిని సరిగ్గా చూద్దాం అనుకునేలోపలే వెళ్ళిపోయింది. రజాకి, ఈ అమ్మాయికి పరిచయం అయిందెప్పుడు? అంటే— అంటే రెండు సంవత్సరాలనుంచి ప్రాణానికి ప్రాణంగా మసలిన సుజాత ఈ ఒక్క చిన్న సంఘటనతో దూరమైపోయినట్టేనా!

ఈర్ష్యతో, అవమానంతో సుజాత హృదయం

అనవాళ్ళన్నీ [illegible] క్రింద [illegible] పోయింది. ఏన్నో—ఒక్కసారి. ఆఖరిసారి చూసి వెళ్ళిపోతుంది.

ఇంకో ఆరుగురు అయిపోతే తనకి ఛాన్సు వస్తుందిగదాని ఆశతో నోపిగ్గా క్షణాలు లెక్క పెట్టుకుంటూ ఎదురు చూస్తుండగా, నోసారి లోపలికి వెళ్ళిన నర్సు బైటికివచ్చి 'ఇక అత నెవర్నీ చూడనంటున్నాడు. టైమయిపోయింది' వెళ్ళండి అంది.

సుజాతకి మూర్ఛ వచ్చినంత పనైంది. మిగి లిన వాళ్ళంతా వెళ్ళినాలేచి వెళ్ళిపోసాగారు. లేచి నిలబడిన సుజాత నర్సు దగ్గరకివచ్చి 'నర్సు ఒక్క పది నిమిషాలు—ప్లీజ్' అంది.

"వీల్లేదు. అత నిప్పటికే చాలా నీరసపడి పోయాడు" ఖచ్చితంగా తెలిపినట్టు చెప్పింది.

'పోనీ ఒక్క అయిదు నిమిషాలు. ఉదయం నుంచి నే నిక్కడే ఉన్నాను.'

"ఎవరుండమన్నారునిన్ను? వీల్లేదని చెప్పటంలా? అంతగానాడాలనివుంటే రేపు ఒందరికంటె ముందొచ్చి కూర్చో—' అనేసి నర్సు మరో మాటకి అవ కాశం ఇవ్వకుండా వెళ్ళిపోయింది.

ఏంచెయ్యాలో తోచలేదు. ఉసూరమంటూ వెళ్ళిపోవటానికే నిశ్చయించుకుని ముందుకు అడు గులు వేసింది. ఇంతసేపు అవస్థపడి చూడకుండా వెళ్ళటమా? ఊహూ. అతన్ని చూడందే ఇంటికి వెళ్ళను. వెళ్ళలేదు. వెళ్ళినా నిద్రపట్టదు ప ట్టా త్తుగా గట్టిగా నిశ్చయించుకున్న సుజాత గిరు క్కున వెనక్కి తిరిగింది. హాల్లో ఎవరూలేరు. గబగబా లోపలికి వెళ్ళింది. లోపలి కారిడార్‌లో మళ్ళీ ఆగిపోయింది రెండు వైపులా వరసన కని పిస్తున్న ఈ గదుల్లో రాజా గది ఏది?

ఇంతలో చేతో థర్మామీటర్‌తో అటే వస్తున్న ఇంకో నర్సు నవ్వుతూ "ఎవరు కావాలి?" అంది.

"అదే. అతను— దెబ్బలు తగిలాయిగా?"

"క్రికెట్ ప్లేయరేనా?—"

అవునన్నట్టు చప్పున తలూపింది.

"నేనప్పుడే అనుకున్నాను. అదుగో ఆ చివ గది. వెళ్ళండి. మీ కాలేజి విద్యార్థినులంతా అత కోసం కలవరించి పోతున్నట్టున్నారే. అదృష్టవంతుడు మనిషి—" అని నవ్వుతూ వెళ్ళిపోయింది.

ఒకసారి గట్టిగా ఊపిరి పీల్చుకున్న సుజాత నంబ్రు చూసించి గదివైపు నడిచింది. నడుస్తు న్నంతసేపు ఏమూలనుంచి ఆ లావటి నర్సు వచ్చి వస్తుందోననే భయం గుండెల్లో పీకుతోనే ఉంది

తడబడుతున్న అడుగులతో గుమ్మంలోకి వచ్చి ఆగిపోయింది. గదిలో మంచంమీద ఎత్తుగ పెట్టి దిండ్లని ఆనుకుని, కళ్ళు మూసుకుని వెనక్కి చేరగిలబడి కూర్చున్నాడు రాజా. అతన్ని చూడ గానే గుండెలు వేగంగా కొట్టుకోసాగినాయి. కళ్ళు మూసుకునివున్న అతను ఏదో ఆలోచిస్తున్నట్టు ఉన్నాడు. నుదుటిమీద శిలువ ఆకారంలో ప్లాస్టర్ ఉంది. ఎడమ చేతికి మోచేతి దగ్గర బాండేజీ ఉంది. రక్తం లేనట్టు, మొహం తెల్లగా పాలి పోయి ఉంది. ఎప్పుడూ సన్నగా నిగనిగలాడే గడ్డం మాసిపోయి, గరుకు తేలినట్టు దూరానికి కూడా స్పష్టంగా తెలుస్తోంది. ఆ పరిస్థితుల్లో అలా మంచంమీద నిస్సహాయంగా కూర్చుండిపోయిన

[illegible] నిలువెల్లా లాడిపోయింది.

దీర్ఘాలోచనలో మునిగిపోయినట్టున్న అతను ఒకసారి నిట్టూర్చి 'నర్సు—' అంటూ ఏదో చెప్ప టానికి కళ్ళు తెరచిన వాడల్లా గుమ్మంలో కనబడిన సుజాతవైపు తెల్లబోయి చూస్తూండిపోయాడు. సుజాతకి నోట్లోంచి మాట పెగల్లేదు. అడుగు ముందుకి పడలేదు. స్థాణువులా నిలబడిపోయింది.

"సుజా!" అప్రయత్నంగా తనలో తను అను కుంటున్నట్టు అన్నాడు. అతన్ని చూస్తుంటే తను చూస్తున్నది కలా నిజమా అనుకుంటు న్నట్టున్నాడు.

"సుజా! లేవబోయి కాలు గుర్తుకురావ టంతో ఆగి, సందేహంగా చేయి జాచాడు. అంతే! ఇంతవరకూ తటపటాయిస్తూ, భావాల్ని లొంగ తీసుకోటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్న సుజాత ఒక్క పరుగులోవచ్చి అతని ప్రక్కన వాలిపోయి అతని చేతిని తన రెండు చేతుల్లోకి తీసుకుని వెంటనే అందులో మొహం దాచేసుకుంది.

"సుజా! నిజంగా నువ్వేనా?—" నీరసంగా అడిగాడు.

"నేనే—నేనే" హఠాత్తుగా దుఃఖం ముంచు కొచ్చేసింది.

"నన్ను క్షమించండి!" అంది.

"ఎందుకు—ఎంద కెందుకు—నేనే—" అతని కంఠం గూడా జీరపోయింది "లే! లేచి సరిగ్గా కూర్చో" అన్నాడు.

సుజాత లేవాలని ప్రయత్నంచేసినా లేవలేక పోయింది.

"లే సుజాతా! నువ్వలా ఒరిగిపోతే రెండు చేతుల్తోనూ లేపదీసి దగ్గరికి లాక్కోవాలనిపిస్తోంది నాకు. అసలే నా మనసు నా వశంలో లేదు.'

సుజాత మాట్లాడలేదు. అతను చెప్పటం లేకి— ఆ పని ఎందుకు చెయ్యడు?

[illegible]

(సుజాత మరుక్షణం తలెత్తి పెళ్ళ నిండిన కళ్ళతో "ఏం? ఎందుకు బాగుండదు? ఇప్పుడు మీ పరువు ప్రతిష్ఠలు అడ్డొస్తాయిగదూ! మీ అభిమానులు అన్నలు చూస్తే అపార్థం చేసుకుంటారని భయంగా కదూ! అంతేనా? మీరేం భయపడకండి. పాపం పూర్వపు సుజాతలా మీమీద అధికారాన్ని చూపించు కోటానికి రాలేదు" అంది.

క్షణంసేపు సుజాత కళ్ళలోకి లోతుగా చూసిన రాజా, క్రమేపి అతని మొహం కఠినంగా మారి పోతుండగా "ఆ సంగతి నాకు తెలుసు. నువ్వు చెప్పక్కర్లేదు" అన్నాడు.

"నాకూ తెలుసు. ఇప్పు డెక్కడ చూసినా మీ పేరే. ఎవరి నోటంట విన్నా మిమ్మల్ని గురించే. ఇప్పుడు మీకున్న అన్నల్లో సుజాత ఏమూలం?" సుజాతకి కూడా రోషం వచ్చేసింది. "పాపం రాజా అంటే పూర్తి పేరు లేనప్పుడు వాళ్ళంతా ఎక్కడున్నారో! అప్పుడు వ్యక్తిత్వం గుర్తించటానికి సుజాతతప్ప ఎవరూ లేకపోయారు. ఇప్పుడెక్కడ— హైద్రాబాదులోవున్న ఆడపిల్లలంతా"

"ఏ మొహం!" మొహం తిప్పేసుకుంటూ అన్నాడు.

"అవును మరి నా మొహమే! జాగీర్దారుల రమ్మాయిలతో స్నేహం కలిసినప్పుడు—"

వెంటనే ఇటు తిరిగిన రాజా సుజాత రెక్క పట్టుకుని విసురుగా దగ్గరికి లాక్కుంటూ "మొత్త లిది చెప్పు—మీ బావతో నీ పెళ్ళి స్థిరపడలేదూ?" అన్నాడు కోపంగా.

సుజాత మౌనంగా అతని కళ్ళలోకి చూస్తూ ఉండి పోయింది.

"చెప్పు. సమాధానం చెప్పవేం?"

సమాధానం రాలేదు

సుజాత రెక్క వదిలేస్తూ, "నాకు తెలుసు.



"నిన్ను మర్చిపోతానుటయ్యా! — అఁ ... ఇందాక నీ పేరేవిటి చెప్పావ్?"

[illegible]
దెబ్బలు తగిలాయని చూసి నా మొహంమీద నవ్వుపోయిన తరవాత—"

సుజాత మాట్లాడకుండా అతని చేతిని జారి పోనివ్వకుండా గట్టిగా పట్టుకుని ఎప్పటి అందులో మొహం దాచేసుకుంది.

"వదులు. నువ్వెంత తెలివిగా జరిగిందంతా మర్చిపోయి మళ్ళీ ఎలా మార్చుకో గలిగావో నా కర్థం గావటంలేదు. నా కిప్పుడు తెలుస్తోంది. నేను నిన్ను అర్థం చేసుకున్నాననుకోవటం— నువ్వందరికిలా కాదనుకోవటం శుద్ధ తెలివి తక్కువ. ఏవేవో వూహలు నాలో రేకెత్తించి వాస్తవంలో వొదిలించావు. నాకు తెలుసులే. ఆరోజు అలా హఠాత్తుగా విగ్రహం పోగొట్టుకుని పశువులా ప్రవర్తించానని నామీద కసి తీర్చుకుంటున్నావు. అంతేనా ఆరోజు నువ్వలా హఠాత్తుగా వెళ్ళిపోయినప్పటి నుంచి నాకీ క్షణం గుర్తొస్తేనే చాలు. నువ్వు వెయ్యి కొరడాలతో కొట్టినట్టు అనిపిస్తోంది. అక్కడికీ ఎన్నిసార్లు సిగ్గు విడిచి నువ్వెంత విదిలించేస్తున్నా ఒక్కసారి అవకాశం ఇవ్వమని అడిగాను. మనసారా క్షమార్పణ కోరుకోవాలని ఎంతగానో ఆశించాను! ఎంత చంపినా ఆశ చావలేదు. ఏరోడ్రోమ్‌కి తప్పకుండా వస్తావని చివరి క్షణం వరకూ ఎదురు చూశాను. నువ్వు రావేలేదు. అప్పుడర్థమైంది. నువ్వు నన్ను క్షమించలేదని శిక్ష విధించటానికే నిశ్చయించుకున్నావని—"

"లేదు. లేదు. నన్ను క్షమించండి. నాకీ ఉత్తరం చాలా ఆలస్యంగా అందింది."

రాజా సుజాత మాటలు విన్పించుకునే ధోరణిలో లేడు.

"అప్పుడు కూడా అంతే—పబ్లిక్ గార్డెన్‌లో నా ప్రక్కన శ్యామలని చూసి—" "నా కవన్నీ చెప్పద్దు. మీరేం సంజాయిషీ ఇవ్వనవసరంలేదు"

"ఎందుకు?— ఎలాగూ మాధవ్‌ని చేసుకుంటున్నావు గాబట్టి అనవసరం అంటావా?—"

"మీరు పొరబడుతున్నారు. నన్నర్థం చేసుకోటం లేదు."

ఓడిపోయాను!

"నువ్వు నన్ను బాగా అర్థం చేసుకున్నావుగా చాల్లే"

రాజా చెయ్యి విదిలించేసుకున్నాడు.

"నన్నేమీ అనకండి. నేను వచ్చాను అంతే."

"వచ్చావులే! పాపం దెబ్బలు తగిలాయని పాలు భూతి చూపించటానికి— థ్యాంక్స్!

"నీ సానుభూతి నా కేమీ అక్కర్లేదు. వెళ్ళు. ఓ అరగంట ఆలస్యం అయితే మళ్ళీ మీ బావ ఏమైపోయావోనని ఖంగారుపడి వెతుక్కొచ్చు."

అంత దుఃఖంలోను సుజాతకి అతని ఈర్ష్య చూస్తుంటే నవ్వొచ్చింది.

"నా ఇష్టం వచ్చినచోట ఇష్టం వచ్చినంత సేపు వుంటాను. కాదనటానికి అతనెవరు మధ్య"

"కాబోయే భర్తకి ఆ మాత్రం అధికారం లేదనటానికి నువ్వెవరు మధ్య—"

"అదేంలేదు. నాన్నగారు నన్నతనికి ఇవ్వాలను కుంటున్న మాట నిజమే. కాని—కాని నా ఇష్టం లేదు. నా ఇష్టాన్ని వాళ్ళు కాదంటే కట్టుబట్టలతో మీ దగ్గరికి వచ్చేస్తాను. మీరు నన్నెప్పుడూ కాదనకండి."

"అయ్యోపాపం! ఒక్కగా నొక్క కూతురివి. అలా చేస్తే మీ నాన్న పరువు ప్రతిష్ఠ లేమైపోతాయి?—" వ్యంగ్యంగ అన్నాడు.

"మీరేం శోధన చేసినా సరే! అవేవి నాకు ఆనందాన్ని కల్పించలేవు. వాటికోసం మిమ్మల్ని పోగొట్టుకోలేను. నా కిన్ని రోజులనుంచి మనశ్శాంతిలేదు. నేను వోడిపోయాను. నన్ను వెక్కిరించకండి. నా క్కావాల్సింది మీరు—"

"ఎలా మార్చుకో గలిగావు మనసుని? ఆలోచనని ఆచరణలో పెట్టే ధైర్యం లేదుగా"

"ఓడిపోయానని చెప్పటంలా!"

"అంతేనా? లేక— ఇప్పుడు నాకు మీ నాన్నకి మించిన పరువు ప్రతిష్ఠలు లభించాయనా!"

సుజాత వెంటనే తలెత్తి చూసింది. దెబ్బ తిన్నప్పుడు గిలగిలలాడే పక్షిలా కళ్ళు రెపరెపలాడి[illegible]

"నిజం! అదే నా మాట మర్చిపోయాను. మీ పరువు ప్రతిష్ఠలు మీ రుంచుకోండి. నా పూర్వపు రాజాని నా గుండెల్లో భద్రంగా దాచుకుంటాను" అంటూ లేచి నిలబడింది.

"సుజా!"

"నిజమే! మిమ్మల్ని చూడాలనుకుని వచ్చాను. చూశాను. వెడ్తా నింక. కాని—ఈ ప్రపంచంలో నాకంటే ఎవరూ ఎక్కువగా మీ క్షేమం కోరరు"

రాజా నిశబ్దంగా ఎర్రబడిన సుజాత మొహం లోకి చూస్తుండిపోయాడు.

ఇంతలో గదిలోకి ఎవరో వచ్చారు.

"హల్లో! శ్యామా! రా—రా" ఆనందంగా పిలిచాడు రాజా.

సుజాత గిరుక్కున వెనక్కు తిరిగి చూసింది. వెంటనే తెల్లబోయింది. శ్యామలతోపాటు మాధవరావు కూడా లోపలికి వచ్చాడు.

"బావా!" సుజాత ఆశ్చర్యపోయింది.

"బాసంతీ! నువ్వు—ఇక్కడ" మాధవ్ మాటల కోసం తడుముకున్నాడు.

"రాజా! ఇతనే మాధవ్‌రావు. నేను చెప్పాలా—" శ్యామ పరిచయం చేసింది.

"ఏమిటి!" రాజా ఆశ్చర్యంగా—కుతూహలంగా చూస్తుండిపోయాడు. మాధవ్ ఈ పరిచయాల గొడవ పెట్టించుకోకుండా సుజాత దగ్గరకెళ్ళి రెండు చేతులూ పుచ్చుకుని "బాసంతీ! పొరపాటయిపోయింది. క్షమించాలి. నే నసలు హైద్రాబాద్ వచ్చిందే శ్యామలకోసం. హఠాత్తుగా మామయ్య మనిద్దరి పెళ్ళి అనటం చూసి నాకు ఖంగారుతో మతిపోయింది. ఎన్ని సార్లో నీకు చెప్పాలని ప్రయత్నంచేసి కూడ చెప్పలేకపోయాను." అని శ్యామలతో, "శ్యామా! నా మరదలు. సుజాత" అన్నాడు.

శ్యామల నవ్వుతూ ముందుకొచ్చి, "తెలుసు. ఆరోజు పబ్లిక్ గార్డెన్‌లో చూశాను" అంది.

"ఏరోజు?—" అన్నాడు మాధవ్.

"అదే! ఆరోజు రాజాతో నీ గురించి చెప్పానని చెప్పలా—"

అనుకోకుండా రాజా కళ్ళు సుజాతతో కలిశాయి. మళ్ళీ వెంటనే ఇద్దరూ చూపులు తిప్పేసుకున్నారు.


మాధవ్ మళ్ళీ సుజాత చేతులు అందుకుంటూ "మామయ్యతో ఎలా చెప్తావో అంతా నీదే భారం సుమా! మళ్ళీ అమ్మడు కావాలి యేమైపోతుందో నని నిన్ననే రిజిష్టర్ మారేజ్ చేసేసుకున్నాం. బాసంతి" అన్నాడు దీనంగా.

శ్యామల మాధవ్ చేతులు లాగేస్తూ "అంత ఖంగారు దేనికి? అదేదో వాళ్ళిద్దరూ చూసుకుంటారు" అంది.

"ఏ ఇద్దరు?" మాధవ్ ఆశ్చర్యపోయాడు.

"కన్పించటంలా?" అంటూ రాజాని వేలు పెట్టి చూపిస్తూ "నీ మరదలు ఇప్పు డిక్కడ ఎందుకుంది అనుకుంటున్నావు?" అని క్రీగంట సుజాతని చూస్తూ, "బహుశా నీ మామయ్యకి ఇది కూడా తెలిసి ఉండదు" అంది.





సుజాత పెదవులమీద చిరునవ్వు తొంగి చూసింది.

"వాట్! నిజంగా" క్షణంసేపు తీవ్రంగా ఆశ్చర్యపోయిన మాధవ్ వెంటనే రాజా చేతిని అందుకుంటూ "నిజంగా?" అన్నాడు.

"సందేహంలేదు. మీ మరదలు నేను రెండు సంవత్సరాలనుంచి ప్రాణ స్నేహితులం" నవ్వాడు రాజా.

మాధవ్ వెంటనే ప్రక్కనున్న కుర్చీలో కూలబడ్తూ 'హరిదేవుడా! శ్యామా నా కీ సంగతిమాట మాత్రం తెలిసినా తిండి బాధ గురించి తప్పేది గదా!' అన్నాడు.

"అంటేమిటి?"

"ఏం తిండని చెప్పను! అన్ని రకాలు. చివరికి ...కు వచ్చే చలిమిడి గూడా. అబ్బ! అది గుర్తు కొస్తే ఇప్పుడు గూడా వాంతికి వస్తోంది." మాధవ్ మొహం వికృతంగా పెట్టాడు. శ్రోతలు ముగ్గురూ నోరు తెరుచుకుని వింటున్నారు.

"నా అవస్థ యేమని చెప్పను! సుజాతకి నామీద అసహ్యం పుట్టించాలని తిండిపోతులా ప్రవర్తించాను. ఏ వేళప్పుడు ఏ బట్ట తీసుకోవాలో తెలియని చవటలా మొహంపెట్టాను. పట్టి భయస్థుడిలా నటించాను. తిండి విషయంలో తప్ప ఇంకోటి మాట్లాడం రాని మూర్ఖుడిలా మసిలాను. అబ్బ! రెండు రోజులనుంచి ఒకటే కడుపునొప్పి"—బాధగా పొట్ట రాచుకున్నాడు. అందరిలోకి ముందుగా సుజాత ఫక్కుమని నవ్వేసింది. శ్యామల సీరియస్‌గా చిరునవ్వు చిందించింది. రాజా కళ్ళ ముందున్న సందేహపు తెరలు తెగి క్రింద పడ్డాయి. అతని కళ్ళకి సుజాత ఎప్పటిలా ప్రపంచంలో అన్నింటికంటే ప్రియాతి ప్రియంగా కన్పించసాగింది.

కొద్ది సేపయింతర్వాత ఆ మాట ఈ మాటా చెప్పి వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. సుజాత మొహంలో ప్రసన్నత వాళ్ళతోబాటే వెళ్ళిపోయింది. పరధ్యానంగా నిలబడి శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తుండిపోయింది.

"సుజా!" రాజాకంఠం వింటూనే మనసులో ఉలిక్కిపడింది. ఆ పిలుపులో ఆప్యాయతకి మించిన ఆదుర్దా, ఆదుర్దాకి మించిన ఆప్యాయత పోటీ పడ్తున్నాయి. వెంటనే ఈ లోకంలోకివస్తూ 'వెడ్తాను' అంది.

'సుజా!' రాజా చప్పున ఖంగారుగా పయిట కొంగుని గట్టిగా పట్టుకున్నాడు. వెళ్ళేముందు ఒకటి అడుగుతాను—చెప్పండి. ఆరోజు నే నలా నోరు పారేసుకున్నానని మీ కిలా' వాక్యం పూర్తి చేయలేకపోయింది.

"లేదు సుజా లేదు. అయినా నేను వోడిపోతానని గదూ నువ్వంది? గెల్చానుగా! అప్పుడనుకున్నాను. నువ్వు మనసారా ఆ మాట అనలేదని. అక్కడ ఆ సమయంలో నువ్వు లేని లోటు నా కెంత అనిపించిందని! ఉంటే పైకెత్తి గిరగిర తిప్పి 'చూశావా! నీ కన్నీళ్ళ శాపం కాలేదు. అంటే మనసులో నువ్వు నా క్షేమం కోరుతున్నట్టే!' అని చెప్పాలనిపించింది. "సుజాత కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. ఒక్కసారివెళ్ళి అతని చేతుల్లో వాలిపోయి నమ్మించేసినా చెప్పారి అనుకుంది. బలవంతాన శరీరంలోవున్న శక్తినంతా కూడదీసుకుని నిగ్రహించుకుంది.

'నువ్వు గూడా నా కిది చెప్పు—ఆరోజు నే నలా పశువులా ప్రవర్తించానని నీకు బాధగా లేదూ!' అన్నాడు రాజా.

సుజాత లేదన్నట్టు తలూపుతూ 'నా మాట కాదని నిర్లక్ష్యంగా వెళ్ళిపోయారన్న కోపం తప్పితే నాకేం లేదు. చిన్న పిల్లలు చెప్పిన మాట వినకపోతే తల్లి ఒకటి వేస్తుంది. అంతమాత్రాన తల్లికి అపేక్ష లేదని అనగలమా!"

"సుజా!" చటుక్కున రాజా ముందుకువంగి సుజాత చేతిని పట్టుకుని బలంగా తన వైపు గుంజుకున్నాడు. యథాలాపంగా నిలబడిన సుజాత అనుకోకుండా అతను చేసిన ఈ పనితో తూలి వచ్చి మంచంమీద పడింది. వెంటనే భుజాల చుట్టూ చేయివేసి దగ్గరకు లాక్కున్నాడు. ఇద్దరికళ్ళ కలుసుకున్నాయి. రాజాకళ్ళు కాంతివంతమైనాయి.

"ఇంత అర్థం చేసుకునే అమ్మాయివా! అంత పెంకెగా మాట్లాడి నన్ను రెచ్చగొట్టేది!"

"అంత ప్రేమించి ప్రాణంగా చూసుకున్న మీరేనా ఇలా పరుషంగా మాటలు విసిరేది?"

రాజావెంటనే సుజాత తలని గుండెకి హత్తుకుంటూ "మాటలుకాక నాకు మిగిలిం దేమిటో చెప్పమరి! ఆరోజు అలా అయిందని నామీద కసితో నువ్వు మాధవ్‌ని చేసుకోటానికి ఒప్పేసుకుంటున్నావేమోనని నాకు భయం. ఈర్ష్యతో మతిపోయినట్టయింది. నీమాట కాదన్నందుకు నే నెంత పరితపించిపోయానో నీ కెలా తెలుస్తుంది తెలుసా సుజా! ఒక్కటి ఆలోచించు. నీ మాట కాదనే సాహసంలేక నేను మానేశాను అనుకో! నా బదులు ఇంకోఅతను సెలెక్ట్ అయ్యేవాడు. పేపర్లో వార్తలు చూసినప్పుడల్లా, రేడియోలో కామెంటరీ విన్నప్పుడల్లా దీనికంతటికీ కారణం నువ్వేననిపించేది. అసహ్యం వేసేది. నువ్వప్పుడు నా ఆలోచనల్ని, ఆశయాలని పంచుకునే ఆత్మీయురాలివిలాగాకుండా, నా కలల్ని నాశనం చేసే రాక్షసిలా, నా కాళ్ళకి వేసుకున్న బంధంలా కల్పించేదానివి. నువ్వంటే విసుగు పుట్టేది. ఇప్పుడు వెళ్ళానన్న మాటేగాని మనసంతా నీ దగ్గరే ఉంది—" రాజా జేబులు తడుముకుని జేబురుమాలు పైకి తీసి చూపిస్తూ 'ఇదుగో చూడు. ఆరోజు పారేసుకు వెళ్ళావు. దీన్ని ఎంత భద్రంగా దాచుకున్నానో— ఒక్క నిమిషం గూడా దీన్ని వదల్లేదు. ఇప్పుడు చెప్పు— నేను చేసింది మనిద్దరికీ మంచిదేనా కాదా?"

"మీరింత వివరంగా చెప్తే నేందుకు కాదంటాను?" అతని షర్ట్‌ని గుండెల దగ్గరగా గట్టిగా పట్టుకుంటూ అంది.

"తమరింత సావకాశంగా వినే అవకాశం ఇవ్వాలిగదా!" అంటూ సుజాత జుట్టు సరిచేస్తూ "సుజా! ఈ ప్రపంచంలో మగాడు పొందబోయే అన్నింటిలోకి స్త్రీ హృదయం అత్యుత్తమమైనదని, సాటిలేనిదని మాకు తెలుసు. కాని ఆ గుర్తింపుని మీ ఆడవాళ్ళు బలహీనతక్రింద తీసుకుని దానితో మా కాళ్ళని బంధించాలని చూడకూడదు.



"ఏమిటే, యీసారి ముఖచిత్రం అడ్డంగా వేశారూ?..."
"...ఏముంది, ఆఫోటో ఎవరో సినీతారది అయ్యుంటుంది..."

ఓడిపోయాను!

మా ప్రపంచంలోకి నువ్వుల్ని స్వేచ్ఛగా వెళ్ళనివ్వాలి.'' అన్నాడు.

సుజాత చప్పున అతని గుండెల్లో మొహం దాచేసుకుంది. చాలా సేపటినుంచి నిగ్రహించుకుంటున్న కన్నీరు కాల్వలు కట్టసాగింది. రాజా నిశబ్దంగా విడి విడిగా వదులుగావున్న సుజాత జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి నిమురుతూండిపోయాడు. కొద్ది సేపయింతర్వాత ఇందాక నువ్వన్న మాట లన్నీ మనఃపూర్వకంగా అన్నవేనా సుజా!'' అన్నాడు జీరవోయిన కంఠంతో. అతనికి అసలు సుజాత స్పర్శలోనే తన శక్తి అంతా ఇమిడిఉన్నట్లనిపిస్తోంది.

"ఏమాటలు?''

"నాకోసం మీ నాన్నావాళ్ళని కాదని కట్టు బట్టలతో వచ్చెయ్యటం—''

"ఉహు! కాదు అబద్ధం'' రోషంగా అంది.

రాజా నవ్వేసాడు. "పోన్లే! నాకు ఆ అబద్ధాలే నిజాలుగా కన్పిస్తున్నాయి. కాని— నువ్వు నిజంగా నాకోసం అలా వచ్చేస్తే— ఆ క్షణంనుంచి నాకు నీ సుఖం ముఖ్యం. నువ్వు కాదన్న పని ఏదీ చెయ్యను. చివరికి నువ్వు వద్దంటే క్రికెట్ గూడా మానేస్తాను.''

సుజాత వెంటనే చేయిచాచి అతని నోరు మూసేస్తూ, లేదు లేదు. ఎప్పటికీ అలా అనను. మనకు డబ్బు లేదనే బాధ గూడా వద్దు. నేను ఉద్యోగం చేస్తాను'' అంది.

"నా పిచ్చి సుజా! కట్టుకున్న భార్యకి అన్నం పెట్టలేని అసమర్థుడిని చేసుకుంటావా నువ్వు? లోకంచేత ఆ మాట వినమని ఎడనిస్తావా నేను! అదిగో ఆ బల్లమీద ఆ కాగితాలు చూడు. అన్నీ ఉద్యోగాలకి అప్లికేషన్లు. ఒకటి రైల్వేబోర్డు వాళ్ళది. ఇంకోటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాది. మరోటి పోలీస్ డిపార్ట్‌మెంట్‌నుంచి. నేనేం పని చేయ నవసరంలేదట. వాళ్ళ ఆఫీసులో ఉద్యోగం చేస్తానంటే చాలుట. అన్ని సౌకర్యాలు ఇస్తామంటున్నారు. మనిద్దరికీ ఏది నచ్చితే నేను దానికి ఒప్పుకుంటాను. సరేనా?''

సుజాత నిశ్శబ్దంగా అతనిహృదయానికి అంటుకుపోయింది.

ఇంత వివరంగా, ఇంత విశాలంగా ఆలోచించే రాజానేనా తను దూరం చేసుకోబోయింది భగవాన్!

"హార్లిక్స్ ప్లీజ్!'' నర్సు దగ్గుతూ అనటంతో ఇద్దరూ ఉలిక్కిపడ్డారు. రాజా చప్పున సుజాతని వదిలేసాడు. సుజాత ఖంగారుపడి దూరంగా జరిగి కూర్చుంది.

"నా కాబోయే భార్య!'' హార్లిక్స్ అందుకుంటూ సంజాయిషీ ఇచ్చుకున్నాడు.

"ఈ అమ్మాయా!'' నర్సు విచిత్రంగా చూసింది.

"అవును— ఏం?''

"ఈ అమ్మాయి ఉదయం వచ్చి తిరిగి వెళ్ళిపోయింది. సాయంత్రం అందరికంటే ఆలస్యంగా వస్తే వెళ్ళిపోయింది వెళ్ళిపొమ్మన్నాను'' నమ్మలేనట్టు సుజాతని చూస్తూ అంది.

"ఏమిటి? నిజంగా!''తెల్లబోతూ అడిగాడు రాజా.

సుజాత జరిగిందంతా క్లుప్తంగా చెప్పింది.

"ఏం తెలివి? పిచ్చిదానిలా ఎండలో అక్కడా తిరుగుతున్నావా? చిన్న చీటిమీద పేరు వ్రాసి పంపకూడదూ? నేనిలా ఇక్కడ నీ కోసం ఇప్పుడొస్తావు, అప్పుడొస్తావు అని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు చూస్తుంటే—అందుకే మొహం అలా వాడిపోయింది. ఇదుగ ఈ హార్లిక్స్ తాగు—''

"వద్దు— వద్దు'' సుజాత వారించబోయింది.

"తాగమంటుంటే— వినవు కదూ! వూ!'' అక్కడున్న నర్సుని లక్ష్యపెట్టకుండా సుజాత నోటికి హార్లిక్స్ అందిచ్చాడు.

"మిస్టర్ రాజశేఖర్! మీ మోచేతికి బాండేజ్ ఉందన్న సంగతి మర్చిపోతున్నారు మీరు—''ధుమ ధుమలాడుతున్న మొహంతో అనేసి నర్సు విసవిసా వెళ్ళిపోయింది. క్షణంసేపు నర్సు మొహంలో కన్పించిన ఈర్ష్యకి సుజాత గుండెలు గర్వంతో ఉప్పొంగినాయి.

"నిజం— మీ కట్టు'' అంది అతని చేతిమీద తన చేయి ఆనిస్తూ.

"ముందు నువ్వు మాట్లాడకుండా తాగు' కసిరాడు రాజా! ఎంత పిచ్చిపిల్లలా తనకోసం ఈ మిట్ట ప్రక్కల ఉదయంనుంచి వాడిపోయిన మొహంతో తిరుగుతోందని తనకేం తెలుసు! ఇక్కడేమో ఎంత సేపటికి ఎవరెవరో వస్తారుగాని తనకి కావల్సిన వ్యక్తి రాదయ్యె నయం! సమయానికి శ్యామలా, మాధవ్ రాకపోతే ఇంకా అపార్థాల వీడలు మరింత చిక్కపడేవేమో! ఈర్ష్యతో గుడ్డిదైన తన మనసు విచక్షణా జ్ఞానాన్ని కోల్పోతే, అభిమానంతో రోషంతో సుజాత మరింత తలతిక్కగా మాట్లాడి వెళ్ళిపోయింది.

"సుజా! ఇంకెప్పుడైనా ఇలాటి పరిస్థితులొస్తే ఎప్పటికైనా నేనే ఓడిపోయి నీ దగ్గరకు వచ్చేలా చేసుకో. అంతేగాని''

"వద్దు వద్దు. ఇంకెప్పుడూ వద్దు. ఒక్క నిమిషం గూడా నేను భరించలేను. అందులో మీరు ఓడిపోయారనటం అసలే భరించలేను'' గ్లాసు తోసేసి ఆవేశంగా అతని గుండెల్లో తల దాచుకుంటూ అంది.

"ఎందుకని? భార్యాభర్తలైనా అపార్థాలు రాకుండా ఉంటాయా! తప్పు తెలుసుకుంటే ఓటమిని ఒప్పుకోవటంలో తప్పేముంది?'' ఆశ్చర్యంగా అన్నాడు.

సుజాత అడ్డంగా తల తిప్పుతూ "మీరు ఓడిపోయారు అనటం నేను సహించలేను. చివరికి నాదగ్గరైనా సరే—''

"ఎందుకని? క్షణం క్రితం విస్పష్టంగా, నిర్భయంగా నువ్వు 'ఓడిపోయాను' అనేసావు!''

"నా మాట వేరు''


"లేదు సుజా లేదు. హృదయాలు కలిసిపోయి ఆత్మలే ఏకమైపోయిన చోట గెలుపు ఓటమి ప్రసక్తే లేదు. నేను గెలిస్తే నువ్వు గెలిచినట్టే— నువ్వు ఓడిపోతే నేను ఓడిపోయినట్టే. అది మాటల్లో మనం చెప్పుకో నవసరంలేదు'' అతని కనుకొలకుల్లో నీళ్ళు నిలిచాయి. క్షణంసేపు అతని కళ్ళలోకి చూస్తుండిపోయిన సుజాత మెల్లిగా అతని గుండెల్లో తలదాచేసుకుంది రాజా చేతులు చాలాసేపటివరకూ సుజాత వాడిపోయిన మొహాన్నీ, చెదిరిపోయిన జుట్టుని నిమురుతూ ఉండిపోయినాయి.

★

వైజ్ఞానిక గాథాశతి

6

డాక్టర్



పసుపు జ్వరము

ప్రథమ ప్రపంచ యుద్ధము అప్పుడే ముగిసింది. న్యూయార్కు నగరపు రాక్‌ఫెల్లర్ వైద్యపరిశోధన శాలాకారికి ఒక అర్జెంటు లేఖ వచ్చింది. "గ్వాయాక్విల్ నగరము, ఈక్వెడారు. అయ్యా నగరము పసుపు పచ్చ రోగమువ్యాపించడముతో వరకమైంది. ప్రజలు మలమల మాడిపోతున్నారు. వైద్య సహాయము పంపి రక్షించ ప్రార్థన." అధికారి ఒక్క క్షణము విస్తుపోయాడు 'యుద్ధము దాటగానే ఇదేమిటి' అని. అయితే, ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవలసినదే. మెరికెల్లాంటి వైద్యుల్ని ఎంచి ఆయన గ్వాయాక్విల్‌కి పంపేరు, ఆ వైద్యులు జాగ్రత్తపరిశీలనతో ఆ రోగాన్ని అదుపులోకి తెచ్చారు కాని దాన్ని నిర్మూలించాలంటే ఆ రోగానికి వాహకమైన దోమనీ, కారణమైన సూక్ష్మ క్రిమినీ నిర్మూలించాలని వారు గుర్తించి మొదట దోమల పని పట్టాలని ప్రారంభించారు.


ఉన్న దోమల్ని చంపేయడము కంటే ఉత్పత్తి అయ్యే దోమల్ని నివారించడము సాధ్యమైన పని. మలేరియా, చోద జ్వరమూ కలిగించే దోమలు ఆరుబయటి నిలవ నీటి గుంటలలో గుడ్లు పెట్టి వంశాభివృద్ధి చేసుకుంటాయి. కనక ఆ గుంటలలో క్రూడు ఆయిలూ, ఫినైలూ చల్లిస్తారు మ్యునిసిపాలిటీవారు. పచ్చ రోగక్రిముల్ని వహించేది దోమయే నని అంతకుముందే నిర్ధారణ అయింది. పోల్షర్లిద్దరు పసుపు రోగముతో బాధపడి మరణించినవారి గుడ్డలలో ఆ శయ్యలమీద పడుక్కుని నిద్రలు తీశారు. వారికా రోగము అంటలేదు. డాక్టరు లాజీరు—పసుపు రోగానికి వాహకమని తరువాతి పరిశోధనలు గుర్తించిన—దోమచేత కుట్టించుకుని పచ్చ రోగము తెచ్చుకుని చచ్చిపోయాడు. పచ్చ రోగము తెచ్చే దోమలు ఆరుబయటి నిలువ నీటిమీద కాదు గుడ్లు పెట్టేది, ఇళ్ళలోని గంగాళాలూ, నీళ్ల పీపాలూ, తొట్టెలూ, డబ్బాలూ, పూలతొట్టెలూ వంటి వాటిమీద పెట్టుతాయి. వాటికి సూర్యరశ్మి పనిపడదు, నివాస స్థానాల నీడలే కాని! ఒక ఆడదోమ ఒక్కొక్కసారి మూడు నూటయాభయి గుడ్లు పెడుతుంది. ప్రతీ గుడ్డునుంచి ఒక పురుగు వచ్చి, క్రమంగా మారి చివరికి దోమగా రూపొందుతుంది. ఆడదోమలు ప్రాణులను కుట్టి నెత్తురు పీల్చే జీవిస్తాయి. అది కుట్టిన వ్యక్తి పసుపు రోగముతో బాధపడే వాడే అయితే ఆ రోగ క్రిములు దోమ నెత్తురులో ప్రవేశించి పది పన్నెండు రోజులలో అది మళ్ళీ కుట్టిన ఆరోగ్యవంతుడికి పచ్చ రోగము తేగల పరిణతికి వస్తాయి.

నీటివసతి ధారాళంగా లేని నగరాలలో గృహస్థులు నీటిని నిలవ చేసుకుంటారు. గ్వాయాక్విల్‌లో ధనవంతులు డాబాలమీది టాంకుల లోనూ సామాన్యులు పీపాలూ తొట్టెలలోనూ నిలవచేసుకుంటున్నట్టు చూచారు వైద్య సంఘము వారు. ఈ తొట్టెలూ టాంకులూ తీయించేస్తే ఏడువేల టాంకులూ ముప్ఫై అయిదువేల పీపాలూ లోపించిపోతాయి. నగరవాసులకు శుభ్రమైన నీరు సప్లయి చెయ్యగల ఆధునిక పద్ధతులు అనుసరిస్తే దోమల బెడద తగ్గిపోతుంది. నీటిసప్లయికైతే ఏర్పాటులు ప్రారంభించారు గాని, దానికి రెండేళ్ళు పట్టుతుందే, ఈ లోపుగా దోమల విపత్తుమాట?

అన్ని నీటి వసతులనూ దోమలు దూరలేని తీగె జల్లెడతో చుట్టిపెట్టడము సాధ్యపడే ఉపాయము కాదు. ఖర్చుమాట ఎలాగున్నా ఆ తీగె జల్లెడ తెరల సప్లయి మాటో? అంత నీటినీ పడపోత పెట్టమనడమూ అంత అసాధ్యమూ అయిన ఉపాయమే.

కనుక, దోమ గుడ్లను తినేస్తాయి అన్న సంగతి గుర్తుకు వచ్చింది. 'మిన్నో' చేప ప్రవాహజలము మీది దోమ గుడ్లను తినేస్తుంది. కాని నీటి తొట్టెలలో నాచువంటి ఇతర ఆహారము లభ్యపడడమువల్ల ఆ చేప దోమగుడ్లని అన్నిటినీ తింటుందన్న విశ్వాసము లేదు. పైగా మిక్కిలి చేదలు ముంచే దెబ్బకే అది చచ్చిపోతుంది. 'హాయిజాన్' అన్న చేప దోమగుడ్లను అపరిమితంగా మింగుతుంది, ఆపాటి ఈపాటి దెబ్బకి చచ్చిపోదు. అయితే దాని విహార విలాసానికి తొట్టెలూ, టాంకులూ చాలలేదు. తుప్పుమని నాలుగేసి అడుగులు పైకి ఎగిరి పడేది ఆ చేప. తర్వాత సార్డన్ చేపను ఉపయోగించారు. ఇది దోమగుడ్లు తేలే నీటి ఉపరి భాగముమీదే విహరిస్తుంది గాని కొంచెము చప్పుడైతే చాలు నీటి అడుక్కిపోయి తల దాచుకుని అంతా నిశ్చలమైన తరువాతగాని పైకి రాదు. పైగా మిక్కిలి ఇది ఆ దేశంలో అరుదు కనక వ్యయము హెచ్చు కూడాను.

చివ్వరికి 'చాలకో' అన్న చేపని ఉపయోగించారు. అది చాలా జాస్తిగా దొరికింది, చవక కూడాను. ఆ రకము చేపల్ని వేలకొద్దీ పట్టి, అవి నివసించే నీరువంటి నీరే ఉన్న బావులలో (పరిమిత ఆవరణలలో) కొన్నాళ్ళు ఉంచి, తరువాత వూరిలో వాడుతుండే నీరు గల బావులలో ఉంచి ఆ నీటికి అలవాటుచేసి—, ఆ తరువాత వాటిని తొట్టెలలోకీ, టాంకులలోకీ మార్చారు. ఆహారము తగ్గించడమువల్ల ఆకలిగా ఉండినవేమో, స్వల్ప కాలంలోనే అవి దోమ గుడ్లన్నిటినీ శుభ్రంగా తినేశాయి. అప్పటినుంచి గ్వాయాక్విల్‌లో పచ్చ రోగము లేదు. వాహకమైన దోమ నశించింది. మరి అది వ్యాపించే దారి లేకపోయింది. ఇంగ్లండులో దోమల్నీ, ఈగల్నీ హతమార్చారు. వాటివల్ల వ్యాపించే అంటురోగాలు ఇంగ్లండులో లేవు. మన దేశంలో ఈగలు, దోమలు, నల్లులు, ఎలకలు, కుక్కలు, లక్షోపలక్షలు! రోగాలు రాకుండా ఎందుకుంటాయా? ★



అపస్వరం

మూలం త్రివేణి

అనువాదం శర్వాణి

జరిగిన కథ

తల్లిదండ్రులిద్దరూ కోల్పోయి అనాథయైన మీరను పెదనాన్న కృష్ణయ్యగారు చేరదీస్తారు. ఆడపిల్ల భారాన్ని నెత్తినవేసుకోడం వల్ల భవిష్యత్తులో చిక్కులెన్నో ఎదురవుతాయని ఆయన భార్య హెచ్చరిస్తుంది. చదువుకోసం ఇంటిపని విషయాల్లోను ఎంతో చురుకైనగా ఉన్న మీరకు పెద్దమ్మ ఆటంకం ఎదురౌతూ ఉంటుంది. కాల ప్రవాహంలో కొన్నేళ్ళు గడుస్తాయి. మీర అన్న గోపి డాక్టర్ పూర్తి చేస్తాడు. మీర కూడా కాలేజిలో చేరుతుంది. తను కూడా డాక్టర్ అవాలనుకుంటుంది. రాధ, గోపాలం దంపతులవుతారు. శాము, మీరలు పరస్పరం ఆకర్షించుకుంటారు. శాముతో వివాహానికి పెద్దలు చేసే ప్రయత్నాలు చదువుకు అడ్డ మీరకు తెలియవు శాముతో మీర వివాహం జరిగిపోతుంది.

6

రాత్రి మీర గదిలోకి వచ్చినప్పుడు శాము హృదయం గడియారానికన్నా గట్టిగా కొట్టుకుంటూంది. గదిలోని దీపం కూడా అత్యాశతో మీరవేపే చూస్తున్నట్టుంది. మీర లోపలికివచ్చి, తలుపు గడియవేసి, తలుపు నానుకుని నుంచుంది. శాము అభిమానంతో తన భార్యవేపే చూస్తున్నాడు. అందమయిన గుండ్రని మొహం గుప్త సౌందర్యానికి తెరవేసినట్టున్న కనకాంబరపు రంగు చీర మెరుస్తున్న దుద్దులు, అంతకన్నా కాంతివంతంగా మెరుస్తున్న కళ్ళు. శాము అపూర్వ సౌందర్యాన్ని తిలకిస్తూ తన్మయుడై తన్ను తాను మరచాడు. మీర చేతులను వీపు వెనకగా పెట్టుకొని కొద్దిగా తల పైకెత్తి దోమ తెరవేపే చూస్తూంది. చూపు అక్కడున్నా, మనసు అక్కడ లేదని, ఆమె హృదయానికి తెలుసు. నగల బరువుతోనూ, ఆయాసంతోనూ నుదుటిమీద స్వేద బిందువులు నిలిచాయి. శాము నెమ్మదిగా నడచివచ్చి మీర చేతిని పట్టుకొని,

"మీరా..." అన్నాడు.

అతని పొరటు వేలితో మీర కోమలహస్తం కొద్దిగా వణికింది

"ఏమిటి అంతగా ఆలోచిస్తున్నావు! ఈ రోజు కూడా టికెట్టు కొనాలనా?"

"..."

"నన్నే కొనేసుకున్నావు, ఇంకా ఎందుకు అంత ఆలోచన?"

భర్త ప్రియ వచనాలకు, మీర ముక్తసరిగా "ఏమీలేదు" అంది.

"అయితే నీ మొహం అలా వాడిపోయిందేం?"

మీర తల అడ్డంగా తిప్పి నవ్వింది. నీలపు రంగు రాళ్ళ జూకాలు గర్వంతో ఆమె నునుబుగ్గల మీద వూగులాడాయి. శాము వూగుతున్న జూకాలను తన చేతో పట్టుకొని,

"ఈ జూకాలను చూస్తే నాకసూయే" అన్నాడు.

"ఏం?"

"అవెప్పుడూ నీ బుగ్గల్ని స్పృశిస్తుంటాయి. నాకులేని అదృష్టం వాటికుందికదా అని."

మీర బుగ్గలు ఎర్రబారాయి.

"నాకూ ఆ అదృష్టం కావాలి"

"................"

"సరేనా?"

మీర చీరకొంగున తన చేతులతో మెలిపెడుతూ నుంచుంది. ఆమెకే తెలియకుండానే ఆమె చెంప అతనికి దగ్గరగా వచ్చింది. శాము తన బుగ్గను ఆమె బుగ్గమీద ఆన్చి,

"రాత్రంతా ఇలాగే గడిపేద్దాం" అన్నాడు

మీర నొప్పితో నుదురు చిట్లించింది. శాము మొహంమీదున్న మూడు రోజులగడ్డం, ఆమె మృదుచర్మానికి నొప్పి కలిగించింది. మీర మెల్లిగా విడిపించుకొని, తన చెంపను అరచేతితో రుద్దుకుంది.

"ఏం నొప్పిగా ఉందా? మేము పల్లెటూరి వాళ్ళం రోజూ క్షవరం చేసుకొనే అలవాటులేదు .. లైటు ఆర్పనా?"

మీర వద్దని తల అడ్డంగా తిప్పింది రెండు మూడుసార్లు ప్రయత్నించి, ఆఖరికి ధైర్యం తెచ్చుకొని,

'నే నొక టడగాలనుకుంటున్నాను" అంది.

"అడిగేసేయ్ దాని కింత సంకోచమెందుకూ? ఇంకా కాలేజి అమ్మాయిలంటే చాలా ధైర్యవంతులనుకుంటున్నానే."

కాని మీర నోరు విప్పలేకపోయింది శాము అది గమనించి, చిరునవ్వు నవ్వి,

"నోటికి వేసిన తాళం నన్ను తెమ్మంటావా?" అంటూ ముందుకు వంగాడు. తరువాత ఏం జరిగిందో మీరకు తెలియలేదు తల తిరిగినట్టనిపించింది నన్నటి నడుమును చుట్టిన ఆ బలమయిన చేతుల ఆశ్రయమే లేకపోతే మీర క్రింద పడిపోయి ఉండేది. మొహమంతా చెమట పట్టింది. శాము మొహాన్ని వెనక్కి జరిపి,

"నే నడుగుతానన్నది ఇంకా అడగలా" అంది.

శాము తన అత్రత తో సిగ్గుపడుతూ "త్వరగా చెప్పండి రాణీ ఏమడుగుతావో అడుగు" అన్నాడు.

"మరి. ...మరి......నన్నెప్పుడు తీసుక వెడు తారు పల్లెకు?"

"ఓ! అప్పుడే మన పల్లె చూడాలని మనసు పుట్టిందా? రేపే వెళ్ళిపోదాం. నిజంగ ఎంత బావుంటుందనుకొన్నావ్ నందనవనమే అనుకో. ఇదివరక నువ్వులేని నా జీవితం శూన్యంగా ఉండేది. నువ్వొచ్చాక ఇక అంతా వెలుగే. నవ్వుతూ నవ్విస్తూ వెడుతూంటే. ....ఎందుకులే రేపు నువ్వే స్వయంగా చూస్తావుగా?"

మీర తల దించుకుని, "నే నడుగుతున్న దది కాదు" అంది

"మరింకేమిటి? తొందరగా చెప్పకూడదూ? ఎంత మంచి క్షణాలు వృథాగా గడచిపోతున్నాయో చూడు."

"నాకు డాక్టరవాలనివుంది. చదవనా?"

ఈ మాట విని శాము కౌగిలి సడలింది.

చిరునవ్వు నవ్వి, "ఊం. నీ విరహంతో బాధపడుతున్న నా రోగాన్ని నయంచేసే డాక్టరవ్వు చాలు" అన్నాడు

'తమాషాకాదు నిజంగానే అడుగుతున్నా."

"నువ్విక్కడ చదువుతూ కూర్చుంటే నా గతేం?"

"ఇదివరకూ నేనే ఉన్నానా?"

"గాలి, అన్నమూ, నీరు లేకపోయినా పరవాలేదు. నీ తీయటి ముద్దులులేక నేను బ్రతుకలేను."

మీర చిన్నబుచ్చుకొని, "అయితే చదువు ఆపేయమంటారా?" అంది.

"అవును మీరా నువ్వింకా చదివి ఏంచేయాలి? నా హృదయపు రాణిగా నన్ను ఏలుకో. కాలేజీ కుర్రాళ్ళకు రాణిగా ఉండక్కర్లా."

"నను కాలేజీ కుర్రాళ్ళతో స్నేహం పెంచుకుంటానని మీకేమయినా. . ."

"ఉహూ అదికాదు నే నలా అనటంలేదు. నిన్ను వదలి ఒక్క క్షణం కూడ ఉండలేను నేను. నన్ను వదలి ఉండకు ."

అలా చెప్పుతూండగానే, అతనికంఠం భారమయింది మీరను గట్టిగా తన వేపు లాక్కున్నాడు.

శాము నిద్రపోయిన గంటసేపటికి కూడా మీరకు నిద్ర పట్టలేదు మనసు అసమాధానంతో హాయిగా పడుకోనివ్వకుండా మొండికేస్తోంది.

మరునటిరోజు శాము వేపు బంధువులంతా ప్రయాణమయ్యారు.

"మనం కూడ ఈరోజే వెళ్ళిపోదాం" అన్నాడు శాము.

"పెదనాన్నతో చెప్పండి" ఏ భావమూ లేకుండా అంది మీర.

"నీకేమనిపిస్తూంది రాణీ?"

"నాకేమీ అనిపించటంలా"

"నేను నమ్మను. మన పల్లెటూరికివెళ్ళి అన్నీ చూడాలనిపించటంలేదూ? నిజం చెప్పు. నాకేమో మన మెప్పటికి వెళ్ళిపోతామా? జంట పక్షుల్లా ఎప్పుడు హాయిగా ఉంటామా అనిపిస్తూంది."

నేనిక వెడతాను. మీ అత్తయ్యావాళ్ళు ప్రయాణమవుతున్నారు."

శాము 'ఒక్క నిముషం ఇలారా' అంటూ ప్రతిమాలుతున్నాడు.

మీర ఒక అడుగు వెనక్కివేసి ఏమీ తెలియనట్లు "ఎందుకూ" అంది.

"దగ్గరికి రా మరి, చెపుతాను."

"ఊహూ ఇక్కడే ఉంటాను చెప్పండి"

"సరయితే నేనే వస్తున్నాలే" అంటూ శాము లేచిబోయేసరికి మీర అందకుండా పారిపోయింది.

శాము మేనమామ, అత్తయ్యా వాళ్ళంతా ప్రయాణానికి సిద్ధమయ్యారు. శాము మీరను స్టేషనుకు వెళ్ళుదాం రమ్మన్నాడు.

"ఎండగా ఉంది."

"బండిలో వెళ్ళొద్దాంలే"

మీర విధిలేక ఒప్పుకుంది. తెల్లవాయిల్ చీర కట్టుకుని, హాస్పిటల్ నర్సులావున్న మీరని చూసి శాము,

"ఈ చీర వద్దు. బాగాలేదు" అన్నాడు.

"ఏమయిందేమిటి ఇలా సరళంగా ఉండడమే నా ఇష్టం."

"ఊహూం. అలా పిల్లేదు. ఏది? నీ చీరలన్నీ చూపించు"

మీరకు వినుగనిపించింది. పెట్టెలోని చీర లన్నీతీసి చూపించింది. శాము నిశ్చితార్థం రోజు తను ఏరి కోరి తెచ్చిన లేతాకుపచ్చ జరీ చీరతీసి కట్టుకోమన్నాడు.

స్టేషన్నుండిరాగానే మీర, "ఎండకూ పట్టు చీరకూ పడదు" అంటూ చీర మార్చుకోవడానికి వెళ్ళబోయింది

"అప్పుడే తొందరేమిటి? కూర్చో"

"ఎందుకూ"

"నేనింకా నిన్ను సరిగ్గా చూడనేలేదు."

"నిజంగా?"

"ఆ"

"మీ కెక్కడో పిచ్చి అంతే."

"నిజమే నాకు నీ పిచ్చి"

మామగారి బలవంతానికి శాము ఓ రెండు రోజులు వారి ఆతిథ్యాన్ని స్వీకరించక తప్పలేదు కాని తన వూరిలో ఉండే స్వేచ్ఛ, ఇక్కడెలా లభిస్తుంది? పల్లెటూరిలో పుట్టి పెరిగిన మనిషతను. ఎక్కువ రోజులు వూరు విడచి ఉండట మంటె తల్లిని వదలిన పిల్లాడిలా అయిపోయే వాడు. పల్లెటూరంటే తల్లిమీదున్నంత ప్రేమా, అభిమానమూను. అక్కడి ప్రకృతి సౌందర్యం ప్రశాంత వాతావరణం, చూపు ఆనినంతమేరకూ పచ్చగా కనుపించే పొలాలు, చెరువూ ఇవన్నీ అతన్ని తమ వాడిగా చేసుకున్నాయ్. వాటి తోడు లేకపోతే అతని ప్రాణం విలవిల్లాడిపోయేది. బస్తీకివచ్చి అక్కడుండి పోవలసినపుడల్లా అతని హృదయం నీటినుండి బయటపడ్డ చేపలా విలవిల్లాడిపోయేది. పల్లెటూరినుండి బయటకు వస్తే మళ్ళీ వూరు చేరేదాకా అతనికి శాంతి లభించేదికాదు. పెళ్ళయ్యాక ఇంకా మైసూరులో ఉండటం చికాగ్గా వుందతనికి. కాని కొత్త పెళ్ళాం, రూప సౌందర్యాలు, సహవాసం అతడికి ఈ రెండు రోజులూ పల్లెనుండి—దూరంగా ఉండే శక్తి నిచ్చాయి.

రెండు రోజులు మీరతో సినిమా, షికార్లు అంటూ తిరిగాడు. దుమ్ము నిండిన రోడ్డుగుండా షికారు వెళ్ళేటప్పుడు అకృతక వాతావరణాన్నిచూసి శాము వ్యంగంగా నవ్వి,

"మన పల్లె అంటే నిజంగా స్వర్గమే. అక్కడ మైమరిచి నడిచే ప్రేమికులను ఏ కారు హారన్నూ విడదీయదు. కృతక దీపాలు లేవక్కడ. చంద్రుని కాంతే మనకు పెట్టని దీపం. పాడే పక్షులే స్నేహితులు. పచ్చటి చేల మధ్యలో తిరుగుతూంటే ఇంకేమీ కావాలనిపించదు" అన్నాడు.

"మీ పల్లెటూరిని పొగడటమంటే పరమాన్నం తింటున్నట్టుంటుందికదూ మీకు?"

"అలాగే అనుకో. పరమాన్నమున్నంత తియ్యగానూ ఉంటుంది మా పల్లెటూరు."

"చూడాలయితే"

"దానికేం? రేపే వెళ్ళిపోదాం. ఈ రోజే మామగారితో చెపుతాను."

పల్లెటూరు వదలి వచ్చినప్పటినుండి తల్లి నుండి దూరమయిన లేగదూడలా అల్లల్లాడి పోతున్నాడు శాము. అదీకాక, అతడికి కావలసినంతగా మీర సాన్నిధ్యం లభించటంలేదు. ఇల్లు ఇంకా కొంతమంది చుట్టాలతో నిండింది. ఎంతో ప్రయత్నంమీద మీర కనుపించినా, అల్లరిచేస్తూ తిరిగే కుర్రాళ్ళ మధ్యన ఏకాంతం లాభించేది కాదు. ఇంట్లో అందరూ పనులు చేసుకుంటూంటగా తలుపులు బిగించి గదిలో కూర్చోటానికి మీరససేమిరా ఒప్పుకునేదికాదు.

ఆరోజు సాయంత్రం షికారునుండి తిరిగి వచ్చాక గదిలో ఒక్కడే కూర్చోటానికి విసుగేసింది శాముకు. అందరిముందు మీరని పిలువ లేదు. మెల్లిగా పెద్దక్క కొడుకు పదేళ్ళ బాలుని పిలచి,

"అక్కయ్యతోచెప్పి ఒక్కగ్లాసు మంచినీరు తెమ్మను" అన్నాడు.

బాలు "అక్కయ్యా బావకు మంచినీరు కావాలట" అని గట్టిగా అరుస్తూ లోపలికి వెళ్ళాడు.

మరో నిముషంలో మీర మంచినీటి గ్లాసుతో వచ్చింది.

"తీసుకోండి."

"నాకు కావలసినది అదికాదు."

"మీకేం వేళాపాళా లేదు" అని కోంటెగా నవ్వింది మీర. శాము బదులు చెప్పకుండా మీరను తన వేపుకు లాక్కున్నాడు.

"అక్కయ్యా......" అంటూ లోపలి కొచ్చాడు బాలు.

మీర బెదరి శామునుండి విడిపించుకొని "ఏవిట్రా బాలూ?" అంది.

"అందరం తొందరగా భోజనాలుచేసి రెండో



"అట సినిమాకు వెడదా మంటూంది అమ్మ"

మీర శామువేపు చూసింది. పూర్తి రుచి చూసే లోపుగానే మామిడిపండును కింద పడవేసుకొన్న కుర్రాడి మొహంలావుంది శాము ముఖ భావం. మీర అది గమనించి కొంటెగా నవ్వుతూ,

"మనం కూడా వెడదాం. పద్దక్క ఉదయమే రైలుకు వెళ్ళిపోతారు. మనం వెళ్ళకపోతే బావుండదు." అంది.

"నేను రాను. కావాలంటే నువ్వు వెళ్ళు"

"తప్పకుండా వెడతాను" అంటూ వెళ్ళిపోయింది మీర.

ఇక మైసూరిలో ఉండలేకపోయాడు శాము. పల్లెటూరి పిలుపు బలమయింది. అందరూ సినిమాకు వెళ్ళిపోయాక, కృష్ణయ్యగారి దగ్గరికి వెళ్ళి,

"రేపు వెడుతున్నాను మావయ్యా" అన్నాడు.

"అప్పుడే తొందరేమిటయ్యా వెడుదువు గానిలే"

"వీల్లేదు మావయ్యా. చాలా పనులున్నాయ్. ఇప్పటికే ఆలస్యమయింది. ఫలానా రైలుకు వస్తున్నానని ఉత్తరం కూడా రాసేశాను."

"సరయితే అలాగే వెళ్ళు. కొద్దిరోజులాగి మీరను తీసుకొస్తాను."

శాము సంకోచంతో "మీర కూడా నాతోనే వస్తుంది" అన్నాడు.

కొత్తగా పెళ్ళయిన దంపతుల మనోభావాలను అర్థం చేసుకున్న కృష్ణయ్యగారు మనసులోనే నవ్వుకుంటూ, వారి ప్రయాణానికి అనుమతించారు.

ఉదయపు రైలుకే ప్రయాణం నిశ్చయమయింది. ఇంత త్వరగా పతి గృహానికి వెళ్ళాలన్న కోరిక లేకపోయినా, ప్రతిఘటించలేక తన సామాన్లను సద్దుకుంది మీర. కమలమ్మగారు బుట్ట నిండా ఫలహారాలు నింపి ఇచ్చారు. మీర వెళ్ళే ముందు పెద్దమ్మకూ, పెదనాన్నకూ నమస్కరించింది. తల్లీ తండ్రీలేని అనాథ మీరను అత

అపస్వరం

వారింటికి పంపేటపుడు, కృష్ణయ్యగారి కళ్ళు చెమర్చాయి.

"మీరను బాగా చూసుకో శామూ" అన్నారు రుద్ధకంఠంతో.

మీర వెళ్ళిపోతుందన్న ఊహనే భరించలేని శ్రీపాదు తన దుఃఖాన్ని ఆపుకోలేక లోపలెక్కడో దాక్కున్నాడు.

శాము సెకెండ్ క్లాసు కంపార్ట్మెంటులో తమ సమాన్లను సర్దాడు. మీర,

"ఏమైనా పుస్తకాలు తీసుకుంటే బాగుండేది. ప్రయాణమంటే విసుగు నాకు" అంది.

"ఏం? నే నున్నానుగా" అంటూ పుస్తకాల కోసం దిగాడు శాము. మీర కూడ అతనివెంట నడిచింది.

శాము ఆ వెలవి "కథగార", "కథావళి" తీసుకుని పర్సుతీశాడు.

మీర "పెర్ల్‌బక్ పుస్తకా లున్నాయా?" అంది.

"పెవిలియన్ ఆఫ్ ఉమన్', 'ది ప్రామిస్', "డ్రాగన్‌సీడ్", "ది మదర్" అంటూ నాలుగు పుస్తకాలుతీసి మీర కిచ్చాడు. మీర పేజీలు తిప్పుతు శాము వేపు చూసింది. అతను ఆ పుస్తకాలనే చూస్తున్నాడు.

మీర మెల్లిగా "ఈ పుస్తకాలు తీసుకోనా?" అంది. తనకు కావలసిన ఓ పుస్తకంకోసం భర్తని డబ్బడగాల్సిన సన్నివేశం మీరకు అవమానకరంగా తోచింది. శాము ఎక్కడ వద్దంటాడో ఎక్కడ కొట్టువాడిముందు అవమానపడాల్సివస్తుందోనని అనిపించినా, చదవాలన్న బలవత్తరమయిన కాంక్షను అణచుకోలేక ధైర్యంచేసి అడిగింది. శాము,

"ఓ, దానికేం తీసుకో" అన్నాడు.

మీర హాయిగా నిట్టూర్చింది. పుస్తకాలతోవచ్చి పెట్టెలో కూర్చుంది. శాము కాస్సేపు బయటనే తిరుగుతూఉండి తరువాత పెట్టెలో ఎక్కి తలుపు వేశాడు.

"హమ్మయ్య, మన మిద్దరమే ఉన్నాం. ఇంకెవరూ రాకపోతే బాగుండును" అంటూండగానే తలుపు తెరుచుకుని, యూనివర్శిటీ ప్రొఫెసర్ ఒకాయన హిందూపత్రిక చేతిలో పట్టుకొని లోపలికి ప్రవేశించాడు. శాము మొహం వెల వెల బోయింది. మీర చిన్నగా నవ్వి మొహం అటు తిప్పుకుంది.

హీరోడె స్టేషన్ వస్తూండగానే శాము లేచి తలుపు దగ్గర నుంచుని బయటికి చూడసాగాడు. బండివాడు వచ్చాడా అని చూస్తున్నాడు. వీరి కోసమే చూస్తున్న నింగడు యజమాని కనిపించగానే మొహం చాటంత చేసుకొని, "దండం అయ్యా" అన్నాడు. మీరనుచూసి, "దండాలు అమ్మగారు" అన్నాడు.

మీర ఏమనాలో తోచక వూరకే నుంచుంది. ఎండకు ఎండి నల్లబడిన చర్మం, అర్ధ నగ్నంగా నున్న దేహం, ఆ మురికి బట్టలు ఇవన్నీ చూసి జాలి వేసిందామెకు. చీపురుపుల్లలాంటి చేతులు కాళ్ళు, నూనె మొహ మెరుగక జడలు కట్టిన వెంట్రుకలు, పసుపురంగు కళ్ళు, బానలాంటి కడుపు, ఎలాటివారిలోనైనా జాలి పుట్టించే టట్టున్నాయి.

నింగడు లోపలికొచ్చి సామానులంతా బయటికి చేరవేశాడు. కూలివాడిని పిల్చి, ఇద్దరూ కలసి సామానులంతా బండిలో సర్దారు.

శాము తన ప్రియమయిన గిత్తలను చూసి సంబరంతో ఎన్నో రోజుల తరువాత చూచిన స్నేహితుడిని పలుకరించినట్టుగా,

"ఏమిట్రా రాముడూ ఎలా ఉన్నావ్, నింగా లక్ష్మణుడింకా అల్లరి చేస్తున్నాడా?" అనడిగాడు. నింగడు అక్కరతో గిత్త మెడ నిమురుతూ,

"పులిలాంటి గిత్తను, గొర్రెలా మచ్చిక చేసానయ్యా" అన్నాడు. గిత్త తన యజమానిని గుర్తించినట్టుగా మొహాన్నిశాము దగ్గరగా పెట్టింది. చేతులు కట్టుకుని దూరంగా నిలబడి చూస్తున్న మీర బెదిరిపోయి,

"అయ్యో! ఇటురండి. పొడుస్తుంది" అంది.

శాము దాని మొహం, గంగడోళ్ళను చేత్తో నిమురుతూ,

"ఇంటి బిడ్డలా పెంచాము. మీరా దీన్ని. నన్ను ఎప్పటికీ పొడవదు. నిమరాలన్న కోరికతో ముందుకొస్తుందంతే"

"పశువుల మనసు, దాయాదుల మనసు కనుక్కోలేరంటారు. మీతో చెప్పుకుందేమిటి అలా అని?"

"నోటితో చెపితేగాని అర్థంకాదా?"


"మీ భాష నా కర్థంకాదు, బాబూ ఎంతైనా మీరూ మీరు ఒకటి"

"ఆ మాట నిజమే. మా భాష నీ కర్థంకాదు."

శాము గిత్తలను ఆప్యాయంగా నిమురుతూ, వాటినే పరీక్షగా చూడసాగాడు. గిత్తలు ఎంతో ముద్దొస్తున్నాయి. తెల్లగా, నిండుగా మెరుస్తూ దేవలోకపు గిత్తల్లా ఉన్నాయి.

"రోజూ కడుగుతున్నావట్రా, గిత్తల్ని?"

"చిత్తం బాబయ్యా" నామొకం కన్పిచ్చేలా కడుగుతున్నానండయ్యగోరు."



గిత్తల క్షేమ సమాచారా లడగటంలో నిమగ్నుడయిన శామును హెచ్చరించింది, మీర.

"ఊఁ ఇక మనూరి 'కారు' ఆరోహించండి దేవిగారూ"

మీర బండి దగ్గరగావచ్చి నుంచుని శాము వేపు చూస్తూ, "ఎలా ఎక్కను?" అంది.

"ముందో కాలు పెట్టు. తరువాత ఇంకో కాలు పెట్టి ఎక్కేసెయ్."

ఆలాగే ఎక్కబోయి ముగ్గురించింది మీర. శాము జబ్బ పట్టుకుని, పడకుండా ఆపాడు.

"పోనివ్వు. నే నెక్కించేస్తాను, ఒక్కసారి"

మీరకు తను చదివిన ఇంగ్లీషు నవలలు, చూసిన ఇంగ్లీషు చిత్రాలు గుర్తుకొచ్చాయి.

"ఊరుకోండి బాబూ, మీకు పుణ్యముంటుంది. మీతో బయటకి రావడానికి భయమేస్తుంది నాకు. మీరు దూరంగా నుంచోండి. నే నెలాగో ఎక్కుతాను."

శాము దూరంగా నుంచున్నాడు. మీర రెండు సార్లు ప్రయత్నించి, ఆఖరికి ఎలాగో ఎక్కగలిగింది. మీర లోపల కూర్చున్నాక, శాము,

"నేను రావచ్చునా, ఇక" అన్నాడు.

"ఆ!"

శాము ఒక్క గంతువేసి బండిలోకి ఉరికాడు.

"ఇక పోనివ్వవోయ్. కాస్త నెమ్మదిగా తోలు మరి. మీ అమ్మగారికివన్నీ కొత్త భయపడుతారు."

"నాకేం భయంలేదు."

సింగడు, చాటీతో గిత్తల్ని స్పృశించగానే అవి పరుగు లంకించుకున్నాయి. మెడలో కట్టిన మువ్వలు మధురంగా గలగలమనసాగాయి. గడ్డి పరచిన బండిలో హాయిగా కూర్చోలేక అవస్థ పడుతున్న మీరనుచూసి, శాము,

"సింగా, బండిలోకి రెండు తలగడలు వేసుక రాలేకపోయావా?" అన్నాడు.

"ఎందుకండయ్యగోరూ. గడ్డి మోపుగా ఏసి పక్కలా తయారు జేసానుగదా"

"పక్కట! ముళ్ళకంపలా ఉంటేనూ" అని గొణుక్కుంది మీర.

"అయితే నేను చెప్పిన చోటులో కూర్చుంటావా మరి. గుచ్చుకోదు" అన్నాడు కొంటెగా శాము.

మీర కోపంగా అతనివేపు చూసింది.

శాము సింగనివేపు చూసి,

"వర్షం పడినట్టుంది కదరా" అన్నాడు.

"చిత్తం. నిన్న భారీగా వర్షం పడిందండయ్యా. మనం నాటిన కొబ్బరి చెట్లంతా బలేగా వస్తాయి. కానీ ఇంకా వర్షం పడాలండయ్యా."


"ఇంకా ఎంతదూరం బాబూ వూరు?" విసుకుతో అడిగింది మీర.

"ఇంకా రెండు మైళ్ళు పోవాలి"

వెనుకటిరోజు బాగా వర్షం పడినందువలన ప్రకృతి నిర్మలంగా ఉంది. రెండు వేపులా పచ్చటి వరిచేల మధ్య బండి నెమ్మదిగా సాగుతూంది. సింగడు ఉత్సాహంగా పల్లెపదాలు పాడుకుంటూ బండి తోలుతున్నాడు.

(సశేషం)

ఖారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం





మహిషాసురమర్దని
(పల్లవ శిల్పం)

శక్తి వేల్పుల కైనా మార్పులు తప్పవు

మహేష్

శక్తి అనే దేవతా సమూహాన్ని పార్వతి, కాళి అనే పేర్లకు గల పరిమితమైన అర్థంలో కాకుండా విస్తృతమైన అర్థంలో తీసికొన్నట్లయితే, ఈ దేవత కేవలం హిందూ దేవతా గణంలోనే కాకుండా ప్రపంచ దేవతాగణంలోనే ప్రాచీనమైనదని చెప్ప వచ్చును. పుట్టుకకు స్త్రీయే ప్రత్యక్ష కారణం కాబట్టి, ఈ ప్రపంచ సృష్టికి కారణమైన శక్తిని స్త్రీగానే ఆదిమ మానవులు భావించేవారు. సంరక్షించుట కూడా పుట్టించినవారి బాధ్యతే కాబట్టి తరువాత శక్తి సంరక్షకురాలుగా ఊహించబడింది. ఈ ఊహ దుష్ట రాక్షసులను శక్తి సంహరించినట్లు చెప్పబడిన కథల్లో గోచరిస్తుంది. ఈ భావనే నేటికీ అమలులో ఉన్న రోగ నివారణ కోసం జరిపే గ్రామదేవతా పూజల్లో ప్రతిబింబిస్తుంది. శక్తియే తరువాత సంహారకర్త్రిగా కూడా భావించబడిందని కొందరి అభిప్రాయం.

సింధు నాగరకతలో "మాతృదేవత" పూజించబడింది. హరప్పా శిథిలాల్లో "మాతృదేవత" అని చెప్పబడుచున్న ప్రతిమ లభించింది. ఈమె తల క్రిందులను, కాళ్ళు మీదను (శీర్షాసనం వేసినట్లు) ఉండగా గర్భం నుంచి చెట్టు పుట్టుచున్నట్లు ఉన్నది. ఇది గాకుండా అర్ధ నగ్నంగా ఉన్న స్త్రీ విగ్రహాలు కూడా దొరికేయి. ఈ విగ్రహాలు పొగ బట్టి ఉండడంవలన, ఈ విగ్రహాలకు ధూపం వేసేవారని ఊహించవచ్చును. ఇటువంటి విగ్రహాలు యితర దేశాల్లో కూడా దొరికేయి. ఈ మాతృదేవతారాధన "అనటోలియా" లో ప్రారంభమై యితర దేశాలకు వ్యాపించిందని కొందరి అభిప్రాయం కాని, ఆ కాలంనాటి మానవులు యెంతటి ప్రాథమిక స్థితిలో ఉన్నా యిటువంటి సామాన్య విషయాన్ని కూడా యితరుల వద్ద నేర్చుకున్నారనడం సరియైనది కాదు. ఈ దేవతకు "బలి" యిచ్చే ఆచారం అప్పటినుంచీ ఉంది. ఈ దేవత కన్యయో లేక భర్త ఉన్నాడో నిర్ణయించుటకు సరియైన ఆధారాలు దొరక లేదు.

శక్తి, పురుషుడు

పర్షియ, పాలస్తీనా, ఈజిప్టు, సైప్రస్, మెసపొటేమియా మొదలైన దేశాల్లో కూడా ఈ దేవత అని చెప్పబడుచున్న విగ్రహాలు దొరికేయి. కొన్ని దేశాల్లో యీ దేవతతోపాటు పురుష దేవత కూడా కూడా పూజింపబడుచున్నట్లు ఆధారాలు ఉన్నాయి. వీరి సంబంధాన్ని నిర్ణయించుటకు సరియైన ఆధారాలు లేవు. కొన్ని దేశాల్లో యీ పురుషుడు శక్తియొక్క మానసిక పుత్రుడుగాను, వీరి సంయోగం వల్లనే సకల చరాచర ప్రపంచం సృష్టింపబడినట్లుగాను భావించబడుతుంది. దీని పోలికలు, హిందూ పురాణాల్లో చెప్పబడుతున్న శక్తి త్రిమూర్తులను సృష్టించుట, శివుని పెండ్లియాడుట మొదలైన వర్ణనలలో కన్పిస్తుంది. ఆంధ్ర గ్రామాల్లో గ్రామదేవత తమ్ముడని చెప్పబడుచున్న పోతురాజు కూడా గ్రామ దేవతతోపాటు పూజించబడడం సర్వజన విదితం.

వేదాల్లో వర్ణింపబడిన ద్యావా పృథివిలో "ద్యౌస్" పురుషుడుగాను, పృథివి శక్తిగాను భావింపబడ్డారని కొందరి అభిప్రాయం. రాత్రి సూక్తంలో అవిద్యానాశిని, కర్మ ఫలదాయిని అయిన దేవి వర్ణన ఉన్నది. దేవ్య థర్వశీర్షంలో దేవి అసుర సంహారిణిగా వర్ణింపబడింది. వాజసనేయి సంహితలో అంబిక రుద్రుని సోదరిగా వర్ణించబడింది. తైత్తిరీయారణ్యకంలో కాత్యాయని, కన్యాకుమారి, దుర్గి అనే పేర్లు ఉన్నాయి. గృహ్యసూత్రాల్లో రుద్రునికోసం చేసే శూలగవం అనే హోమంలో, రుద్రపత్ని గురించి కూడా హోమం చేయవలెనని చెప్పబడింది. సర్వ శక్తి సమన్విత అయిన దేవి, ఉమ, హైమవతి అనే పేర్లతో కేనోపనిషత్తులో వర్ణింపబడింది. దేవికి సంబంధించిన ఉపనిషత్తుల్లో అర్చనాక్రమం దేవీ వేదాంతము వర్ణింపబడినాయి. అవి తరువాత వివరింపబడతాయి. ఈ శక్తి కాకుండా, బ్రాహ్మీ, మాహేశ్వరీ, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి అనే సప్త మాతృకలు శివునికి పరిచర్య చేయువారుగా వర్ణింపబడినారు.

విరాటపర్వంలో శక్తి

యుద్ధంలో విజయం కోసం దుర్గాదేవిని ప్రార్థించవలసినదిగా కృష్ణుడు అర్జునునితో చెప్పగా అర్జునుడు దేవిని స్తోత్రము చేసినట్లు భీష్మపర్వంలో చెప్పబడింది. ఈ స్తోత్రంలో దుర్గ, కరాళ, కాళి, కాపాలి, మహాకాళి, కుమారి, ఉమ, కాంతారవాసిని, చండి మొదలైన పేర్లతో వర్ణింపబడింది. ధర్మరాజు శక్తిని స్తోత్రం చేసినట్లు విరాటపర్వంలో చెప్పబడింది. విరాటపర్వంలో ఉన్న వర్ణనలో యీ శక్తి విష్ణువు భార్యగాను, భీష్మపర్వంలో ఉన్న వర్ణనలో శివుని భార్యగాను చెప్పబడింది. కాని విరాట పర్వంలో ఉన్న వర్ణన మహాభారతం అన్ని ప్రతుల్లోను లేదు కాబట్టి దరిమిలా యిది కొన్ని ప్రతుల్లో చేర్చబడిందని భావించవచ్చును. శివుని అనుచరులుగా వర్ణింపబడిన భూతముల భార్యలు దేవి పరిచారికలుగా వర్ణించబడినారు.

దుర్గ అనగా దుర్గమమైన సంసారము నుంచి తన భక్తుని రక్షించునది అని అర్థమని కొందరి అభిప్రాయం. దుర్గం అంటే కోట అనే అర్థం ఉంది కాబట్టి పూర్వం తమ కోటలను రక్షించుటకుగాను రాజులు కోటలలో శక్తిని ప్రతిష్ఠించి పూజించుటవలన దుర్గ, దుర్గి అనే పేర్లు వచ్చేయని మరికొందరి అభిప్రాయం. దుర్గ అనే పేరుతో శక్తి సౌమ్యమైన ఆకృతిలో కాకుండా భీకరమైన మూర్తిగా భావించబడడమే యీ అభిప్రాయానికి ఆధారం.

వేదాలను పౌరుషేయాలుగా అంగీకరించినట్లయితే వేదకాలానికి ముందు నుంచీ కూడా శక్తి ఏదో ఒక రూపంలో పూజించబడుతుందని చెప్పవచ్చును. శక్తికి బలి యిచ్చే ఆచారం ఉండడం ఆమె కపాల మాలికలను ధరించినట్లు వర్ణించడం వలన ఈమె మొదట ఆటవిక జనులచేత పూజింపబడేదని కొందరి అభిప్రాయం. వేదాల్లో ఎక్కడా శక్తిని స్తోత్రం చేయకపోవడం కూడా యీ అభిప్రాయాన్ని బలపరుస్తుంది. కాలక్రమంలో కలిగిన ఆర్యానార్య భావ సంయోగమే శక్తిని గురించి ఏర్పడిన నేటి భావనలకు ఆధారం. వేదాంతంలో చెప్పబడిన శక్తి, మాయ అనే పదాలు కూడా క్రమంగా ఈమెకు అన్వయించబడినాయి.

సరస్వతి, లక్ష్మి, పార్వతి.

శక్తియే ప్రపంచాన్ని సృష్టించిందని కొన్ని చోట్ల, పరబ్రహ్మయే తన నుండి శక్తిని వేరు



వేల్పులకు మార్పులు...


పరచి ఆ శక్తి సహాయం వలన యీ ప్రపంచాన్ని సృష్టించేడని కొన్నిచోట్ల పురాణాల్లో చెప్పబడింది. పరబ్రహ్మయే సృష్టి స్థితి లయ కారకులగు బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు కాగా శక్తి సరస్వతీ, లక్ష్మీ, పార్వతీ రూపాల్ని ధరించి వారి భార్యలు అయినదని వర్ణించబడింది. పురుషుని యొక్క శక్తిని అతని భార్యగా వర్ణించుట సాంప్రదాయముగా ఉండడమే ఈ వూహలకు ఆధారం. అందుచేతనే సంహార కారకుడగు రుద్రుని భార్యగా శక్తిని భయంకర రూపంతో పూజించుటకు కారణమై యుండవచ్చునని కూడా కొందరి అభిప్రాయం కాని రుద్రుని లయ కారకత్వం, శక్తికి, రుద్రునికి, భార్యాభర్తల సంబంధం ఏర్పడక ముందే, శక్తి భయంకర రూపిణిగా పూజింపబడుటచే యీ ఊహలు సరియైనవి కావు.

ఉమ, కాళి, హైమవతి, కాత్యాయని మొదలైన పేర్లతో ఒకే శక్తి పిలువబడుతుంది. అని చాలామంది అభిప్రాయపడుచున్నారు కాని, వివిధ ప్రాంతాల్లో ఆయా కాల పరిస్థితులనుబట్టి యీ దేవతలు పూజించబడ్డారనీ, తరువాత వీరందరూ ఒకే శక్తిగా గుర్తించబడ్డారని శ్రీ భండార్కర్ అభిప్రాయం. పురాణాల్లో చెప్పబడిన కొన్ని పరస్పర విరుద్ధాలైన కథలు యీ అభిప్రాయానికి ఆధారమై ఉండవచ్చును.

పురాణాల్లో కొన్నిచోట్ల సరస్వతి, లక్ష్మి పార్వతి ముగ్గురు శక్తి స్వరూపిణులుగా వర్ణింపబడ్డారు గాని కాలక్రమంలో పార్వతీదేవి మాత్రమే శక్తి స్వరూపిణిగా వ్యవహరింపబడుతుంది. లక్ష్మి సరస్వతి తమ భర్తలకు తరువాత స్థానాన్ని పొందగా పార్వతీదేవి శివునితో సమానంగా పూజించబడుతుంది. స్త్రీ దేవతలకు గల దేవాలయాల్లో అత్యధిక భాగం పార్వతీ దేవాలయాలై ఉండడమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. పురాణాల్లో చెప్పబడిన పీఠశక్తులు 18.

1. శాంకరీదేవి (లంక)
2. కామాక్షీదేవి (కంచి)
3. శృంఖలాదేవి లేక సింహళాదేవి (ప్రద్యుమ్నం)
4. చాముండీదేవి (క్రౌంచ పట్టణం)
5. జోగులాంబాదేవి (అలంపురం)
6. భ్రమరాంబాదేవి (శ్రీశైలం)
7. మహాలక్ష్మిదేవి (కొల్హాపురం)
8. ఏకవీరాదేవి (మాహూరి)
9. గిరిజాదేవి (వోఢ్యాణం)
10. మాణిక్యాంబాదేవి (ద్రాక్షారామం)
11. కామరూపిణిదేవి (కురుక్షేత్రం)
12. మాధవేశ్వరిదేవి (ప్రయాగ)
13. మహాకాళి (ఉజ్జయిని)
14. పురుహూతికాదేవి (పిఠాపురం)
15. వైష్ణవీదేవి (జ్వాల)
16. మాంగళ్యగౌరీదేవి (గయ)
17. విశాలాక్షీదేవి (కాశి)
18. సరస్వతీదేవి (కాశ్మీరు)

ఈ పద్దెనిమిది శక్తుల్లోను అత్యధికమైనవి పార్వతీదేవి రూపాలే కాబట్టి శక్తి అంటే పార్వతీదేవిగానే భావించుటకు కారణం. (సశేషం



మేలురకాన్నే కోరేవారు బ్రూక్ బాండ్ టీనే కావాలంటారు ... ఎందుచేతో ?

రోజూ 7 కోట్ల 50 లక్షల కప్పుల బ్రూక్ బాండ్ టీని సేవించేవారినే అడిగి చూడండి. బ్రూక్ బాండ్ టీ ఎంతో రుచిగావుండి మంచి టీని త్రాగేమనే సంతృప్తినిస్తుంది. కాని అది ఎందుకంత బాగుంటుందో ఒక్కరుకూడా చెప్పలేరనుకుంటాం.

బ్రూక్ బాండ్ వారుకూడా 'మేలురకానికే' ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. భారతదేశంలో పండే రకరకాల తేయాకును అతి నేర్పుతో, జాగ్రత్తగా బ్లెండు చేస్తారు. అనగా భారతావనిలో టీ బ్లెండింగులో సిద్ధహస్తులైన బ్రూక్ బాండ్ వారి 60 ఏండ్లకు మించిన అనుభవం యీ బ్లెండ్లలో వ్యక్తమవుతుంది. ఆ తర్వాత దేశమంతటా వున్న 600,000ల షాపులకు వీటిని వారంవారం వెంట వెంటనే పంపుతూ వుంటారు. మీరు కొనేదీ అలాగే వస్తోంది. అందుకే మీరు సేవించే బ్రూక్ బాండ్ టీ నిస్సంకోచంగా ఎంతో కమ్మగా తాజాగా వుంటుంది!

నిత్యావసరాలకు మేలైన వాటినే కొని అనుభవించేవారు—మీలాంటి అనేకమంది—బ్రూక్ బాండ్ టీనే కావాలంటారంటే విచిత్రమేమీ లేదు!



JWT/BB 2128



ఇటీవలనే ఒక స్థానిక సేవా సంస్థ సహాయార్థం మద్రాసులోని తారలు క్రికెట్ ఆడారు. ఈ ఫోటోలో కాంతారావు, రాజసులోచన, సంధ్య, పలువురు ఇతరా దక్షిణాది తారలు వున్నారు. (ఫోటో: ప్రభాకర్)

చిత్రలహరి

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారి కొత్త సాంఘిక చిత్రం జనవరి 12 నుండి హైదరాబాద్ శ్రీ సారథీ స్టూడియోలో ఆరంభించారు. హైదరాబాద్ నాల్గోనుండు వాహినిలో రెండు పాటలు రికార్డు చేశారు. వాటిలో ఒకటి ఆత్రేయ, మరొకటి దాశరథి వ్రాశారు. ఈ రెండూ పి. సుశీల పాడింది.

నాగేశ్వరరావు, సావిత్రి, జయలలిత, జగ్గయ్య, గుమ్మడి, రమణారెడ్డి, ప్రభాకరరెడ్డి మొదలైన వారు నటించుతున్న యీ సాంఘిక చిత్రానికి కథ : యద్దనపూడి సులోచనారాణి, సంభాషణలు : ఆత్రేయ, సంగీతం : టి. చలపతిరావు, నృత్యాలు : హీరాలాల్, కళ : జి. వి. సుబ్బారావు, కెమెరా : సెల్వరాజ్, దర్శకత్వం : కె. ప్రత్యగాత్మ, నిర్మాత : ఏ. వి. సుబ్బారావు. ఈ చిత్రంలో సావిత్రి ధరించే పాత్ర క్లిష్టమయినదని అంటున్నారు.

* * *

మధు పిక్చర్స్ రెండవ చిత్రం సత్యా స్టూడియోలో శీఘ్రగతిని షూటింగ్ జరుపుకుంటున్నది. కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, ముక్కామల, సత్యన్నారాయణ, కె. వి. ఎస్. శర్మ, నెల్లూరు కాంతారావు, సూర్యకళ మొదలయినవారు నటిస్తున్నారు. సంభాషణలు: జి. కృష్ణమూర్తి బి. ఏ. వ్రాశారు. పాటలు : జి. కృష్ణమూర్తి, సి. నారాయణరెడ్డి, దాశరథి వ్రాశారు. సంగీతం : కోదండపాణి. ఇంతవరకు నాలుగు పాటలు చిత్రీకరణ జరిపారు. ఎడిటింగ్ : గోవింద స్వామి, కెమెరా : ఆర్. సంపత్, దర్శకత్వం : బి. విఠలాచార్య, నిర్మాత : పి. మల్లికార్జునరావు. ఆంధ్రలో నవయుగ ఫిలిమ్స్ ద్వారా ఈ చిత్రం విడుదల అవుతుంది. కో డైరెక్టర్ : ఎస్. డి. లాల్.

తేనెమనసులు

బాబా మూవీస్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'తేనె మనసులు'' ఇన్‌డోర్ షూటింగు హైదరాబాదులో ముగించుకొని యిటీవలే మద్రాసుకు వచ్చారు దర్శకులు ఆదుర్తి సుబ్బారావు. ఔట్ డోర్ షూటింగు ఈనెల చివరిభాగంలో ఊటీలో జరుపుతారు. ఇందులో కొన్ని పాటలు చిత్రీకరించుతారు. ప్రధాన పాత్రలు ధరించుతు సుకన్య, కృష్ణ, సంధ్యారాణి, రామమోహన్ యీ షెడ్యూల్‌లో పాల్గొంటారు.

పుష్పకుమారి, రాధాకుమారి, బేబి రోజారాణి, వాణీబాల, జి. ఎస్. ఆర్. మూర్తి, కోటేశ్వరరావు, నర్తకి కుమారి జయశ్రీ కూడ తారాగణంలో ఉన్నారు. కథ : ఆదుర్తి, ఆత్రేయ, ముళ్లపూడి వెంకటరమణ, సంభాషణలు : ఆత్రేయ, గీతాలు : ఆత్రేయ, దాశరథి, సంగీతం : కె. వి. మహాదేవన్, నృత్యాలు : హీరాలాల్, కళ : జి. వి. సుబ్బారావు, కెమెరా: కె. ఎస్. ప్రసాద్, ఎడిటర్ : టి. కృష్ణ, అసోసియేట్ డైరెక్టర్ : కె. విశ్వనాథ్. నిర్మాత సి. సుందరం.

ఘరానా హంతకుడు

శంకర్ మూవీస్‌వారు ''ఘరానా హంతకుడు'' చిత్రం తయారు చేస్తున్నారు. బి. సరోజాదేవి, ఎం. జి. రామచంద్రన్, నంబియార్, నాగేష్ మొదలయినవారు నటించారు. సంభాషణలు: మహారథి; పాటలు: పిఠాపురం బి. యస్. చారి, సంగీతం: టి. వి. రాజు, దర్శకత్వం : నటేష్.

మంగమ్మ శపథం

జనవరి 19 న ఏ. వి. ఎం. లో డి. వి. ఎస్. ప్రొడక్షన్స్‌వారి ''మంగమ్మ శపథం'' రష్షెస్ చూడడం జరిగింది. ఇందులో జమున కొత్తగా కనిపించినది. ఆమె ప్రకటించిన హావ భావాలు అద్భుతంగా ఉన్నవి. మంగమ్మ పాత్ర పోషణలో కుమారి జమున రాణించినది. ఆ పాత్రకు వన్నె తీసుకు వచ్చినది.

జనవరి 22 న వాహినీ అయిదో ఫ్లోర్‌లో మంగమ్మ శపథం షూటింగ్ బ్రేక్ టైమ్‌లో కుమారి జమునతో ఈ విషయం ప్రస్తావించితే ''థాంక్ యూ!'' అని, ''అవును, మీరు చెప్పినట్లు మంగమ్మ పాత్రలో కొత్తదనమూ, అద్భుతమూ ఉన్నవి. ఈ పాత్ర పోషణకు చాలా శ్రద్ధ తీసుకోవలసి వచ్చింది కూడ. అలాంటి నవ్యతనే ప్రేక్షకులు కోరుతారు. డి. యల్. గారి ''దొరికితే దొంగలు'' చిత్రంలో కూడ నాది తమాషా అయిన వేషం. చాలా రకాల వేషాలు వేశాను అందులో. ఇదీ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని అనుకుంటున్నాను'' అన్నది. కుమారి జమున నవ్వుతూ.

* * *

''రివ్వునపోగె, రెప రెపలాడే
యవ్వన మేమన్నదీ, పదే పదే''

—ఈ గీతం మధుర, మనోజ్ఞంగా వ్రాసినది, కవి సి. నారాయణరెడ్డి. అందమైన బాణీలో చక్కగా మలచి వరుస చేసినది సంగీత దర్శకులు టి. వి. రాజు. సుధలు చిందిస్తూ, కన్నెప్రాయము కమ్మగా ఆలపించిన గళము సుశీలది. ''మంగమ్మ శపథం'' చిత్రానికిగాను వాహిని సిండ్

చిత్రలహరి

...తారు.

ఈ సినిమా అవుట్‌డోర్స్‌లో కనకపూరి జిల్లాపై చిత్రీకరించుతారు. అవుట్‌డోర్స్ కొడైకెనాల్‌లో జరుపుతారు. ఫిబ్రవరి నాలుగవ తేదీన డి. వి. ఎస్. యూనిట్ కొడైకెనాల్ బయలుదేరి వెళ్తున్నారు. అధిక వ్యయ ప్రయాసలతో, భారీ సెట్స్‌తో, కాస్ట్యూమ్స్‌తో నిర్మింపబడుతున్న చిత్ర మిథి దాదాపు పూర్తి కావచ్చింది. మార్చి మొదటి వారంలో విడుదల చేయదలచుకుంటున్నట్లు నిర్మాత శ్రీ డి. వి. ఎస్. రాజు తెలియజేశారు.

సతీ సక్కుబాయి

ఇటీవల చిత్రపరిశ్రమలో అంజలీదేవి పేరు ఎక్కడా వినిపించడంలేదని—ఆమె అభిమానులు నిరుత్సాహం వ్యక్తపరిచారు. వారికీ కింది తెలిపిన విషయాలు ఉత్సుకతను కలిగించగలవు.

శ్రీమతి అంజలీదేవి యిపుడు స్వంత చిత్ర నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నురాలయి వున్నది. వారి అంజలీ పిక్చర్సుకు అనుబంధ సంస్థగా "చిన్ని బ్రదర్స్" అనే సంస్థ నొకదానిని నెలకొల్పారు. ఆ సంస్థ వారి చిరంజీవుల పేరుమీద స్థాపించడం జరిగినది. చిన్ని బ్రదర్స్ బేనర్ మీద "సతీ సక్కుబాయి" చిత్ర నిర్మాణం తలపెట్టారు. సంభాషణలు, పాటలు సముద్రాల రాఘవాచార్య రూపొందించుతున్నారు.

ఇందులో నటించేందుకు అంజలీదేవితోపాటు ఎస్. వి. రంగారావు, కాంతారావు, రేలంగి, గిరిజ, సూర్యకాంతం ఇంతవరకు ఎన్నుకోబడినారు. మిగిలినవారిని కూడ త్వరలోనే ఎన్నికచేసి మార్చినెల మధ్యభాగంలో సెట్స్ పైకి వెళతారు. సంగీతం: ఆదినారాయణరావు, కళ : వాలి, కెమెరా : కమల్ ఘోష్, దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య నిర్వహించుతారు. ఈ పౌరాణిక చిత్రం వాణీ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ వారి ద్వారా ఆంధ్రలో విడుదల అవుతుంది.

మరొక సాంఘికం

అంజలీ పిక్చర్స్ బేనర్ మీద నిర్మాణంలో ఉన్న సాంఘిక చిత్రం గురించి శ్రీమతి అంజలీదేవితో ప్రస్తావించగా "రామారావుగారు కాల్‌షీట్స్ యిచ్చారు. మార్చి 16 నుంచి అది కూడ షూటింగ్ ప్రారంభం కాబోతున్నది. ఈ రెండు చిత్రాల నిర్మాణం ఏకకాలంలోనే జరుగుతుంది" అన్నారు ఆమె.

ఈ సాంఘికంలో అంజలీదేవి, ఎన్. టి. రామారావు, హరనాథ్, రేలంగి, పద్మనాభం, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, రాజ్‌బాబు, గిరిజ, వాసంతి, కుమారి సచ్చు మొదలయినవారు నటిస్తున్నారు. సంభాషణలు : డి. వి. నరసరాజు వ్రాశారు. పాటలు : కొసరాజు, సముద్రాల, సంగీతం : ఆదినారాయణరావు, కళ : వాలి, కెమెరా : కమల్‌ఘోష్, దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య.

పై రెండు చిత్రాలు కాక అంజలీదేవి ప్రస్తుతము నటించే చిత్రాలు మరో అయిదు ఉన్నవి. అవి సురేష్ ప్రొడక్షన్సువారి "శ్రీకృష్ణ తులాభారం", పద్మజావారి "భక్త తుకారాం", తమిళ కథా రచయిత కె. ఎస్. గోపాలకృష్ణన్ దర్శకత్వంలో నిర్మించబడుతున్న తమిళ చిత్రం, బోహో బ్రదర్స్‌వారి "భక్త ప్రహ్లాద", శాంతి ప్రొడక్షన్స్‌వారి "లక్ష్మీ పూజ" హిందీ చిత్రాలు.

'రహస్యం'

లలితా శివజ్యోతివారి "రహస్యం" ఈస్ట్‌మన్ కలర్ జానపద చిత్రంలో బి. సరోజాదేవి నాయికగా నటించేందుకు ఒప్పందం జరిగింది. కథానాయకుని భూమిక తక్కినేని నాగేశ్వరరావు పోషించుతారు. మిగిలిన ముఖ్య పాత్రలలో ఎస్. వి. రంగారావు, గుమ్మడి, కాంతారావు, రేలంగి, నాగయ్య, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, గిరిజ, సూర్యకాంతం ఉన్నారు.

ఈ చిత్రంలో మరో స్త్రీ పాత్ర—ముఖ్యమయినది ఉన్నది. అందుకు ఇంకా ఎవర్నీ ఎన్నిక చేయలేదు. (ఈ విషయాలు వ్రాసే నాటికి) సంభాషణలు : సదాశివబ్రహ్మం, పాటలు : మల్లాది రామకృష్ణశాస్త్రి, సంగీతం : ఘంటసాల, నృత్యాలు : వెంపటి సత్యం, కళ : టి. వి. ఎస్. శర్మ, కెమెరా : పి. ఎల్. రాయ్, దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య నిర్వహించే యీ చిత్రం ఉగాది శుభదినాన సెట్స్ మీదకు వెళ్లనున్నది.

"లలిత భావ నిలయ" అనే దేవీ స్తోత్రం జనవరి 22 న ఘంటసాల సంగీత దర్శకత్వంలో—ఘంటసాల, వైదేహి, పి. పి. కోమల, ఉడత సరోజిని, ఎం. ఎస్. పద్మలు ఆలపించగా వాహినీ సౌండ్ రికార్డిస్ట్ వి. శివరామ్ రికార్డ్ చేశారు. మరికొన్ని గీతాలు మల్లాదివారు వ్రాసినవే. గతంలోనే రికార్డు చేయడం జరిగింది.

ఒక విశేషం ఏమంటే—ఈ చిత్రంలో పదిహేను నిముషాలపాటు ఉండే కూచిపూడి భాగవతంలో దర్శకుడు వేదాంతం రాఘవయ్య, నృత్య దర్శకుడు వెంపటి సత్యం భాగవతులుగా పాల్గొంటారు.

హైదరాబాద్ శ్రీ సారథీ స్టూడియోలో నిర్మించబడే ఈ చిత్రానికి నిర్మాత ఏ. శంకరరెడ్డి.

సింహాచలక్షేత్ర మహిమ


శ్రీ వేంకటేశ్వర అండ్ సరస్వతీ మూవీస్‌వారి 'సింహాచలక్షేత్ర మహిమ' చిత్రం పూర్తి అయింది. కాంతారావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ మొదలయిన వారంతా నటించిన యీ చిత్రానికి మాటలు, పాటలు రాజశ్రీ సమకూర్చారు. సంగీతం : టి. వి. రాజు. దర్శకత్వం: బి. వి. ప్రసాద్.

వీలునామా

ఆలయా ఫిలిమ్స్‌వారి అపరాధ పరిశోధక తొలి తెలుగు చిత్రం "వీలునామా" నిర్విరామంగా షూటింగు జరుపుకొంటున్నది. జగ్గయ్య, పద్మనాభం, బాలయ్య, ప్రభాకరరెడ్డి, సి. హెచ్. నారాయణరావు, చదలవాడ కుటుంబరావు, కృష్ణకుమారి, గీతాంజలి, స్వర్ణ నటించుచున్నారు. ఈ చిత్రానికి రచన పినిశెట్టి చేశారు. గీతాలు : కొసరాజు, సి. నారాయణరెడ్డి, దాశరథి, సంగీతం : అశ్వద్ధామ, నృత్యాలు : చిన్ని, సంపత్, కళ : రాజేంద్ర కుమార్ బి. ఏ. ఎడిటింగ్ : అంకిరెడ్డి, కెమెరా : ఎం. జి. సింగ్, దర్శకత్వం : కె. హేమాంబరధరరావు నిర్మాత : ఎం. కె. రెడ్డి.

అంతస్థులు

జగపతివారి "అంతస్థులు" చిత్రం కూడ త్వరితగతిన హైదరాబాద్ శ్రీ సారథి స్టూడియోలో నిర్మించబడుతున్నది. నాగేశ్వరరావు, జగ్గయ్య, భానుమతి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, గుమ్మడి మొదలయినవారు నటించుచున్నారు. సంభాషణలు: ఆత్రేయ, గీతాలు : ఆత్రేయ, ఆరుద్ర, కొసరాజు,



సురేష్ పిక్చర్స్ ముహూర్తానికి హాజరయిన దర్శకుడు సి. యస్. రావు, బాలకృష్ణ, నటి రాజశ్రీ, గాయని పి. సుశీల.

చిత్రలహరి

సంగీతం : కె. వి. మహాదేవన్, నృత్యాలు: హీరాలాల్, కళ : జి. వి. సుబ్బారావు, కెమెరా : సి. నాగేశ్వరరావు, దర్శకత్వం : వి. మధుసూధనరావు, నిర్మాత : రాజేంద్రప్రసాద్.

ఆకాశరామన్న సన్నివేశం

"నవ్వు నవ్వు నవ్వే బ్రతుకున వరం
కన్ను కన్ను కన్నులు కలసిన క్షణము."

ఈ గీతం రాజనర్తకి నృత్య మండపంలో




'సింహాచలక్షేత్ర మహిమ' లో
కృష్ణకుమారి.

గీతాంజలి (మందారవల్లి) పై గౌరీ ప్రొడక్షన్స్‌వారి "ఆకాశరామన్న" చిత్రానికిగాను దర్శకులు జి. విశ్వనాథం యిటీవల గోల్డెన్ స్టూడియోలో చిత్రీకరణ జరిపారు.

ఈ చిత్రానికి మాటలు, పాటలు పిటూరి వ్రాశారు. సంగీతం : కోదండపాణి, నృత్యాలు : చోప్రా, కెమెరా : హెచ్. ఎస్. వేణు, నిర్వహణ : ఎన్. భావనారాయణ. నాయకీ నాయకులుగా రాజశ్రీ, కాంతారావు నటిస్తున్నారు. తారాగణంలో ఇంకా రాజనాల, రాజ్ బాబు, రామకృష్ణ, పేకేటి శివరాం, ప్రభాకరరెడ్డి, ఎల్. విజయలక్ష్మి, వాణిశ్రీ మొదలయినవారు ఉన్నారు.

—మోహన్ కుమార్ ★



త్వరలో విడుదల!




శ్రీ రాజరాజేశ్వరి ఫిలింకంపెనీ వారి

చదువుకొన్నభార్య

దర్శకత్వం: కె. బి. నాగభూషణం

రాజశ్రీ రిలీజ్

MOULIS



శ్రీ దుర్గా మల్లిఖార్జునస్వామివారి ఆలయగోపురం (విజయవాడ)　ఫొటో: పి. వి. యస్. శర్మ